*Issued on 19—10—59*

Vol I
No 3

18th February, 1959
(Wednesday)

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## Official Report

### PART II - Proceedings other than Questions & Answers.

CONTENTS

| | PAGES |
|---|---|
| Business of the House | 89-90 |
| Adjournment Motion re | |
| Statement of the Minister for Labour and Local Administration made at Khammammet directing the Police Officers to transfer the Sub-Inspector of Police, Madhira —Disallowed | 90-91 |
| Business of the House | 91-92 |
| Adjournment Motion re | |
| Firing in Nellore district —Disallowed | 92-100 |
| Business of the House | 101-102 |
| Adjournment Motion re | |
| Strike by workers of the Nagarjunasagar right side Canal —Postponed | 102- |
| Papers laid on the Table of the House | 103-1[illegible] |
| The Andhra Pradesh Mica Rules, 1957 | |
| The Andhra Pradesh Weights and Measures (Enforcement) Rules, 1958 | |
| Rules under the Hyderabad Gram Panchayats Act, 1956 for the formation of Panchayats and conduct of elections in Telangana | |
| Government Resolution re | |
| Amendments to the Estate Duty Act | 104-112 |
| Government Bill— | |
| The Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) (Andhra Pradesh Amendment) Bill, 1959 —Passed | 113-154 |

Note —*at the commencement of the speech denotes confirmation not received in time from the Member

Printed By Nagarjuna Printing Works, Hyderabad
For The Director, Government Press, Hyderabad

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

*[Part II – Proceedings other than Questions and Answers]*

OFFICIAL REPORT

---

*Twenty-seventh day of the Eighth Session of the Andhra Pradesh Legislative Assembly*

---

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

**Wednesday, the 18th February, 1959**

The House met at Nine of the Clock

*[Mr Speaker in the Chair]*

Questions and Answers

[ *See Part I* ]

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్  ఒకసంగతి సభవారికి మనవిచేయ దలచాను వావిలాల గోపాలకృష్ణయ్యగారి ఇండిపెండెంటు గ్రూపుకు చెందినటువంటి కృష్ణమాచారిగారు, ఆ గ్రూపుకు రాజీనామా యిచ్చి, డెమోక్రాటిక్ గ్రూపులో చేరినట్లు తెలియజేశారు ఇప్పుడు డెమోక్రాటిక్ గ్రూపులో 29 మంది ఉన్నారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) . మాకు రాజీనామా రాలేదే ।

మిస్టర్ స్పీకర్  మీరేకదా నాకు ఉత్తరం వ్రాసియిచ్చారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య కృష్ణమాచారిగారు కాదు, శ్రీనివాసరావు గారు

మిస్టర్ స్పీకర్  రాజీనామా యిచ్చింది శ్రీనివాసరావుగారా । I am sorry, కృష్ణమాచారిగారు కాదు, శ్రీనివాసరావుగారు రాజీనామా యిచ్చినది ఇప్పటికి డెమోక్రటిక్ పార్టీవారు 29 గురు ఉన్నారు ఇంకొయిద్దరు ఉంటేగాని వారిని అసెంబ్లీలో పార్టీగా గుర్తించడానికి వీలులేదు కాన్‌స్టిట్యూషన్ ప్రకారం 10 వంతు కావాలి మిగతావారి రాజీనామా ఉత్తరాలుకూడ నాకు తీసుకొనియిస్తే నేను వారికి పంపిస్తాను మీరుమాత్రం మీ స్థానాలలో కూర్చోవచ్చు It is only a formality. I want to be observed that in every case.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) ఏవిధంగా రానివ్వాలో, explain చేస్తే మిగతావారందరూ కూడా యిస్తారు ...

*Mr Speaker* · Now it is democratic group not yet a Party

## ADJOURNMENT MOTION re

*The statement of the Minister for Labour and Local Administration made at Khammammet directing the Police Officers to transfer the Sub-Inspector of Police, Madhira*

*Mr Speaker* I have received notice of the following adjournment motion from Sri B Sreerama Murty

"I intend to move the following adjournment motion

'That the House be adjourned to discuss a specific matter of urgent public importance, namely, the recent statement of the hon Minister for Labour and Local Administration made at Khammammet on January 25th at a public meeting of the officers at the district level (published on page 3, column 4 of Visalaandhra dated 26th January 1959) wherein he directed the police officers to immediately transfer the sub-inspector of police Madhira as his party men do not like him to be there and further threatening the officers with serious consequences if they do not implement the demands of the local Congressmen as they are representatives of the Congress Party in power which statement constitutes an imminent threat to democratic functioning by removing the distinction between the the ruling party and the Government."

విశాలాంధ్రను వారు కోట్ చేశారు

I respect Visalaandhra, I assure you as much as I respect Andhra Patrika and Andhra Prabha, and particularly after the Communist party has assumed constitutional position it is behaving in a very proper manner

కొన్ని వారపత్రికలు ఉన్నాయి అవి అందర్ని విమర్శిస్తూ వుంటాయి అలాకాకుండా దావ్యతతో పనిచేస్తున్న పత్రికే ఇది ఆపేపరుకో పడినదనే సమస్యకాదు 'ట—ట"అంటూ వ్రాశారు On that I cannot take any action ఏమని వ్రాశారంటే అక్కడ సబ్ ఇన్‌స్పెక్టరుగా ఆయన వుండడం మాపార్టీవారికి ఇష్టంలేదు కాబట్టి వెంటనే ఆయనను అక్కడనుంచి బదిలి చేయాలని అన్నామట పోలీసుశాఖ పరిస్థితులు ఇలాగేవుంటే మొత్తం పోలీసుశాఖనే ఎత్తివేయవలసి ఉంటుంది ప్రభుత్వానికి యిలాగే ఫిర్యాదులు వస్తే పోలీసు ఉద్యోగులను బదిలీ చేస్తామని జవాబు యిచ్చారట' అని 'అట—అట" అని వ్రాశారు So I cannot take any action Therefore I rule the adjournment out of order అందుచేత శ్రీరామమూర్తిగార్ని యిక దీని విషయమై అడగనక్కరలేదుకూడ ఒకవేళ దీనిపై action తీసుకొన్నా ఆఫీసరుముందు చెప్పమంటే చెప్పరు అందుచేత దీనిని త్రోసివేస్తున్నాను

శ్రీ పి. నరసింగరావు (హుజూరాబాదు-జనరల్) - అది రిపోర్టు కాబట్టి 'అట—అట' అని వ్రాశారు మంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి వారినే అడుగుతే సరిపోదుంది

*Mr Speaker* I am not prepared to call upon him Please sit down I am not going to take notice of it and I am not going to call upon the Minister to give a reply

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్ - ఇకపోతే వావిలాల గోపాలకృష్ణయ్యగారు Pay Commission గురించి చర్చ జరపమని నోటీసు యిచ్చారు దానిని గురించి సభానాయకుల అభిప్రాయం తెలుసుకోగోరుతున్నాను

ముఖ్యమంత్రి (శ్రీ యన్ సంజీవరెడ్డి) - అధ్యక్షా 20 వ తేదీన బడ్జెట్టును ఎలాగ ప్రవేశపెడుతున్నాము 4, 5 రోజులు గడువు చర్చకోసం యిస్తున్నారు ఏ అసెంబ్లీలోనూ లేనంత maximum గడువు యిస్తున్నారు సంతోష పూర్వకంగా దానికి అంతా ఒప్పుకొన్నాము ఈసమస్యను ఆసమయంలో చర్చించవచ్చు బడ్జెట్టు చూచి ఎంత ఖర్చు అవుతుందో ఏమిటో అంతా తెలుసుకొంటారు ఆపైన ఏమైన చర్చ చేసినట్లయితే ఉపయోగకరంగా ఉంటుంది బడ్జెటు ప్రవేశపెట్టిన తరువాత నెలా పది రోజుల్లో ఎప్పుడయినా దీనిపైచర్చ చేయవచ్చు అందుచేత ప్రత్యేకంగా దీనికోసం time allot చేయనక్కరలేదని అనుకొంటాను మనకు ఈరోజు, రేపే time ఉంది ఎల్లుండినుంచి బడ్జెట్టు వస్తుంది అప్పుడు general గా discuss చేయవచ్చునని సలహా యిస్తున్నాను

మిస్టర్ స్పీకర్, ఒకమాట ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను నేను ఎక్కువగా ఇచ్చినది ఏమీలేదు మనం చేసుకొన్న రూల్సు ప్రకారం "5 days shall be alloted" అని ఉన్నది ఆప్రకారంగా చేసుకొంటున్నాము

శ్రీ యన్ సంజీవరెడ్డి అధ్యక్షా, దానికి నేను ఏమి అనడంలేదు ఇచ్చినందుకు సంతోషమే. ఏ అసెంబ్లీలోనూ ఇవ్వనంత టైము, మనం అందరం కలసి కలుగ చేసుకొన్నాము ప్రతిపక్షం, ప్రభుత్వ పక్షం, మనం అందరం కలిసే ఆ నిర్ణయం చేసుకొన్నాము. అన్ని విషయాలు చర్చించుకో డానికి తగినంత టైము ఉండాలనే ఉద్దేశ్యంతో మనం ఆ నిర్ణయం చేశాము

మిస్టర్ స్పీకర్ ప్రత్యేకంగా కొంత టైము దానికి కేటాయించటమా? లేక బడ్జెట్టు చర్చల సమయంలో చర్చించటమా అనేది నిర్ణయించాలి

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో చర్చించి నిర్ణయిస్తే బాగుంటుందని నాసలహా.

మిస్టర్ స్పీకర్ బాగున్నది It is a good suggestion

## ADJOURNMENT MOTION re *

## *Firing in Nellore District (disallowed)*

మిస్టర్ స్పీకర్ ఇక నెల్లూరులో జరిగిన ఫైరింగు గురించి ఒక్కటే ఉన్నది అందులో ఒకరు మరణించారు ఆరుగురు గాయపడ్డారు కనుక దీనిని అడ్జర్నుమెంటు రూపకంగా ఎందుకు చర్చించ కూడదు?

శ్రీ యన్ సంజీవరెడ్డి అధ్యక్షా! ఇంతవరకు, ఇటువంటి దురదృష్టకర మైన సంఘటనలు, మన రాష్ట్రంలో జరగకుండా అందరం కలసి పని చేస్తూ వచ్చాము కాని నెల్లూరులో కొంతమంది మూకలు రావడం, రాళ్లురువ్వడం, మొద లైన సంఘటనలు చేశారు రాష్ట్రంలో యితరప్రాంతాలలోకూడ, ధరలు హెచ్చుగా ఉన్నప్పటికి ఇలాంటి పరిణామాలకు దారితీయలేదు. కాని నెల్లూరులో గత సెప్టెంబరు అక్టోబరు నెలలలో కొన్ని గుంపులుచేరి, కేకలువేసుకుంటూ, రైల్వే ప్రాపర్టీని, పాడుచేయడం, దుకాణాలమీద రాళ్ళురువ్వి లూటీచేయడం మొదలైనవి చేశారు అక్టోబరులో రెండు పర్యాయాలు ఇలాజరిగితే, కొన్నివివరాలు, ఈసభకు నేను అంద జేశాను. తమకుకూడ తెలుసు 5, 6 నెలలనుంచి ఇలా జరుగుతున్నా, తుపాకి ఉప యోగించే పరిస్థితికిరాకుండా చూడాలని, ఆపరిస్థితులలో డైరక్టు కాంటాక్టు ఉంచు కొంటూవచ్చాను కాని గడచిన నెలలో పరిస్థితులు చెయ్యిదాటిపోయినవి. ఒక్క చోటేగాకుండ, రెండు మూడు చోట్ల, గుంపులుమూగి రైల్వేలను దోచుకొని, దుకాణా

..డు దోచుకొని విచ్చలవిడిగా విహరిస్తోంటే పరిస్థితి uncontrolable అయింది ఏదో ఒక రాజకీయపార్టీ నాయకత్వం క్రింద జరిగినది కాదుఇది ఇది అంగా గు ప్పలు ఏదోతమాషాకు కేకలువేసుకుంటూ చేసినపనిగా కనపడుతుంది అక్కడే శంకరయ్య అనేవారు ఈ ధరలను తగ్గించడానికని ఉపవాసం చెయడంకూడ జరిగింది ఆఫీసు ఈ details ఇచ్చేముందు ఒక అనుమానం నాకు ఉన్నది అక్కడ కొంతమం దిని అరెస్టుచేసారు ఆకేసులు కోర్టులలో నడుస్తున్నాయి ఆకేసులకు సంబంధం లేనటువంటి వివరాలు మాత్రమే యిస్తున్నాను రామచంద్రారెడ్డిగారిపైన ఇంకా ఇతరులపైన కోర్టులో కెసులు ఉన్నాయి దురదృష్టవశాత్తు ఇది జరిగింది దీనిని తప్పించడానికి ఎంత ప్రయత్నించినా, విధిలేని పరిస్థితులు ఏర్పడినందువల్ల ఆవిధంగా జరిగింది

పోలీసులు కొంచెం జాగ్రత్త పడకపోయిఉంటే అప్పుడు ఇంకా చాలా అల్లరికి, ప్రమాదాలకు దారితీసేదేమో ననుకుంటాను ఎవరో చిన్నపోలీసు ఉద్యోగస్థుడు మాత్రం అక్కడ ఉండి తొందరపడి చేసినపని కాదుఅది జిల్లాలోఉన్న పెద్ద ఉద్యోగస్థులందరు అక్కడ ఉన్నారు బ్రతిమాలారు కలెక్టరుగారున్నారు D S P గారు ఉన్నారు Deputy Collector, Dy S P అందరు ఉన్నారు అప్పుడు వాళ్లకు పోయి ఈ పని చేయడం మంచిదికాదు ఇది వద్దు అని వారందరినీ బ్రతిమాలారు కొంత mild గా లాఠీచార్జి ఉన్నట్లుగా బెదిరించారు తర్వాత tear gas వాడినారు ఏమి వాడినా చులకనై పోయింది ఇదివరకు మనం 6 నెలలుగా ఏమీచర్య తీసికోనందువల్ల గుంపులు గుంపులు బజార్లలో పోతూ.

మిస్టర్ స్పీకర్ ఇప్పుడు ఇది sub-judice అయినట్లయితే గవర్నమెంటువారి explanation కూడా case ను prejudice చేయవచ్చు If it is *sub-judice* we shall stop it

If it is not sub-judice I shall consider the way in which it should be discussed, whether in the form of an adjournment motion or not Is the hon Chief Minister sure that cases are pending?

*Sri N Sanjeeva Reddy* I may at least give details ఒక పూట 50 మందిని అరెస్టు చేశారు వాళ్ళమీద కేసుపెట్టారు ఇంకా ఒకపూట 21 మందిని అరెస్టు చేశారు వాళ్ళమీదా కేసుపెట్టారు దానికంతా నాయకత్వం వహించి అక్కడ అల్లర్లు చేసినటువంటి రామచంద్రారెడ్డిగార్ని అరెస్టు చేశారు వారిమీదా కేసుపెట్టారు ఇది పత్రికల్లోకూడా వచ్చింది అందరికీ తెలుసు ఈ విషయం.

శ్రీ జి ఎల్లమందారెడ్డి (కనిగిరి) అధ్యక్షా : Adjournment motion ఆకాల్పులకు సంబంధించిందే ఆకేసులకు సంబంధించిన వాటికి

కోవలసిన అవసరం లేదు దానికి దీనికి ఏమాత్రంకూడా సంబంధంలేదు ఆ రోజున ఇప్పుడు ముఖ్యమంత్రిగారు సెలవిచ్చిన పరిస్థితులు ఏమాత్రం లేవని నేను మీద్వారా మనవిచేయడానికి చాలా విచారిస్తున్నాను నిజమే ఆహార సమస్యమీద ఆందోళన సాగిస్తున్నారు 10 రోజులవరకూ సాగింది ఏలాంటి సంఘటనలు లేకుండా. ఒక్క చిన్న సంఘటనకూడా లేకుండా. అతి శాంతియుతంగా ఆ ఆందోళన సాగింది ఆ ఆందోళన సాగే సందర్భంలోను ప్లాను ప్రకారం ఇంతకుముందే ముఖ్యమంత్రిగారు సెలవిచ్చినట్లు దానికి ముందుగాకూడ కొన్ని ఆందోళనలు సాగాయి మొత్తంమీద ఈ ఆందోళన ఏదో ఒక రూపంలో శాంతియుతంగా తమ హక్కులకోసం తమ కోరికలను ప్రభుత్వానికి చెప్పుకునే విషయంలో జరిగింది

మిస్టర్ స్పీకర్ — ఇందాక నేను చెప్పినది మీకుకూడా వర్తిస్తుంది ఇటు చెప్పడం, అటు చెప్పడంకూడా మంచిది కాదేమో firing తప్పా కాదా అనేది వస్తుంది వాళ్ళుచేశారా వీళ్ళుచేశారా అనేది వస్తుందందులో Cases విషయంలో explanation అక్కరలేదు దానిని గురించి వారిని చెప్పవద్దన్నాను అందుకే మేజిస్ట్రేటుగారు సట్టిదంగా ఉండవచ్చును Chief Minister గారు వారి అభిప్రాయాలను చెప్పవచ్చును మీరు ఇది అంతా innocent అని చెప్పుతున్నారు అందువల్ల innocent అని ఊరికెనే కొట్టివెయవచ్చును అంతా innocent అని నేరస్థులపై కేసును ఊరికే కొట్టివేసినా తప్పే కనుక వారిని ఆపినట్టే మిమ్ముకూడా ఆపుతున్నాను కేసులు పెండింగుగా నున్నప్పుడు ఈ Adjournment motion ను నమ్ముకోవచ్చునా లేదా అనేది ప్రశ్న I want to hear the opinion of Sri R Narayana Reddy.

శ్రీ ఆర్ నారాయణరెడ్డి (భువనగిరి) అధ్యక్షా? ఏదో కొన్ని కేసులు న్నాయి గనుక firing సమస్య చర్చించే అవకాశంలేదని చెప్పినట్లయితే ఇక ఎక్కడ ఫైరింగు జరిగినప్పటికి adjournment motion లను తెచ్చే అవకాశంలేదు

Unprovok d గానో ఏదోవిధంగా జరిగింది అక్కడ firing చేశారు దాని తర్వాత ప్రభుత్వం కొంతమందిపైన కేసులు పెట్టింది 4,5 కేసులు జరుగుతున్నాయి. కనుక adjournment motion అన్నట్లయితే firing జరిగినా ఏమీచేయులేని పరిస్థితి ఏర్పడుతుంది. ఎక్కడ firing జరిగినప్పటికీ firing తర్వాత సర్వసామాన్యంగా కేసులు పెట్టుతూనే ఉన్నారు అందుకొరకు అధ్యక్షా, నేను మనవి చేసేదేమిటంటే firing జరిగిన విషయంవేరు, కేసుల విషయంవేరు. sub-judice గా కోర్టులో ఉన్న కేసులను గురించి ఏమీ చర్చ రానివ్వకుండా firing కు కారణాలు ఉన్నవా? లేవా? అక్కడ సరిఅయిన కారణాలమీద పోలీసు ఉద్యోగులు fire చేసినారా? అనే సమస్యమీద మాత్రమే చర్చ జరిపితే చాల బాగుంటుంది. రామచంద్రా

పెద్దగ రిపైన ఇతడులపైన పెటబడిన కేసుయ సక్రమంగా పెట్టబడినవా లేదా అను కారణాలను ఏమీ ఎచ్చుకు తీసుకొనండా firing వరకే తీసుకొంటె అది sub-judice కాదని నా అభిప్రాయం

శ్రీ జి ఎల్లమందా రెడ్డి: అధ్యక్షా firing కు సంబంధించినంతవరకూ Judicial enquiry గాని మరి ఎలాంటిదేదిగానిలేదు అక్కడ కేసులు పెట్టినారని దానికి ఎనికి పొటెపెట్టి దీనిని ఉపడం మాత్రం ధర్మంకాదు Firing కు సంబంధించిన judicial enquiry ఉన్నట్లు అయితే తప్పకుండా ఇది sub judice అవుతుంది

శ్రీ జి లచ్చన్న(సోంపేట) ఈAdjournment motion firing జరిపటం సవ్యమా కాదా అన్న విషయాన్ని గురించి చర్చించేదే కాని, పోలీసువారు కోర్టులో దాఖలుచేసిన నేరాలు ఆయా వ్యక్తులు చేశారా లేదా అన్న దానితో ఈ Adjournment motionకు సంబంధం లేదు అని నా అభిప్రాయం అందువల్ల ఇది Adjournment మోషన్‌గా accept చేసినందువల్ల sub-judice అయ్యే అవకాశం ఉండదు అని నా అభిప్రాయం

శ్రీ పి నరసింగరావు అధ్యక్షా ఇప్పుడు లచ్చన్నగారు చెప్పినట్లు ఈ తీర్మానం police firing ను గురించి ముఖ్యమంత్రిగారు యేదో కొందరిని అరెస్టు చేశామంటే, పోలీసువాళ్లు వీళ్లను అరెస్టు చేశారేమో sub judice అయి పోతుందన్న అనుమానం నాకు కలిగింది కాని ప్రజలను వేరేవాండ్లను అరెస్టు చేసినట్లు చెప్పుతున్నారు Firing కున్నూ దానికిన్ని ఏమీ సంబంధం లేదు అవి ప్రత్యేకమైన కేసులు వారిని ఏసందర్భంలో అరెస్టు చేశారో ఎక్కడ అరెస్టు చేశారో దానికిన్ని ఈ adjournment motion కున్నూ ఏమీ సంబంధం లేదు పోలీసువాళ్లు firing చేశారు దాంట్లో ఒకరు మరణించారు ఆరుగురు గాయపడ్డారు పోతే ఈ 6 గురికిన్ని ఆమరణించిన వారికిన్ని ఈ కేసులకున్నూ సంబంధం ఏమిలేదు కాబట్టి firing విషయంమీద మనం చర్చించవచ్చు అది sub-judice ఏమాత్రంకూడా కాదు అని నా అభిప్రాయం

మిస్టర్ స్పీకర్ ఈ Adjournment motion లో ఇట్లా ఉన్నది. "నెల్లూరులో 31—12—58 న పోలీసులు అనవసరంగా అన్యాయంగా ట్రంకురోడ్డులో బాష్పవాయువు ఉపయోగించారు అనవసరంగా లాటీచార్జి చేశారు. Stone House పేటలో మరీ దారుణంగా ప్రజలపై తుపాకులు కాల్చారు. ఇందువల్ల ఒకరు మరణించారు. 6 గురు గాయపడ్డారు తదుపరి పోలీసులు 70 మంది ప్రజలను అరెస్టు చేయడంద్వారా ప్రజలపై నిర్బంధ విధానాలను ఉపయోగించడం

ద్వారాను శాంతి వాతావరణానికి భంగం వాటిల్లుతుంది" అని They have also referred to the arrests made

*Sri Pillalamarri Venkateswarulu*. On a point of submission, before you give the ruling Sir

మిస్టర్ స్పీకర్ నేను రూలింగు ఇచ్చేముందు ముగ్గురు లీడర్లను అడిగినాను కనుక ఇటువంటప్పుడు ఏమి చెయ్యాలి I would like to take the opinion of my hon friend Sri R L N Dora

* *Sri R Lakshminarasimham Dora (Tekkali)* Sir, the mover of the motion wants to draw a distinction between two situations there There are two situations, one is case filed by the police against certain individuals, the other is open firing by the police without justification These are the two situations which they want two draw a distinction between The motion covers both firing as well as the cases that are filed and the arrests made as a result of which certain cases have been filed by the police As the motion stands, it covers the whole ground As such, it is *sub-judice*

I have got another submission to make The purpose of an adjournment motion is two-fold One is to discuss a certain matter and the matter is whether the Government are at fault in dealing with the matter If they are at fault, let the opposition throw the Government out Because an adjournment motion if passed in the House means throwing out the Government, it immediatly results in throwing out the Government. But, there is an opportunity coming very soon because of the budget That is why we have got the rule of anticipation Of course, there is no provision in our rules for the rule of anticipation as such. But, that rule of anticipation covers all discussions in the House Otherwise there will be redundancy; the same matter can be discussed when the budget comes and nobody can prevent us from discussing a matter like this when the budget is placed before us The opposition will get ample opportunity, because the budget is certain If there is no such opportunity, then you will have to consider whether this matter is a grave matter and whether there are lapses on the part of the Government But, in this case, I submit, the rule of anticipation should come in. This is not the time for them to bring in such motion when the budget is coming, and I think it is announced

for the 20th February, and there is an opportunity for the Opposition to throw out the Government

*Sri P Basi Reddy (Pulivendla)* Mr Speaker, Sir, I am in complete agreement with the view expressed by my hon friend, Sri Lakshminarasimham Dora, because if you want to ascertain the grounds on which the police opened fire you will have to ascertain whether the crowd was looting or not That would be an issue in the case So, the grounds of justification for firing are linked up with the crime said to have been committed by the crowd I feel that the matter should be considered as *sub-judice*

*Mr Speaker* Thank you

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— అధ్యక్షా, ఇప్పుడు శ్రీ దొరగారు చెప్పింది general గా it may be all right అట్టి rules ఉంటే వాటిమీద discrimination ఉపయోగించవలసినటువంటి అవసరం స్పీకరుగారికి కూడా ఉంటుంది ఆ అవసరం ఇప్పుడు ఏర్పడిందనే విషయం మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను ఈ సందర్భంలో దొరగారు రెండు aspects తీసుకొని వచ్చారు మొదటిది దీనిని గురించి మాట్లాడడం *subjudice* అవునా కాదా అనేది రెండవది rule of anticipation అనేది మనము Budget Demand సమావేశంలో ఏ విషయమైనా చర్చించవచ్చుననేది వాస్తవమే అయితే, adjournment motion యొక్క purpose government ను censure చేయడం కూడా అని అర్థమే అయితే budget సందర్భములో బడ్జెటు డిమాండును నిరాకరిస్తే సరిపోతుందనవచ్చును But censuring the Government is different from rejecting the budget There is difference ఇప్పుడు ఒక particular విషయంఉంది నెల్లూరులో పోలీసులు కాల్పులుకాల్చారు అనేది ఒక aspect Budget లో policies అన్నీ involve అయిఉండడం, అవి reject చేయడం, అది మరొక aspect We have got both the opportunities At the same time, grave incidents ఏర్పడినప్పుడు I want to take advantage of this thing That is my contention తరువాత ఇది subjudice అవునా కాదా అనే విషయము ఆలోచించవలెనని మనవిచేస్తున్నాను దానిలో తదుపరి 70 మందిని arrest చేయడం అనేది delete చేసి, పైనఉండే విషయము, అంటే పోలీసులను తీసుకువచ్చి కాల్పులు కాల్పనివ్వడమా, ఆ విధంగా కాల్పులు కాల్చవలసిన అవసరం ఉన్నదా లేదా అనేది ఆలోచించవలసిన అవసరం ఉన్నది కాల్పులు కాల్చవలసిన అవసరం ఉన్నా లేకపోయినా, violent గా house

breaking లేక రాళ్ళు విసరడమో, లేక చట్టాన్ని ధిక్కరించడానో, 144 వ సెక్షను ధిక్కరించాడనో, ఆ విధంగా కేసులు పెట్టడం సహజమే ఇప్పుడు ఆ cases యొక్క nature లోకి పోతే, అది subjudice అవుతుంది అలా కాకుండా, ఇప్పుడు firing చేయడం యొక్క అవసరం ఉన్నదా లేదా, ముందు బాష్ప వాయువు ఉపయోగించారా లేదా, ముందుగా warning ఇచ్చారా లేదా, Dy S P అక్కడ ఉన్నాడా లేదా ఈ aspects అన్నికూడా case ను ఏ విధంగా prejudice చేస్తాయో నాకు అర్థం కావడంలేదు అందువల్ల దీని subjudice అని declare చేసినట్లయితే, Budget Demand లో ఈ విషయం raise చేయడానికి వీలులేకుండా పోతుంది ఇది subjudice కాదనే నా contention Arrests వాటికి సంబంధించినంతవరకు deal చేసినట్లయితే subjudice అవుతుంది అలా కాకుండా అసలు అక్కడ ఉండేటటువంటి పోలీసులు సక్రమంగా ప్రవర్తించారా లేదా, అక్కడ నాయకుల attitude ఏమిటి ఇవన్నీ నేను discussion కు తీసుకువస్తున్నాను అనుకోండి Then it will not be subjudice Firing జరిగింది. Firing జరిగేటప్పుడు warning ఇవ్వలేదు Dy S P అక్కడలేడు. ఎవరో constable లేక సబ్ ఇన్స్పెక్టరో irresponsible గా ప్రవర్తించారు అందువల్ల అక్కడ కాల్చడం తప్పు అని నేను చెప్పదలచుకొన్నాను అయితే అది subjudice కాదని నా contention Whatever ruling you may give, Sir, what you have to take into consideration is what exactly happened, ఏది demarcating line? అలా demarcate చేయకపోతే, ఎక్కడ ఏమి జరిగినా కేసుపెట్టడమేగాని, the whole dam thing will go to subjudice ఆ రకమైన ప్రమాదము వస్తుంది అందువల్ల ఈ aspect ను ఆలోచించవలసిందని కోరుతున్నాను తరువాత మా తరఫున యల్లామంద రెడ్డి గారికి, చివర మూడు lines 70 మందిని arrest చేయడం అనేది వదిలివేసి మిగతాది అట్లే ఉంచినట్లయితే దానిని discuss చేయడానికి వీలున్నదని, సలహా ఇస్తున్నాను We want to take advantage of censuring the Government on this particular aspect మన రాష్ట్రంలో ఇప్పటివరకు ఎక్కడా కాల్పులు జరగలేదు ఒకచోట అనవసరంగా జరిగింది. కనుక I want to bring this to the notice of the hon Chief Minister as well as the House అందువల్ల దీనిని discuss చేయడానికి అవకాశము ఇవ్వాలని కోరుతున్నాను.

*Mr Speaker.*– Now, it is over

(Sri Vavilala Gopalakrishnayya rose to speak)

*Mr Speaker* – Please sit down నేను చెప్పినప్పుడు, ఎవరు నిలుచుండకూడదు Please therefore sit down

(Sri V Gopalakrishnayya rose again)

మిస్టర్ స్పీకర్ – నేనింక ఎవరిని వినదలచుకోలేదు It is enough for me నేను ఒక judgment ఇవ్వడానికి తగినంత వచ్చింది ఇంక చాలును So I must assert my right before you assert your right

శ్రీ రావి నారాయణరెడ్డి – అధ్యక్షా గోపాలకృష్ణయ్యగారు ఒక గ్రూపు నాయకుడు తమరు దాదాపు గ్రూపు నాయకులందరిని consult చేసినారు

*Mr. Speaker* – You need not say it.

(Srimathi C Ammanna Raja rose to speak)

మిస్టర్ స్పీకర్ – Ladies తరఫున అనిగాని, రాయలసీమ తరఫున అనిగాని తెలంగాణా ప్రాంతం అనిగాని ఎవరు లేవనక్కరలేదు

శ్రీమతి సి. అమ్మన్నరాజా (అత్తిలి) – అదికాదండి, genuine doubts ఉంటె చెప్పదలచుకొన్నాము అంతే

*Mr Speaker* Please sit down. ముఖ్యమైనవారి అభిప్రాయాలను అడిగాను ప్రతి గ్రూపు లీడర్‌ను అడగాలనిలేదు. ఇద్దరు distinguished లాయర్లనుకూడా అడిగాను. వెంకటేశ్వర్లుగారిని అడిగాను వారి అభిప్రాయాలు తెలుసుకొన్నాను తరువాత గవర్నమెంటువారు దీని గురించి చెప్పుతూవుంటే, ఇంకా చెప్పితే case prejudice అవుతుందేమోనని–I requested the Chief Minister to sit down and I am glad he has obliged. వెంకటేశ్వర్లుగారు ఆదేదో కొంత తీసి పెట్టి discuss చేయవచ్చునన్నారు తీసివేయడానికి ఇప్పుడు permission ఇవ్వడం అదంతా కుదురదు ఇప్పుడు అక్కడ పోలీసులు arrests మొదలగునవి చేయడంవల్ల ఒక situation create అయింది అక్కడ శాంతి వాతావరణానికి భంగం వాటిల్లుతున్నదని అన్నారు ఇటువంటి adjournment motion సందర్భంలో, ఒకప్పుడు one particular case శ్రీ విటల్‌భాయ్ పటేల్‌గారు గవర్నమెంటును మాట్లాడవద్దని ruling ఇచ్చారు. అప్పటిలో ఒక case జరుగుతూ ఉంటె Government was introducing a bill అప్పుడు ఈ బిల్లులో వచ్చేటటువంటి discussions, ఆకేసును prejudice చేస్తాయి కాబట్టి, ఆకేసునైనా withdraw చేసుకొని మీరు ఈబిల్లు పెట్టండి, లేక ఈబిల్లునైనా మానివే

యుంచి అన్నప్పుడు గవర్నమెంటు మేము దీనికి ఒప్పుకోము అన్నారు Then Mr Vittal Bhai Patel said "I can not allow you to proceed with the Bill " అని ruling ఇచ్చారు కనుక వారుకూడా అదె చెప్పారు The proceedings on this subject will prejudice the case one way or the other గవర్నమెంటువారు చెప్పనివ్వండి opposition వారు చెప్పనివ్వండి, it is all the same Whether innocent people are punished or the guilty people are not punished అదీ సంగతి So I consider that the case is bound to be affected పోలీసువారు సరిగా fire చేశారా, సరియైన కారణాలు ఉన్నాయా? లేదా? What is the action of those people ? అందులో leader అయిన రామచంద్రారెడ్డిగారినే చేశారు, దానివల్లవచ్చిన provoations అటువంటివన్నీ చాలా ఉన్నాయి కాబట్టి,when the cases are pending I can not allow the adjournment motion So, I rule it out మొట్టమొదట దానిని గురించి చాలా serious గా చూస్తామనే చాలామందిని consult చేశాను

Pay Commission విషయంకూడా నేను చాలా light గా treat చేశాను ఎందువల్లనంటే, ఆవిషయం అందరు ఒక రోజు కూర్చొని sympathetic గా చర్చచేయవచ్చును ఈవేళవచ్చిన ప్రమాదం ఏమీలేదుఅనే ఉద్దేశంతో దానిని light గా చూశాను But this is firing which is a serious matter, that is why I wanted discussion, and after hearing from all sides, I have come to the conclusion that I can not allow an adjournment on this matter

శ్రీ ఆర్ నారాయణరెడ్డి — అధ్యక్షా, మీరు రూలింగ్ యిచ్చారు, శిరసావహిస్తాము రెండు కేసులున్నవని, firing ను గురించి adjournment motion కు అవకాశం లేదనంటే ప్రతి firing తరువాత కెసెస్ నడుస్తూంటాయి అ విషయం మీకు మనవి చేస్తున్నాను కెసెస్ ఉన్నవని ఆలోచిస్తే ఎక్కడ firing జరిగినా adjournment motion కు అవకాశమే ఉండదు

మిస్టర్ స్పీకర్ — ఇంకొక కేసు వచ్చినప్పుడు చూద్దాము

శ్రీమతి సి అమ్మన్నరాజా — అధ్యక్షా, ఒక clarification కావాలి Irrespective of the Budget discussion, యిది subjudice కాబట్టి, ఇది అవసరం లేదని కదా మీరు అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ — Yes, "irrespective of the Budget" anticipatry అనే దానిమీద నేను ఏమీ చెప్పలేదు As it is sub-judice now, I have not allowed it.

# BUSINESS OF THE HOUSE

శ్రీమతి సి అమ్మన్నరాజా : ఎవరైనా Lady Members నుంచు న్నప్పుడు, వారు మహిళల తరఫున నిలుచున్నారని మీరు అనుకోనవసరంలేదు Ladies తరఫున మీరు ఏమి చేయుటలేదు, నేను ఏమీ చేయుటలేదు Business Advisory Committee లో కూడ Ladies ను తీసుకోవ లేదు అందువలన Lady members యొక్కడ మాట్లాడుటకు నుంచున్నప్పుడు మహిళల తరఫున మాట్లాడబోతారని భావించకుండా, Members గా independent right లో మాట్లాడుతున్నారని మీరు presume చేయవలసినదిగా కోరు చున్నాను

మిస్టర్ స్పీకర్ - అయితే స్త్రీలు men తరఫున women తరఫున మాట్లాడుటలేదని అనుకోమంటారా? ఇప్పుడు మనముందు ఉన్న subject మీద speeches restrict చేశాముగనుక ఆమెనుకూడ restrict చేశాను నిన్నకూడ సప్లిమెంటరీ ప్రశ్నల సందర్భంలో ఆమె లేచింది అంతకుముందు లేచినవారికి అవకాశం యివ్వనందున ఆమెకుకూడ ఇవ్వలేదు

*శ్రీమతి శాంతాబాయి(కల్వకుర్తి—జనరల్) Ladies అని ప్రత్యే కత లేదు హౌసుయొక్క responsibility అందరికీ ఒకటే

*శ్రీమతి టి లక్ష్మీకాంతమ్మ(ఖమ్మం-జనరల్) ఏదైనా విషయం కోర్టులో ఉన్నప్పుడు, ఇక్కడ discuss చేయకూడదని అన్నారు. కాని బడ్జెటు సమయంలో discuss చేయవచ్చునని దొరగారు అన్నారు. అది ఎలా సాధ్యమవు తుంది ?

మిస్టర్ స్పీకర్ : అప్పుడు చూద్దాము, ఆ form of discussion ను బట్టి ఉంటుంది

*Mr Speaker* : Order, Order, అక్కడ ఆమె వారితో వీరితో మాట్లాడుతున్నది ) శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకు సంబంధించి 74 క్రింద ఒక నోటీసు మంత్రిగారికి పంపాము

శ్రీ జి. లచ్చన్న ఆ విషయం ఏతేదీకి వస్తుందో చెబుతారా ?

శ్రీ కె వెంకటరావు : ఆ కాగితం నాకు రాలేదు ఆ విషయం నాకు తెలియదు.

శ్రీ జి. లచ్చన్న : దీనికి వేరే ఇన్‌ఫర్‌మేషన్ సేకరించి తీసుకురావల సిన అవసరంలేదు. శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలలోని పెట్ ఎవెన్‌మెంట్,

ఇప్పుడున్న ఫెడ్ ఎసేన్‌మెంట్ చట్టానికి విరుద్ధమైనది ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెచ్చే నోటీసు యిది

*Mr Speaker* I think, to-morrow the hon Minister may be able to tell something

*Sri K Venkata Rao* I can only be able to tell you, provided I get the notice and I have time to consult the office

## · ADJOURNMENT MOTION Re

### *Strike by workers of the Nagarjuna Sagar Right-side Canal*

*Mr. Speaker*. There is another Adjournment motion which reads Workers of the Nagarjunasagar right side canal numbering about 4,000 have been going on strike from the 12th instant to realise their justifiable and reasonable demands

శ్రీ జె. వి నరసింగరావు ఆ నోటీసు నిన్న అందినది దానిమీద స్టేటుమెంటు కావాలంటే యిస్తాము.

*Mr Speaker* We shall take it up to-morrow

* శ్రీ యమ్ నాగిరెడ్డి (మాచెర్ల) రేపువద్దు 21న గాని 22న గాని తీసుకొందాము లేనియెడల ఇంకొకరిని ఆథరైజ్ చేస్తాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి 21న సెలవు అయినా యిది అడ్జర్న్‌మెంట్ మోషన్ అయితే యింకొకరకంగా ఆలోచించవలసి ఉంటుందికదా

* శ్రీ బి శ్రీరామమూర్తి (విజయనగరం) రూలు 74 క్రింద అదే విషయంమీద నేను నోటీసు యిచ్చాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య. ఆ విషయంమీద నేనుకూడ అడ్జర్న్‌మెంట్ మోషన్ యిచ్చాను.

మిస్టర్ స్పీకర్ : అన్నీ కలిపి రేపు చూద్దాము

శ్రీ యన్. సంజీవరెడ్డి · మిగతా అడ్జర్న్‌మెంట్ మోషన్సు లేకుండా. 74 క్రింద చూద్దామంటే ఆ సమాచారం తెప్పించి రేపు యిస్తాము

మిస్టర్ స్పీకర్ : అయితే, రేపు చూద్దాము

## PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

### *The Andhra Pradesh Mica Rules, 1957*

*Sri N Sanjeeva Reddi* Sir, I beg to lay on the Table of the House a copy of the Andhra Pradesh Mica Rules 1957 framed under Section 32 of the Act as required by sub-section (4) of Section 32 of the Andhra Pradesh Mica Act, 1957

*Mr Speaker* · Papersr Laid on the Table of the House

### *The Andhra Pradesh Weights and Measures (Enforcement) Rules, 1958*

*Sri N Sanjeeva Ready* Sir, I beg to lay on the Table of the House under Section 45 (4) of the Andhra Pradesh Weights and Measur s (Enforcement) Act, 1958 (Act I of 1959), thirteen* copies of the Andhra Pradesh Weights and Measures (Enforcement) Rules, 1958

*Mr Speaker* Papers Laid on the Table of the House

### *Rules under the Hyderabad Gram Panchayats Act, 1956 for the formation of Panchayats and conduct of elections in Telengana area.*

*Sri D Sanjeevayya* Sir, I beg to lay on the Table of the House under sub-section (1) of Section 126 of the Hyderabad Giam Panchayats Act, 1956, (Hyderabad Act No XVII of 1956) a copy of the Rules under the Hyderabad Gram Panchayats Act, 1956, for the formation of Panchayats and conduct of elections in Telengana area, confirmed in G. O Ps No 2570, L A, dated 8-12-1958 and finally published at pages 616-649 of the Rules Supplement to part I of the Andhra Pradesh Gazette dated 18-12-1958.

*Mr. Speaker* . Papers laid on the Table of the House.

---

*copies placed in the Library

శ్రీ పి నరసింగరావు అధ్యక్షా, పంచాయతీ ఎలక్షన్స్ రూల్సు టేబుల్ మీద పెడుతున్నారు కాబట్టి, పది రోజులలోపల మేము కొన్ని అమెండ్‌మెంట్స్ పంపించే అవకాశం ఉన్నదా ?

మిస్టర్ స్పీకర్ ఉన్నది మీరు దానికి అమెండ్‌మెంట్స్ ఇవ్వవచ్చును

## GOVERNMENT RESOLUTION Re

### *Amendments to the Estate Duty Act*

* శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షా, నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేస్తున్నాను అసలు ఇప్పుడు మనం ఏ బిల్లును, ఏ భావాన్ని రేటిఫై చేయాలని సెంట్రల్ గవర్నమెంట్‌ను కోరుతున్నామో, అది స్పెసిఫిక్‌గా లేదు దీంట్లో ఉన్న మూడవ పేరాలో

"And whereas it apears to this Assembly to be desirable that the matters specified in the amending Acts aforesaid in so far as they relate to Estate Duty in respect of agricultural land should be regulated in the State by Parliament by law"

అని ఉన్నది అంటే ఎగ్రికల్చరల్ లాండ్‌కు సంబంధించి ఇదివరకే శాసనము చేసిఉన్నారు. నిన్నకూడ యీ విషయం వచ్చింది "ఇదివరకు శాసనం చేయలేదు, రేపు చేయబోయె శాసనానికి మాత్రమే మనం సూచన చేస్తున్నాము" అన్నారు రేపు సెంట్రల్ గవర్నమెంట్ ఏఏ ప్రొవిషన్స్‌తో శాసనం చేయదలచుకొన్నారు ? అది వారు చెప్పిఉంటే దానిని మనం రేటిఫై చేస్తూ చెప్పాలి లేకపోతే ఇదివరకే యాక్టు చేసిఉంటే,—దానిని రేటిఫై చేస్తామంటారా ? ఇదివరకు ఉన్న యాక్టును రేటిఫై చేయడానికి మనకు అధికారం లేదు మనకు ఉన్న అధికారం ఏమిటంటే,— యీ సెక్షన్స్‌క్రింద, యీ ప్రొవిషన్స్‌క్రింద, యీ షెడ్యూల్‌క్రింద మనకు ఉన్నటువంటి హక్కు ఏదైతే ఉందో దానికి సంబంధించినటువంటి దానిని మీరు యాక్టు చేయటానికి మేము ఒప్పుకొంటున్నామని, స్పెసిఫిక్‌గా చెప్పి, రిజల్యూషన్ పంపిస్తే వారు చేయటానికి అధికారం ఉంది. ఒకవేళ ఇదివరకే మనం చేసిఉంటే, అదే ఇపుడు చేద్దామంటే, ఆ హక్కు మనకూలేదు, వారికీలేదు దానినిగురించి నేను ఇదివరకే చదివి వినిపించాను

Art 252 (2)–

Any Act so passed by Parliament may be amended or repealed by an Act of Parliament passed or adopted in like manner but shall not, as respects any State to which it

applies, be amended or repealed by an Act of the Legislature of that State

అందువల్ల "in the manner" అని స్పెసిఫిక్‌గా ఉన్నప్పుడు, వాళ్ళు ఏదైతే ఇదివరకు చేశారో దానిని మనం రేటిఫై చేయుటానికి అధికారంలేదు. వాళ్ళు చేయబోయే ముందు మనలను అడగాలి అయితే ఇదివరకు ఏ స్టేట్స్‌అయినా చేసి ఉన్నాయా అని అడిగితె, సెంట్రల్‌గవర్నమెంట్ చేసింది కనుక మీరుకూడా దానిని ఒప్పుకోమని చెబుతున్నారు ఒకవేళ ఒప్పుకోమని చెప్పినప్పటికీ, మనం చేసుకోవటానికి కాన్‌స్టిట్యూషన్‌లో ప్రొవిజన్‌లేదు సెంట్రల్ గవర్నమెంట్‌కు యాక్టుచేయటానికి హక్కు ఉన్నది మనం ఆ హక్కును వాళ్ళకు ఎంపవర్ చేసినపుడు మాత్రమే, వాళ్ళు ఆవిధంగా చేయటానికి హక్కుఉంది ఏ సబ్‌జక్ట్‌మీద మనం ఎంపవర్ చేస్తున్నామో స్పెసిఫిక్‌గా మనం చెప్పినప్పుడె, వాళ్ళు చేయటానికి వీలుందికాని వాళ్ళు ఒక యాక్టుచేసి, యీ సబ్‌జక్ట్ ఎగ్రికల్చరల్ యాక్టుకు కూడా అప్లయి అవుతుందిగనుక మీరు జనరల్ రూలు ఒప్పుకోమంటె, ఒప్పుకోటానికి అసలు యీ రిజల్యూషన్‌లో స్పెసిఫిక్‌గా ఏమీలెదు May be amended accordingly, అని చెబుతున్నాము What is that 'accordingly'? అంతకుముందు ఎక్కడుంది.

(It) has no power to make laws for the State

"may be regulated for the State by Parliament by law."

3వ పేరాగ్రాఫ్‌లో "in so far as they relate to Estate Duty in respect of agricultrual land should be regulated in the State by Parliament by law అని ఉన్నది. అవి ఏవి? ఎగ్రికల్చరల్ లాండ్స్‌మీద ఆ డ్యూటీస్ ఎంత వేస్తున్నారో, దానికి సంబంధించిన అమెండ్‌మెంట్ ఇదివరకే ఉన్నదిగనుక, దానినే ఒప్పుకొంటామని కాదు స్పెసిఫిక్‌గా, యీ క్వాన్‌టిటి ఆఫ్ ఇన్‌కమ్‌మీద, యీరెట్‌మీద మీరు పన్నువేయండి అని చెప్పేటటువంటి స్పెసిఫిక్ ప్రొవిజన్ ఉండకపోతే మనం వారిని అడగటానికి అవకాశంలేదు. కనుక ఒక స్పెసిఫిక్ ప్రోవిజన్ మనముందు పెట్టబడలేదు ఇప్పుడు ఏమి చెబుతున్నారంటే,—ఇదివరకు ఏమి ఉన్నదో దానిని may be amended accordingly అని చెప్పి బ్లాంకెట్ ప్రొవిజన్ (blanket provision) కాన్‌స్టిట్యూషన్‌లో ఎక్కడా మనకు ఇవ్వలెదు. దేనికి మనం యాక్టు చేస్తున్నామో తెలియటంలేదు. ఈ రిజల్యూషన్ మనం దేనిని ఎనేబ్లింగ్‌గా ఇస్తున్నామో తెలియటంలేదు మనకు ఉన్నటువంటి హక్కులలో దేనిని వాళ్ళకు సరెండర్ చేస్తున్నామో తెలియటంలేదు. దేనిని రికమెండ్ చేస్తున్నామో తెలియటంలేదు. అది అంతా వేగ్‌గా ఉన్నది ఇంతకుముందు ఒక యాక్టు పాస్ అయినది.

And whereas the Estate Duty Act, 1953 (34 of 1953) has been amended by Act 17 of 1954, Act 41 of 1954, Act 36 of 1957 and Act 33 of 1958 passed by Parliament" అంటే అంతకుముందు వారు చేసిన శాసనాలు ఉన్నాయి వాటిల్లో, ఎగ్రికల్చర్‌కు సంబంధించినవన్నీకూడ మీరు చెయండి అంటె ఇక అసలు వారు చేయవలసింది ఏమిటి? వారు చేయవలసింది చేశారు, అయిపోయింది అయిపోయిన దానిని మనం రేటిఫై చేయటమా లేదా అనేది ఇప్పుడు ఉన్నవిషయము మనము ఏది చేయమంటున్నామో స్పెసిఫిక్‌గా లేదు "and Whereas it appears to this Assembly to be desirable that the matters specified in the amending Acts aforesaid " దేనికి శాసనం చేయాలో తెలియటంలేదు ఈ రిజల్యూషన్ చాలా వెగ్‌గా ఉన్నది మీరు యీ రిజల్యూషన్‌లో ఎగ్రికల్చరల్ ఇన్‌కమ్‌టాక్స్, ఎస్టేట్ డ్యూటీ ఆరు లక్షలమీద 20 పర్సెంటు చొప్పున వేయండి అని చెప్పవలసిన అవసరం ఉంటుంది అది ఇందులో లెదు కనుక We are not asking the Parliament to make a legislation But we say . .

మిస్టర్ స్పీకర్ మీరు ఏమి అమెండ్ చేయమంటున్నారు ?

శ్రీ కె వెంకటరావు · పార్లమెంటువారికి ఎస్టేట్ డ్యూటీ వేసేటటువంటి హక్కు ఉన్నది కాని, ఎస్టేటు డ్యూటీ ఎగ్రికల్చరల్ లాండ్‌కుకూడ అప్లయి అయేటట్లు వేసేటటువంటి అధికారం వారికి కలగటానికి స్థానిక శాసనసభలయొక్క అనుమతి కావాలి.

మిస్టర్ స్పీకర్ · Accordingly అంటే ఏమిటి అర్థం ?

*Sri K. Venkata Rao* According to those three Acts already passed in their application to our State also

మిస్టర్ స్పీకర్ · గోపాలకృష్ణయ్యగారూ ! పాయింట్ అఫ్ ఆర్డర్ ఇందులో ఏమీలేదు అది అల్‌ట్రావైర్స్ అవునా కాదా అని నిన్న డిస్కస్ చేశాము. ఒక యాక్టు 34 ఆఫ్ 1953 ఉన్నది అది సమగ్రంగా పాస్ అయినది అంటే ఎగ్రికల్చరల్ లాండ్‌కు సంబంధించి పాస్ అయినది. ఎగ్రికల్చరల్ లాండ్‌కు సంబంధం లేకుండా నాలుగు యాక్ట్స్ పాస్ అయినవి Act No. 17/1954; 41/54, 36/57 and 33/58. These four Acts have been passed to amend the original Act but without applying to agricultural lands

These four Acts are correct so far as they go and are unquestionable. They are valid. Whether these amend-

ments, i e , amendments made by those Acts to the original Act–whether they could be extended to agricultural lands also ? That is the point That is the resolution now

"Whereas it appears to this Assembly to be desirable that the matters specified in the amending Acts aforesaid in so far as they relate to Estate Duty in respect of agricultural land should be regulated in the State by Parliament by law" "ఈ అమెండ్‌మెంట్స్ మాకు ఇష్టమే ఈ నాలుగు యాక్ట్సులో ఉన్నటువంటి ప్రిన్సిపుల్స్ ఎగ్రికల్చరల్ లాండ్స్‌కుకూడ వర్తిస్తాయ"ని మిరు ఒక బిల్లు తీసుకు రావచ్చును అన్నారు కాబట్టి ఇందులో అల్‌ట్రావైర్స్ లేదు నిన్న రొక్కం లక్ష్మీ నరసింహాందొరగారు చెప్పినదానిమీద డిస్కస్ చేసి "they are not necessary" అన్నాము They should apply to agricultural lands. The Assembly authorises to amend the original Act accordingly in so far as it relates to agricultural lands also

*Sri Vavilala Gopalakrishnayya* As a matter of explanation

*Mr Speaker* Mr Gopalakrishnayya, Please listen No point of order arises I have given a ruling that there is no point of order So the point of order raised by you is not admitted. That is the position. Now tell me if you want anything?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య - ఇప్పుడు మేము amendments యివ్వవచ్చునా?

మిస్టర్ స్పీకర్ – Opposition party వారు అడిగారని నిన్నటివరకు amendments యివ్వడానికి time యిచ్చాము ఇవ్వాళ కొత్తగా యివ్వడానికి వీలులేదు మొన్న చర్చ జరిగింది

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు – On a point of information, Sir, Principal Act కు మనయొక్క consent తీసుకున్నారా? లేదా?

మిస్టర్ స్పీకర్ · తీసుకున్నారనే అర్థం.

*Sri Pillamarri Venkateswarlu* I presume that the Government have taken permission.

*Mr Speaker* . Because it was passed under Article 252 they should have taken permission of the Central Govern-

ment Two or more States should have requested the Central Parliament for legislation to include agricultural lands also That is the position

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఆ Principal Act ను adopt చేస్తూ pass చేసి ఉండాలిగదా two states permission యివ్వడంవల్ల Central Government Estate Duty Act pass చేసినది Then we have to adopt that Principal Act

*Mr Speaker* No తరువాత amending Acts వచ్చాయి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అదిసరే ఆ two States pass చేయగానే automatic గా మన ఆంధ్రప్రదేశ్ స్టేటుకుకూడ వర్తిస్తుందా?

*Mr Speaker* It is in force so far

*Sri Pillamarri Venkateswarlu* I want a reply from the hon Minister

*Mr Speaker* I am replying on behalf of the Government and on behalf of those concerned The Central Act is in force in the Andhra Pradesh State also because it was regularly passed under Act 252 There is no question about it, and no discussion can be raised no doubt can be raised The only point is, certain Acts were passed amending that Original Act Certain principles were involved in these Acts But these Acts were not passed for agricultural lands Now the Government of India wants the recommendation of this House that a new law should be passed by Parliament extending the principles of the amending Acts to agricultural lands also

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు That is true Sir ఇక్కడ మాకు 1958 వ సంవత్సరం amending Act యిచ్చారు 1953 లో Principal Act pass అయినది Act 17/1954, Act 41/1954, Act 36/1957 ఈ మూడు Acts మాకు యివ్వలేదు ఈఒక్క Act మాత్రమే యిచ్చారు ఆ మూడు amending Acts కూడా circulate చేస్తే బాగుంటుంది

మిస్టర్ స్పీకర్ : దీనిలో అన్నీ చెప్పలేదు

శ్రీ కె. వెంకటరావు — 1958 Act లో పాతవన్నీ కలిపి వ్రాశారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు That is not correct Act 33/1958 bare Act మాత్రమె ఇచ్చారు Original Act లో ఈ amendments అన్నీ carry out చేసి ఉండాలి (Interruption) ఆ amending Acts కూడా మాకు కావాలి

శ్రీ పి నరసింగరావు ఇప్పుడు మాకు ఇచ్చిన శాసనంపైన as amended up-to-date అని ఉన్నది The following Act of Parliament received the assent of the President on 19-9-1958" అని అంటే 'this is the latest Act with all those amendmets' అని అర్థం అందులో ఏమి సందేహంలేదు

మీరు యిచ్చిన ruling కూడ చాల సమంజసంగా ఉన్నదనే నేను అభిప్రాయ పడుతున్నాను Act లో యింకొక provision ఉన్నది Section 30 లో "Act not to apply to agricultural land"—For the removal of doubts అని clear గా ఉన్నది ఈ resolution వెళ్లి ఈ saving section పోతుంది ఈ resolution ద్వారా recommend చేసిన తరువాతకూడ మం మనం Article 252 ప్రకారం adopt చేయాల్సి ఉంటుందని నేను అభిప్రాయ పడుతున్నాను ఎందుచేతనంటే— Article 252 (2)లో "Any Act so passed by Parliament may be amended or repealed in like manner but shall not, as respects any State to which it applies, be amended or repealed by an Act of the Legislature of that State" అని ఉన్నది.

మిస్టర్ స్పీకర్ First portion క్రింద వస్తుంది

శ్రీ పి నరసింగరావు First portion క్రిందే మనం recommend చేస్తున్నాం పార్లమెంటువారు adopt చేసినదే అందరి ప్రదేశ్ కుకూడ apply చేసినప్పుడు వాళ్ళు pass చేసిన తరువాత మళ్ళా Article 252 (2) క్రింద మన State Legislature దానిని అంగీకరించవలసి ఉంటుందా ? లేదా ?

మిస్టర్ స్పీకర్ — అక్కరలేదు "But shall not be amended or repealed by an Act of the Legislature of the State" అని ఉన్నది దానిని ముట్టుకొనడానికి మనకేమి అధికారం లేదు "Any Act so passed by parliament may be amended on the lines of Act 33 of 1958" అని ఉన్నది దాని క్రిందకు వస్తుంది.

శ్రీ ఆర్ లక్ష్మీనరసింహాందొర - Act 33 of 1958, (amended Act) భూమికి apply కాదు. Now they are asking us for authori-

sation to extend those amending laws also to lands The Parliament may bring in a new Bill if we give them that authorization Parliament may like to bring another Bill under Art 252 (1) extending the operation of those amending Acts to agricultural lands also అందువెంత adopt చేయాలా Original Act ను pass చేయాలా అని లేదు Amending Laws ఉన్నాయి ఆ amending laws ను apply చేయడానికిగాను, వారు ఇంకొక సవరణను తేవాలిసి ఉంటుంది Because by a specific provision Section 30 of Act No 33 of 1958 the Parliament has specifically excluded its operation to agricultural lands. Now, Parliament wants to extend the operation of those Acts to agricultural lands also It can be done only by another Amending Act What is sought to be done by this resolution is to give authorisation to the Central Parliament to make a law extending the operation of those Acts to agricultural lands also

మిస్టర్ స్పీకర్ – వెంకటేశ్వర్లుగారు raise చేసిన పాయింట్ కు నరసింగరావు గారు చెప్పిన reply, correct అని నమ్ముతున్నాను Estate Duty Act, 1953 has been amended by four Acts Whether the last Act includes all the principles involved in those three Acts is the point దానిలో అన్నీ consider చేసి final గా Act 33 of 1958 ఒక్కటి యిస్తే చాలు

శ్రీ ఆర్. లక్ష్మీనరసింహం దొర·– Act 33 of 1958 చివర ఏమి ఉన్నదో చిత్తగించండి Section 30 లో "the amendments Whatever they are, they don't apply to agricultural lands Only the original Act applies to agricultural lands, the Act of 1953. All the subsequent amending laws are not going to affect agricultural lands. Now they want to make another law by which they want to extend the operation of those amending Acts to agricultural lands also That is how I understand the Act

*Mr Speaker.*– They are only amending Acts,—Acts Nos. 17/1954, 41/54 and 36/1957 వీటిల్లో కొన్ని amendments ఉన్నాయి. అవన్నీ తీసుకొచ్చి Act No 33 లో పెట్టారు. ఆ amendments

అన్నీ మనం ఒప్పుకుంటున్నాం కదా what are the amendments to which we are consenting?

శ్రీ ఆర్ లక్ష్మీనరసింహం దొర – Act No 33 లోనే ఉన్నది There are certain provisions which cover agricultural lands also Aggregation చేయడంలో agricultural land కూడా తీసుకున్నారు. Co-parcenary property– one individual representing his big branch also — descendants, lineal heirs By a specific provision in Sec 30 of Act 33 of 1958, its operation was not extended to agricultural lands Father ఉంటే తరువాత అతని కొడుకులు ఆ విధంగా lineal heirs. ఇలాంటి provisions అన్నీ ఉన్నాయి But by a specific provision in Section 30 of Act 33 of 1958 its operation was not extended to agriculture lands బహుశః ఇప్పుడు అదే చేస్తామంటున్నారు.

మిస్టర్ స్పీకర్ – అది సరే Act No 17 of 1954, Act No 41 of 1959 అవన్నీ పోయినాయా? దీనిలో వచ్చాయా?

శ్రీ ఆర్ లక్ష్మీనరసింహం దొర – అవన్నీ అయిపోయినాయి బహుశః మన agricultural land తో సంబంధంలేదు అందుకే మనకు ఇవ్వలేదు ఆ copy పంపించలేదు Perhaps they do not relate to agricultural lands. 33/58, agricultural land ను cover చేస్తున్నది But there is a saving clause that its operation is limited To property other than agricultural land "అన్నారు Now they want to extend that to agricultural land also

మిస్టర్ స్పీకర్ – ఇక్కడ ఇచ్చిన resolution లో, 'Whereas the Estate Duty Act, 1958 has been amended by Act 17, 41, 33 అని ఉన్న ఇచ్చి చివర "Where as it appears to be desirable four matters should be amended accordingly" అని అనడంలో ఆ four Acts కూడ కలిపి ఉన్నదా లేదా అనేది వెంకటేశ్వర్లు గారి point.

*Sri K. Venkata Rao*: The simple interpretation is that there may be hundred and one amendments with which this Assembly is not concerned. We are only concerned with those amendments carried out in the original Act in so far as they apply to agricultural land That is the

criterion else they need not come before us They may make hundred and one amendments, the State Assembly need not ask for everything Agricultual land ను ఎప్పుడెప్పుడైతే amendments ద్వారా touch చేస్తారో ఆ భాగాలను మాత్రమే adoptation వలన గాని, యితరత్రా గాని apply చేసుకోవాలి మన అంగీకారం లేనిదే వారు దీనిని apply చేసుకునేహక్కు లేదుగనుక

మిస్టర్ స్పీకర్ — అవిసరే ఈ నాలుగు ఆక్టులకు సంబంధించిన సవరణలు చేర్చమని చెబుతున్నారు బాగానేవుంది ఆ నాలుగు ఆక్టుల కాపీలు లేకుండా ఎపి చేయమన్నారు.

శ్రీ కె వెంకటరావు — ఆ విషయాన్ని నేనిప్పుడు మనవి చెయదలచుకున్నాను కావలసినవారు ఆ నాలుగు ఆక్టులను లైబ్రరీకివెళ్లి చదువుకోవచ్చును అవన్నీ మూడు, నాలుగు ఏళ్ల క్రితం జరిగాయి వాటన్నింటిని యిప్పుడు adopt చేయమని అడగడంలేదు We are only asking .

మిస్టర్ స్పీకర్ — మీరు అడుగుతున్నారు.

శ్రీ కె వెంకటరావు — లేదు తమరు దానిని పూర్తిగా చదివండి ఇటువంటి resolution ఒకటి యిదివరకు కర్నూలులో వుండగా ఆంధ్ర ప్రభుత్వం pass చెసినది అదేవిధముగా కేంద్రముకూడా అటువంటి resolution ఒకటి pass చేసినది

మిస్టర్ స్పీకర్ — ఇప్పటికీ నాకేమీ అర్థంకాలేదు ఈ నాలుగు ఆక్టులకు amendments చేయమన్నట్లు మీ resolution వలన అర్థమవుతుంది ఆక్టుల యొక్క కాపీలు లైబ్రరీలో వుంటేనేమి బజారులోని షాపులో వుంటేనేమి-అదివేరే విషయం దీనికి సంబంధించిన amendments ను ఒప్పుకోమనేదీ, లేనిదే మంత్రిగారు clear చేయాలి

*Sri K Venkata Rao* In so far as they apply to agricultural land, we are asking .

మిస్టర్ స్పీకర్ — ఒక ఆక్టు తరువాత మరొక ఆక్టుకు సవరణలు చేసుకుంటున్నప్పుడు ఆ ఆక్టులన్నింటియొక్క కాపీలు సభ్యులముందు వుంచాలి

*Sri R Lakshminarasimham Dora* Government have not cultivated the habit of supplying the Acts

*Sri K Venkata Rao* Sir, I seek the permission of the House to withdraw the resolution.

The resolution was, by leave of the House, withdrawn.

# GOVERNMENT BILL

*The Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) (Andhra Pradesh Amendment) Bill, 1959*

శ్రీ ఎన్. సంజీవరెడ్డి — అధ్యక్ష మహాశయా నిన్ననే దీనిని గురించి మనవి చేసినాను బిల్లు ప్రవేశపెట్టడానికి అవకాశమివ్వవలసినదిగా వెంకటకృష్ణగారు [illegible] తీసుకొనవలసి వచ్చింది

ఎక్స్‌ప్రెస్‌ సర్వీసులకు సంబంధించి ఆంధ్ర ప్రాంతంలో యూనిఫారమ్ చేయుట వలన రెవెన్యూ తగ్గిపోతున్నది. ఆ తగ్గిపోయిన ఆదాయాన్ని ప్రభుత్వమే తీసుకొనవలయుననే వుద్దేశంతో యీ సవరణ తీసుకొనిరావడం జరుగుతున్నది.

ఈ విధంగా యూనిఫారమ్ చేయవలెనని [illegible] అభిప్రాయం [illegible] నాయకులు శ్రీ [illegible] గారు [illegible] అభిప్రాయాన్ని అనుకూలంగా తెలిపినారు యూనిఫారం చేయుట చాల అవసరము ఇప్పుడే చాల [illegible] అని అనుకొని. [illegible] అంతా ఏకగ్రీవంగా ఆమోదించవలసినదిగా కోరుతున్నాను

శ్రీ ఎన్. జగన్నాథం (నరసన్నపేట) — On a point of information, Sir బిల్లులోని Statement of objects and reasons లో యీ విధముగా తెలిపినారు

"The Government have decided to raise the maximum fare fixed under the Motor Vehicles Act, 1939 (Central Act IV of 1939), inclusive of the tax leviable under the said Madras Act, in respect of ordinary stage carriages which may be collected from the passengers by the operators thereof "

ఇందులో 7½ నయా పైసలనుండి 10 నయా పైసలు చేయబోతున్నారు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి పది నయా పైసలు కాదు 5 నయా పైసలు చేశారు.

శ్రీ ఎన్. జగన్నాథం అప్పుడు ఐదునయాపైసలు చేయబోతున్నారు అయితే ఇప్పుడు 7½ నయా పైసలను 10 నయా పైసలకు పెంచినందువల్ల ప్రయాణీకుడు అదనంగా 2½ నయా పైసలు చెల్లించవలసి వస్తున్నాడు తరువాత యీ క్రొత్త బిల్లులోని రెండవ క్లాజులో 'at the rate of twenty naya paise in the rupee' గా increase చేయబోతున్నారు. అంటే general tax 7½ నుండి 10 నయా పైసలకు పెంచినందువలన ఏర్పడిన 2½ నయా పైసలు, రెండవ క్లాజులో

పెంచిన tax ఈ రెంటిని ప్రయాణీకుడు చెల్లించవలసి వస్తుందనుకుంటాను ఈ విషయాన్ని clarify చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ ఎన్ సంజీవరెడ్డి: మొదట నాకూ ఈ విషయం అర్థంకాలేదు తర్వాత calculate చేసిచూస్తే సరిపోయింది

శ్రీ ఎస్. జగన్నాథం మైలుకు ఏడున్నర పైసలు అనేదానిని పదిపైసలు చేస్తే అది పాసింజరు చెల్లించవలసి వస్తున్నది. అదిగాకుండ కొత్త బిల్లు ప్రకారం రూపాయికి ఐదు నయా పైసలు పాసింజరు అదనంగా చెల్లించవలసి వస్తున్నది దానిని 20 నయా పైసలు చేస్తున్నారు 1952 వ సంవత్సరంలో పాసింజర్ల పైన టాక్సు వేయాలని ఒక బిల్లుతెచ్చి పాస్ చేశారు దాని ప్రకారం 5 నయా పైసలు చెల్లిస్తున్నారు దానిని ఈనాడు 20 నయా పైసలు చేస్తున్నారు, మైలుకు రెండున్నర పైసలు అదనంగా చెల్లించడమే గాకుండ అదనపువన్ను పదిహేను నయాపైసలు మొత్తం రెండు కలిపి 20 పైసలు చెల్లించవలసి వుంటుందనుకుంటాను

శ్రీ ఎన్ సంజీవరెడ్డి అది పొరబాటు మద్రాసు ఆక్టు ప్రకారం వేసినది 5 నయా పైసలు అదే రేటు ప్రకారం అదనంగా వస్తున్న ఒకటిన్నర పైసలు ఇప్పుడు చెల్లించవలసి వుంటుంది అంతేగాని ఇప్పుడు అదనంగా వేసినదేమిలేదు మద్రాసులోవున్న రేటు ప్రకారం 5 నయా పైసలు చెల్లిస్తున్నారు మనం రేట్లను యూనిఫారం చేస్తున్నందువల్ల ఒకటిన్నర నయా పైసలు ఎక్కువ వస్తున్నది. ఆ ఎక్కువ వచ్చే ఆదాయాన్ని బస్సు ఓనర్సుకు వదలకుండా ప్రభుత్వానికి ఇవ్వమని చెబుతున్నాము, అంతేగాని, అదనంగా టాక్సు ఏమీకూడా వేయడంలేదు.

శ్రీ ఎస్ జగన్నాథం అంటే, పాసింజర్సునుంచి 15 నయా పైసలు వసూలు చేయాలన్నమాటేగదా.

శ్రీ ఎన్ సంజీవరెడ్డి మనం ఈబిల్లును యూనిఫారం చేయడంవల్ల ఆ ప్రాంతంలో రేట్లు పెరిగినవి, ఇక్కడ తగ్గినవి కదా,

శ్రీ ఎస్ జగన్నాథం: మైలుకు ఏడున్నర పైసలు అనేదానిని పదిపైసలు చేస్తున్నప్పుడు రెండున్నర పైసలు ఎక్కువగా వసూలు చేస్తున్నారు అంటే మొత్తం పాసింజరు దగ్గరనుంచి మైలుకు 15 నయా పైసలు వసూలు చేస్తారు.

శ్రీ ఎన్ సంజీవరెడ్డి: యూనిఫారం రేట్లు చేయడం నోటిఫికేషన్ద్వారా ఒకటిన్నర పైసలు ఎక్కువ చేయడం ఇప్పటికే పూర్తి అయిపోయింది. ఇప్పుడు మనం ఈ పనిచేయకపోతే ఎక్కువచేయడంవల్ల వచ్చేఫలితం బస్సువారే పొందుతారు. ఒకటిన్నర పైసలు అదనంగా వసూలుచేసే అధికారం బస్సువారికి ఇప్పటికే

ఇవ్వబడినది ఆ వసూలుచేసిన సొమ్మును ప్రభుత్వానికి ఇవ్వమని చెబుతున్నాము వచ్చేలాభం ఆ ఇండివిడ్యుయల్‌కి పోనీయకూడదు

శ్రీ ఎస్ జగన్నాథం ఇంకా నాకు ఈ పొజిషన్ క్లియర్ కాలేదు

మిస్టర్ స్పీకర్ పోనీలెండి ఇప్పుడు ఇకనేనేమి చేయలేను

శ్రీ జి ఎల్లమందారెడ్డి క్లారిఫికేషన్ కావాలి

మిస్టర్ స్పీకర్ ఇప్పుడు ఇక క్లారిఫికేషన్ లేదు మాట్లాడితే మాట్లాడండి

శ్రీ జి ఎల్లమందారెడ్డి:— మోటారు ఓనరు 5 నయాపైసల టాక్సు చెల్లించాలి ఆ 5 నయాపైసలుకూడ పాసింజర్సు నుంచి బస్సువారు వసూలు చేసే ఛార్జీలోనే ఇదివరకు ఉండేది ఏడున్నర నయాపైసలకు పెంచడంవల్ల ఐదు రెండున్నర పైసలు కలిపితే వచ్చే ఏడున్నర పైసలు అయినవి అబ్లిగేటరీగా తమ వసూలుచేసే ఛార్జీనుంచి రూపాయిలో 5 పైసలు ప్రభుత్వానికి చెల్లించాలి కాబట్టి ఇప్పుడు రెండున్నర నయాపైసల పెంచితేనే సరిపోతుందని నా అభిప్రాయం అంటే బస్సుఓనరు రూపాయిలో ఏడున్నర నయాపైసలు ప్రభుత్వానికి చెల్లించవలసివుంటుంది కాని ఇందులో బస్సు ఓనరే పాసింజర్సు దగ్గర ఏడున్నర నయాపైసలు వసూలుచేయాలని వున్నది అబ్లిగేటరీగా రూపాయిలో 5 నయాపైసలు ప్రభుత్వానికి చెల్లించాలని ఇందులో ఇమిడివున్నది ప్రభుత్వానికి ఇదివరకు 5 నయాపైసలు వస్తున్నవి. కాని ఇప్పుడు ప్రభుత్వం ఏడున్నర నయాపైసలు వసూలు చేస్తున్నది కాబట్టి రెండున్నర నయాపైసలు మాత్రం పెంచితే సరిపోతుంది ఈ విషయం ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.

*శ్రీ పి రాజగోపాలనాయుడు (తవనంపల్లి) - అధ్యక్షా, యూనిఫార్మిటీపేరుతో ఆంధ్రలోవుండే బస్సు రేట్లను పెంచుతున్నారు ఇందులో రెండు విషయాలు ముఖ్యమంత్రిగారు గమనించాలని కోరుతున్నాను. రాజగోపాలాచారిగారు ముఖ్యమంత్రిగావున్న సమయంలో బస్సు ఓనర్సుపైన ఒక పైస సర్చార్జి వేశారు దానివల్ల సుమారు 60 లక్షల రూపాయల ఆదాయం అదనంగా ప్రభుత్వానికి వచ్చింది ఆంధ్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత పాసింజర్సు మీదనే—రేట్లు పెంచి—ఓనర్సుమీద అదనపుపన్ను వేశారు ఈ రేట్లు చాలా హెచ్చుగా ఉంటున్నాయని ప్రయాణీకులు అనుకొంటున్నారు తెలంగాణ, ఆంధ్రలో వేరువేరు ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. తెలంగాణాలో రోడ్ ట్రాన్స్‌పోర్టు ప్రభుత్వం చేతిలో వున్నది. ప్రయాణీకులకు కావలసిన సౌకర్యాలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వున్నది ఈనాడుకూడ ఆంధ్ర ప్రాంతంలో 99 పర్సెంట్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేటు ఓనర్సు

చేతిలో వున్నది. కాబట్టి ప్రయాణీకులకు ఏలాంటి సౌకర్యాలు కల్పించబడుటలేదు. సాధారణంగా, బస్సు స్టాండు మున్నగువాట్లి సౌకర్యాలు లేకపోవడంవల్ల ప్రయాణీకులు చాల ఇబ్బంది పడుచున్నారు. ప్రయాణీకులకు సౌకర్యాలు కల్పించకుండానే, ప్రభుత్వం చేతిలో తగినన్ని బస్సులు లేనప్పుడు ఛార్జీలు పెంచితే తప్పనిసరిగా పెద్ద ఆందోళన వస్తుంది. ఈ అదనపు భారాన్ని బస్సు ఓనర్సుమీద వేస్తే బాగుంటుంది. ఈనాడు ప్రయివేటు యజమానులకు చాల లాభాలు వస్తున్నాయి. ట్రాన్సుపోర్టును మన ప్రభుత్వం పూర్తిగా నేషనలైజ్ చేయకపోగా అదనపు ఛార్జీలు వసూలు చేయడం మంచిదికాదు. బస్సు ఓనర్సుపై సర్చార్జి వేసినట్లయితే ప్రజలమీద భారం తగ్గుతుంది. కాబట్టి యీ విషయాన్ని ముఖ్యమంత్రిగారు జాగ్రత్తగా పరిశీలించాలని కోరుతున్నాను. దీనికి వ్యతిరేకంగా ఒక వాదన వినబడుతున్నది. ప్రపంచంలో ఎక్కడా కూడా లేనంత పన్నులభారాన్ని ఇదివరకే బస్సు ఓనర్సు భరిస్తున్నారని ఒక వాదన లేవదీస్తున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనంత ఘోరమైన పన్ను యీనాడు మన దేశంలో వున్నది. కాబట్టి, ఇతరదేశాలతో మనం పోల్చి చూసుకోవలసిన అవసరం లేదు. ప్రపంచంలోని ఇతరదేశాలలో డ్రైవర్లకు, కండక్టర్లకు ఇస్తున్న జీతాలు గాని ప్రయాణీకులకు కల్పిస్తున్న సౌకర్యాలుగాని దృష్టిలో పెట్టుకొని లెక్కలు వేసినట్లయితే వారికి వచ్చేలాభాలు చాల తక్కువ. కాని ఇక్కడ డ్రైవరులకు, కండక్టరులకు ఇస్తున్న జీతాలు తక్కువ, ప్రయాణీకులకు ఇస్తున్న సౌకర్యాలు తక్కువ వస్తున్న లాభం మాత్రం ఎక్కువగా వున్నది. అందువల్లనే యీనాడు బస్సులను జాతీయం చేయాలనే ఆలోచన ఎక్కువగా వున్నది. సర్చార్జివేసి బస్ ఓనర్సునుంచి అదనంగా కొంత వసూలు చేసినట్లయితే ఆంధ్రలో రేట్సు పెంచవలసిన అవసరం ఉండదు. పాసింజర్సుకు సౌకర్యాలు కల్పించే విషయం శ్రద్ధగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బస్సు ఓనర్సుపై సర్చార్జి వేయాలనే సూచనను తప్పనిసరిగా గమనించాలని కోరుతున్నాను.

శ్రీ కె. ఓబులరెడ్డి (మార్కాపూర్):— అధ్యక్షా, ఈ బిల్లును సాంతముగ శ్రద్ధతో పరిశీలించలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. వారు నిజంగా కొంచెము శ్రద్ధవహించి పరిశీలించియున్నట్లయితే ఈ బిల్లుద్వారా ప్రజలకు దాపరించే నష్టములు కష్టములు వారి మనస్సుకు వచ్చియుండేవి. తెలంగాణా, ఆంధ్రలలో ఉన్న చార్జీల integration అవసరము గనుక ఇక్కడ తెలంగాణావారికి రెండు పైసలు తగ్గించి, అక్కడ ఆంధ్రలో వాళ్లకు రెండు పైసలు హెచ్చించామని చెప్పారు. Integration జరిపేది ప్రజలకు మేలు, సౌకర్యాలు సమకూడే దానికిగాని, తెలంగాణా వంక పెట్టి ఆంధ్ర ప్రజలను నష్టపరచడానికి, ఆంధ్రవంక పెట్టి తెలంగాణా ప్రజలను నష్టపరిచేదానికి కాదు. మన మిత్రులు రాజగోపాలనాయుడుగారు చెప్పినట్లు బస్సులవల్ల

విపరీతమైన లాభములు సంపాదించుకుంటున్నారని చెప్పారు ఇదిగాక తెలంగాణాను, ఆంధ్రను పోటీపెట్టి ఈ రెంటిని సమానము చేస్తున్నాముగదా అని 2½ పైసలు హెచ్చిస్తున్నారు. అయితే తెలంగాణాలో బస్సుల వల్ల ప్రయాణీకులకు కలుగుతున్న సౌకర్యాలు యీనాడు ఆంధ్రలో ప్రయాణీకులకు కలుగవు అనే సంగతి మనకు తెలుసు కావలెను. ఏమిటంటే, ఇక్కడ ప్రభుత్వంయొక్క బస్సులు నడుస్తున్నవి, అక్కడ ఆంధ్రలో యింకను బస్సులు private bus owners స్వాధీనములోనే ఉన్నవి అందువల్ల ఆంధ్రలో సౌకర్యాలు తక్కువగా ఉన్నవి మరొక విషయము ప్రభుత్వం గమనించవలసియున్నది ఏ పంథ మీద ఏది జరిగినప్పటికినీ ప్రభుత్వముయొక్క ఆదాయము దిన దినమునకు హెచ్చుతూ ఉంటె ప్రభుత్వంయొక్క ఖర్చుకూడ హెచ్చుతూ పోతున్నట్లున్నది ఈ ఖర్చు ఏవిధముగ సరిపెట్టుకోవాలనే ఆలోచనతో ఆదాయము పెంచుకోవాలని ఉద్దేశించి వారు పన్నులు పెంచుతూ ఉంటారు ఎప్పుడు పన్నులు వేయదలచినను భూమిమీద రైతుమీద వేస్తే, వారికి కష్టముగ ఉంటుందని యిలాంటివారులు అన్నీ వెదకి ఆదాయము హెచ్చించటానికి మార్గము అన్వేషించడము అనేది యదార్థము. అయితే ఆదాయము కావాలని అన్నప్పుడు యీ పంథ పెట్టి passengers fares ను హెచ్చించేదానికంటె, ఇప్పుడు ఆంధ్రలో ఎంత రేటు ఉన్నదో అంతవరకు తెలంగాణాలో కూడా తగ్గించి, ఎక్కువ ఏదో బును bus owners పైన వేసి రాబట్టినట్లయితే ప్రభుత్వము చాలా మటుకు న్యాయము చేసినట్లుగా ఉంటుంది Guntur నుంచి Nagarjunasagar వరకు బస్సులు నడుస్తున్నవి ఉదాహరణకు ఒక Lay-land bus ను ఎవరైనా 10 వేల రూపాయలను సంపాదించుకో గలుగుతున్నారు అది ఆ రూటులో నడిపించేటట్లయితే నెలకు ఆరువేల రూపాయలు తెస్తుంది అన్ని ఖర్చులు పోను కొంతకు నాలుగువేల రూపాయలు నికరాదాయము ఉంటుంది. అయితే 30 మందికంటె హెచ్చుగా సీట్లుఉంటే దీన్నిబట్టి సంవత్సరమునకు ప్రభుత్వానికి tax రూపేణా ఎంత చెల్లిస్తూ ఉంటారంటే 12 వందల రూపాయల్ను మాత్రమే చెల్లిస్తున్నారు. ఆరు వేల రూపాయలు వస్తున్నప్పుడు, అందులోనుంచి సుమారు రెండు వేలు ఖర్చులక్రింద తీసివేసినను, లాభము సుమారు నాలుగువేల రూపాయలకు తక్కువ ఉండదు. ఇంత ఎక్కువ ఆదాయము వచ్చేవారిని విడిచిపెట్టి, ప్రజలపైన ఈ tax వేయడము సమంజసముగ కన్పించదు. ఈ పన్ను ప్రజలపైన వేసేదానికంటే bus operators, అధిక లాభములు సంపాదించుకుంటున్న వారుగనుక వారిపైన వేయడమే ఉచితముగను, న్యాయముగను ఉంటుంది. అయితే bus operators పైన యీ బరువు మోపటానికి ప్రభుత్వం ఎందువల్ల వెనుకాడుతున్నది అనేది కొంచెం ఆలోచనాశక్తి గలవారు, ఎవరికైనా బోధపడగలదు

ప్రభుత్వం యీ బిల్లును ప్రవేశపెట్టారు దీనిని ఎట్లాగైనా నెగ్గించుకుని ప్యాసువేయించు కుంటారు దీనికి వ్యతిరేకముగ ఏ సభ్యుడైనను సలహా చెప్పిన ప్రభుత్వము వినబోయేది లేదని తెలుసు అందులో opposition party లోని వారు సలహాయిస్తే, అసలే చూడరని కూడ తెలుసును అధ్యక్షా: కాబట్టి యీ బిల్లు ఎట్లాగైనా ప్యాసుఅవుతుంది గనుక ఒక్క సూచన మాత్రము చేస్తూన్నాను ఇందులో ఒక నయాపైసా హెచ్చించినట్లయితే సుమారు అరవై లక్షలు ఆదాయము వస్తుంది ఈ ఆదాయముకూడ ఒక్క ఆంధ్రప్రాంతము లోనే వస్తుంది 2½ నయాపైసలు హెచించినట్లయితే 120 లక్షలు ప్రభుత్వానికి ప్రజలనుంచి వస్తుంది అయితే దీనికి ప్రత్యామ్నాయముగ bus operators పైన యీ పన్ను వేయడములేదు Bus operators అధికలాభములు సంపాదించుకుం టున్నారు గనుక వారిమీద వేస్తేనేమంచిది గుంటూరునుంచి నాగార్జున సాగర్ వరకు బస్సును నడిపించేటట్లయితే నెలకు నాలుగు వేల రూపాయలు ఆదాయము ఖచ్చిత ముగ వస్తుంది అందువల్ల అలాంటివారిని విడిచిపెట్టి ప్రభుత్వము పక్షపాతబుద్ధి చూపించుచున్నది అనే చెడ్డపేరు రాకుండా చూచుకోవాలి. ప్రభుత్వము పన్నులు ఏవిధముగ సేకరించుచున్నారో, అదేవిధముగ ప్రజలయొక్క కష్టనిష్ఠూరములను దృష్టిలో పెట్టుకుని ముందు, ఈ bus operators వారి యొక్క లాభములకు, ఆదాయములకు అనుగుణముగా, వారిపైన tax విధించితే ఉచితముగ ఉంటుందని తోచుచున్నది కాబట్టి ఈ సూచనకు తగినట్లు ప్రభుత్వము యొక్క దృష్టి ఉండాలని మీద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తూ, సెలవుతీసు కుంటున్నాము

*శ్రీ ఎన్ వెంకయ్య (అద్దంకి) — అధ్యక్షా, రాగారాగా ప్రజలు మోయ వలసిన భారములలో ఇది ఒకటి యేమోననిపిస్తున్నది ప్రజలకు వచ్చే ఆదాయము పరిశీలించగా వారి యొక్క జీవన పరిస్థితులు చూచుకున్నప్పుడు రాగారాగా వారికి అనేకవిధములైన ఖర్చులు, అలవాట్లు పెరుగుతున్నవి కాని, ఆదాయము మాత్రము పెరగడములేదు అలాంటి సందర్భములో యింకను వారు మోయలేనటువంటియీ tax రూపేణా యీ భారమును వారిపైన వేయడమనేది విపరీతముగ ఉన్నది. తెలంగాణా, ఆంధ్ర అనే ఇరు ప్రాంతములలోను యీనాడు ఉన్న బస్సు చార్జీలలో తేడాలు ఉన్నవి. అవి సమన్వయము చేయాలనే ఉద్దేశ్యముతో ప్రభుత్వం యీ బిల్లును ప్రవేశపెట్టుతున్నది. ఇంతటి హెచ్చుటాక్సుకు పెంచేదానికంటే, కనీసము ఇదివరకు ఉన్నదానికి యింకొక అరపైసా చేర్చి, దీనిని నాలుగుపైసలుగ చేయడము మంచిదని నా అభిప్రాయము. కాని ప్రభుత్వము తన ఆదాయమును పెంచవలెనని ఉద్దేశించినట్లైతే bus operators ఎందరెందరో ఎన్నోవిధములుగ బస్సులు

డపడముద్వారా అధికముగ ఆదాయము సంపాదించుకుంటున్నారు వారి ఆదాయము రాకపోతే ఇంతింత ఖరీదుపెట్టి వేలకువేలు పెట్టుబడితో వారు బస్సులు ఏవిధముగ నడుపగలుగుతున్నారు అనేది ప్రభుత్వము గమనించాలి ఇది వాస్తవముగ ఆలోచించ తగ్గవిషయము వారు బస్సులను నడపడముద్వారా విశేషమైన లాభము సంపాదించుకుంటున్నారు. కనుక, వారిపైననే యీ tax విధించి ప్రభుత్వము తమ ఆదాయమును అభివృద్ధి చేసుకోవచ్చు కాని యీ tax రూపేణా యిదివరకే భారము మోయలేకుండా ఉన్నటువంటి ప్రజలమీద యింకా భారమును మోపించేట్లైతే, అది చాలకష్టముగా ఉంటుంది ప్రభుత్వము ఆశించిన విధముగా యీ tax ప్రజలమీదవేసి ఆదాయమును పెంచెదామని అనుకోవడము చాల పొరబాటు రైల్వేచార్జీలు పెంచగానే బస్సులలో చార్జీలు తక్కువగా ఉన్నవని బస్‌లలో ప్రయాణము చేస్తున్నారు బస్సులలో ఛార్జీలు జాస్తిచేస్తే తిరిగి రైళ్ళకు వెళ్ళడము జరుగుతుంది అందువల్ల బస్సుచార్జీలు పెంచినంతమాత్రాన బస్సులద్వారా అధికాదాయము రాగలదని ఆశించడము పొరబాటు ఈ విషయములో ప్రయాణీకుల ఘోషేకాక ప్రభుత్వం గుర్తించవలసి ఉంటుంది తెలంగాణా ప్రజలు యీ భారము మోయలేకుండా ఉన్నారని, వారికి ఆ భారమును తగ్గించి, దానిని తెచ్చి ఆంధ్ర ప్రజలమీద వేయడమువల్ల ఆ లోటు పూడ్చుకుందాము ఆదాయము పెరుగుతుందనుకోవడము పొరబాటు గ్రామీణ ప్రజలు మారు మూలలనుంచి వచ్చి బస్సులకొరకు stand లో కాచుకొని ఉంటున్నారు ఈ రోజులలో అసలు బస్సులలో ప్రయాణము చేయడమే దుర్లభమనుకునే పరిస్థితులు ప్రయాణీకులలోను, ప్రజలలోను కలిగించకూడదు ప్రభుత్వము చేసే వ్యయములో దుబార ఏమీలేదు అంతా సక్రమముగ ఖర్చు పెడ్తున్నాము ఆదాయము ఖర్చులకు సరిపోవడము లేదు అందువల్ల యీ పన్ను ప్రజలమీద వేస్తున్నాము ఇతర ఘనకార్యము చేస్తున్నామని అనుకుంటే ప్రభుత్వము చేసే ఖర్చులలో దుబారా లేదంటారా? దుబారా ఎన్నోవిధములుగ జరుగుతున్నదని మేము ప్రభుత్వానికి మొదటినుంచి హెచ్చరిక చేస్తున్నాము దానిని అరికట్టడానికి ఏమైనా ప్రయత్నములు చేశారా? దుబారా లేకుండా ప్రభుత్వం సక్రమముగా ఖర్చు చేస్తున్నది. ఆదాయము చాలడము లేదని అంటే, అప్పుడు పన్ను వేయవచ్చు. దుబారా జరుగుచున్నదని నేను నిరూపించగలను అందువల్ల ప్రభుత్వము ఖర్చుల్లో దుబార లేకుండా, ఖర్చులను తగ్గించుకొని తమ ఆదాయమును సక్రమముగ వినియోగిస్తూ, ప్రజల అభివృద్ధికి కృషిచేయవలసినది పోను, అది అంతా మానివేసి యింకా ఏవేవో కొన్ని కార్యములు సంకల్పించుకొని, అధికాదాయము రావాలని యీ మోయలేని పన్నును ప్రజలమీదవేసి రుద్దడము సబబుగా లేదు

ఆదాయము పెంచుకోవాలంటే మార్గములు ఎన్నో ఉన్నవి బస్సు యజమానులు ఎంతో లాభములు సంపాదించుకుంటున్నారు ఈ భారమును వారిమీద వేస్తే, వారు మోయగల సమర్థులు ప్రభుత్వముయొక్క అధ్వర్యాన తెలంగాణాలో అంతటను బస్సులు నడుపుతున్నప్పుడు ఆదాయము రావడము లేదు. అంటే ఆలోటు ఎక్కడ ఉన్నదో పరిశీలించడము అవసరము ఆంధ్రలో ప్రైవేటు బస్సు యజమానులు, ఒకటి, రెండు బస్సులు పెట్టుకునికూడ ఎంతో లాభములు పొందుతున్నారు అటువంటిది తెలంగాణాలో యిన్ని బస్సులు ప్రభుత్వము నడుపుతున్నప్పటికిని ఆదాయము రావేమంటే, అందులో ఎక్కడో లోటు ఉన్నదని గ్రహించాలి ఆదాయముయొక్క percentage తెలంగాణాలోకంటే ఆంధ్రలో ఎక్కువగ ఉంటుందన్నమాట తెలిసిన విషయమే కాని దువారా ఎక్కడైతే ఉన్నదో, లోట్లు ఎక్కడ ఉన్నవో అవి అన్నీ ముందు సరిదిద్దుకుని ఆదాయము సక్రమముగ చేకూరేటట్లు ప్రయత్నించాలి ఏదైనా బస్సు యజమానులమీద యీ భారమును వేయడము సమంజసము ప్రజలమీద వేయడము న్యాయముకాదు ఈ విధముగ పన్నులువేసి ఆదాయము పెంచేదానికంటే ఈ రూట్లకు వేలంపాట ఎందువల్ల పెట్టకూడదు? అధికముగ పాడుకోగల శక్తిగలవారు పాడుకుని నడుపుకుంటారు ప్రభుత్వానికి లాభము వేలంపాట మూలంగా సంపాదించవచ్చునుగదా! ప్రభుత్వము యీ విషయముకూడ ఆలోచిస్తారని నమ్ముతున్నాను అంతేకాని మోయలేనటువంటి పన్నులభారమును ప్రజలపైన వేయడము న్యాయముకాదు ఇప్పుడు propose చేయబడిన అయిదు నయాపైసలకు పెంచాల్సినేది, కనీసము నాలుగు పైసలకైనను తగ్గించడం మంచిదిగనుక, దీనికి తగిన సవరణ యీ బిల్లులో తీసుకునిరావలసిందిగా కోరుతున్నాను

**Sri Vasudeo Krishnaaji Naik (Sultanbazar):* Mr Speaker, Sir, I support the bill There was a conference at Delhi last year or year before last when it was felt that there should be uniformity all over the country and that uniformity should be an average of 5 naya paise. During the discussion on the budget last year, speeches were made that the charges are very high and that they should be reduced and that when nationalisation is being introduced, there should be uniformity. I remember Sir, a wishful assurance was given very soon, while in other matters uniformity is being maintained, Government will also try to bring about uniformity to this end also I could not understand when people opposing this bill on the ground that without providing facilities the

Government is trying to increase the rates in Andhra and reduce the rates in Telangana If I could take you to the history of nationalisation, national sation in Hyderabad State was not done for earning profits. The profits that accrued were not given to anybody as dividends but were utilised for improving the roads and for development of roads but not for improving the resources of the Government. Similarly, the present Government is wedded to a policy of nationalisation Yesterday, when some of my friends were speaking, they were saying and charging the Government as to why a comprehensive bill was not brought forward for the entire State and why a Bill only for the Krishna District was brought forward Private operators have to be displaced either to-day or tomorrow, this year or next year By that time, the R T Corporation will have to plan out some schemes and before the schemes are put into operation, the Government should have some fund and unless the roads are improved and adequate measures are taken to that end, we cannot come to the stage of nationalisation as quickly as we anticipate I feel that this 1½ naye paise or 2 nayepaise increased is only to improve the roads Therefore, I feel that what little increase has been made is genuine and what little decrease is made to bring in parity between both the regions of Andhra and Telangana is really worth noting I feel that this extra money that the operators are required to collect and pay to the Government does not very much tax the public It may tax to-day but to-day or tomorrow, if not this year or next year, you will get all facilities that are being provided for passengers in Telangana By facilities, I mean improving the bus-stands and all such things By this increase the Government can purchase some heavy machinery, tools and plant that may be required For doing so, the Government visualise that there should be some sort of fund to meet the expenditure I feel that with this increase, the Government will provide a fund for providing facilities, for improving the roads and for purchase of machinery I feel hon members will support the Bill that is placed before us.

శ్రీ యం సత్యనారాయణరాజు (చిప్పరుపల్లి-జనరల్):- అధ్యక్షా! ఈ బిల్లు కొంచెం సందిగ్ధంగా వున్నది. మంచి clarify చేసుకుంటూ తమతో

ఇందులో from 5 naya paise to 20 naya paise అని ఒకటి వున్నది అది 5 నయాపైసలు ఎట్లా ఔతుందో మాకు clarify కావలసిన అవసరముంది ఆ ప్రకారం ప్రస్తుతము 7 1/2 పాతపైసలు వున్నది This is equal to 4 naya paise దానిని ఇప్పుడు 5 నయాపైసలు చేస్తామని ముఖ్యమంత్రిగారు clarify చేస్తూ చెప్పారు తెలంగాణా ప్రాంతములో మైలుకు 6 నయాపైసలున్నది అది 5 నయాపైసలు ఎటుల equal ఔతుందో ఇందులో mention చేయలేదు Madras Motor Vehicles Taxation Act కు యీ Amendment వర్తిస్తుంది కాని హైదరాబాదు Act ను గురించి ఇందులో mention చేయలేదు ఆ విషయంలో 6 నయాపైసల నుంచి 5 నయాపైసలు ఎటుల ఔతుందో ఆ సంగతి కూడా ముఖ్యమంత్రిగారు clarify చేయవలసి వుంటుంది హైదరాబాదు Act ను ఆంధ్ర Act ను యీ రెంటిని సమన్వయము చేసే ఉద్దేశంతో ఆంధ్రలో రేట్లు పెంచుతున్నారు, 4 నుంచి 5 నయాపైసల వరకు పెరుగుతుంది 4 నయాపైసలే జాస్తి అని అనుకుంటున్నాము మేము జిల్లా headquarters శ్రీకాకుళంకు వెళ్ళి తిరిగిరావాలంటే 10 రూపాయలకు తక్కువ ఖర్చుకాదు ఇక average మనుష్యులు పడే కష్టాలు చెప్పనక్కరే లేదు దీనివలన ఎక్కువ వచ్చే డబ్బు ఆపరేటర్లకు పోదు ప్రభుత్వమే తీసికొని ప్రజలకు ఖర్చుపెట్టుతుందని ముఖ్యమంత్రిగారన్నారు ఆపరేటర్లకు ఎలాగు profits వెళ్లుచున్నవో ముఖ్యమంత్రిగారికే తెలుసును, రేట్లు అధికంచేసిన దానికి తగ్గట్టుగా passengers కు comforts లేవు. Bus ticket కొనాలంటే bus-conductor ఎక్కడ వుంటారో తెలియదు 10 మైళ్ళ లోపు ప్రయాణికులకు టిక్కెట్లు యివ్వడమే లేదు 20-30 మైళ్ళపైబడిన వాండ్లకు యివ్వడము మిగిలిన వాండ్లకు seats అన్నీ book అయిపోయినవని చెప్పిన సందర్భాలు కూడా వున్నవి ఈ విషయమై ఎవరికి report చేసినా ఏమీ లాభములేకుండా వున్నది బస్సు ప్రొప్రైటర్ల మీద అజ్మాయిషి కూడా లేదు తర్వాత బస్సుస్టాండులలో railway booking office ల మాదిరి వుంటే పాసెంజర్లు అక్కడకు వెళ్ళి టిక్కెట్టు తీసికొనడానికి వీలువుంటుంది ఎక్కువ డబ్బు ఇచ్చుకొనినా, దానికి తగ్గట్టు వారికి సదుపాయాలు లేవు ఇంకొకటేమిటంటే 37 naya paise ల నుంచి 1 రూ 48 నయాపైసలు చేస్తున్నారు అంటే దానికి నాలుగురెట్లు ఎక్కువ ఔతుందన్న మాట ఇప్పటికే కష్టంగా వున్నపుడు దానికి 4 రెట్లు పెంచడము చాలా అసందర్భంగా వుంటుంది కాబట్టి గవర్నమెంటుకు డబ్బు కావాలని చెప్పి ప్రజలమీద భారము వేయడము అంత మంచిదికాదు న్యాయము కాదు. ఆంధ్రలోని రేట్ల

మాదిరిగనే తెలంగాణాలో కూడా వర్తింపజేస్తే బాగుంటుందని మనవి చేస్తూ విరమిస్తున్నాను.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (అధ్యక్షా): ఈ బిల్లులో ఏదో operators మీద tax పెట్టినాము అదనంగా passengers నుంచి వసూలు చేసే మొత్తము operators పొందకుండా ప్రభుత్వానికి రావడానికే ఉద్దేశించబడినదని ముఖ్యమంత్రిగారు తెలియజేశారు. అదనంగా passengers మీద tax పడకుండా operators కు వచ్చే లాభాలనుంచే తీసుకొనే విషయమైతే దానిని ఆలోచించడానికి బాగుగనే వుండేది. కాని ఈ బిల్లు ఉద్దేశము అది కాదు. మంత్రిగారు తెలియజేసినట్లు ఇదివరకో గజెట్ నోటిఫికేషన్ ద్వారా ఆంధ్ర ప్రాంతములో 7 1/2 పైసలనుంచి 9 పైసలకు రేటు పెంచడానికి అదే proportion లో freightage పెంచడానికి ప్రభుత్వము ఉత్తర్వులు జారీ చేసింది. దానిని public opinion కు వదిలినారు. Public opinion ఎక్కడయినా favourable గా వచ్చిందని ముఖ్యమంత్రిగారు చెప్పడానికి అవకాశములేదని ఖచ్చితంగా చెప్పగలను. ఏ మూలకు పోయినా బస్సురేట్లు పెంచవద్దు ఇప్పటికే చాలఎక్కువగా వున్నవనే ఆందోళన వినిపిస్తూనే వున్నది. Public opinion ను పరిశీలించి ఖాతరు చేయవలసిన అవసరము కూడా వున్నది. ఏప్రిల్ దాకా వేచివుండి public opinion ఏమి వస్తుందో దానిని పరిగణించిన తర్వాత ఈ చట్టము తీసికొచ్చినట్లయితే మరొక రూపములో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టివుండేవారేమో అని నా అనుమానము. అందువల్ల ఏప్రిల్ వరకు వేచివుండి అప్పుడు public opinion ఏమి వస్తుందో చూడకుండానే తొందరపడి ఎందుకు బిల్లు తెచ్చారో నా కర్థం కావడములేదు. Public opinion తీసికొకుండానే ఇపుడు శాసనసభలో సరాసరి దానిని pass చేయించడము ఏ మాత్రము సబబుగా లేదని నేను మనవి చేస్తున్నాను.

చెల్లించవలసిన tax కూడా సరిగ్గా చెల్లించకుండా ఇదివరకే 1½ నయా పైసలు ఎక్కువ చేస్తూ Madras లో మనం చేసినటువంటి amendment ను ఉపయోగించుకొని దానిమీద అదనంగా వచ్చిన లాభాలను అనేక మార్గాల ద్వారా private operators అపహరిస్తున్నప్పటికి మనం ఏమీ చేయలేనటువంటి స్థితిలో ఉన్నాము. ప్రభుత్వాన్ని నిందించడం కాదు నా ఉద్దేశ్యం. ఇదీ ఉన్నటువంటి యదార్థమైన పరిస్థితి. అనేక చోట్ల bus operators ఎక్కువ రేట్లను తీసుకొని ఇప్పటికే బస్సులను నడుపుతున్నారు. అంటే 1½ నయాపైసలు తీసుకొని నడుపుతూ అనేక మార్గాల ద్వారా తప్పించుకోవడం జరుగుచున్నది. ఆ loopholes

అన్నిటిని సరిచేయటం అనేది ఇంతవరకు సాధ్యపడలేదు కాని ఇప్పుడు మళ్ళీ రేట్లు పెంచుతున్నారు దానివల్ల జరిగేదేమిటి? ప్రభుత్వానికి కొన్ని కోట్లు అదనంగా వస్తే రావచ్చు కాని private operators లాభం పొందటానికి ఎక్కువ అవకాశాలు కల్పిస్తున్నారు అంతే తప్ప మరేమీ లేదు అయితే ముఖ్యమంత్రిగారు కొన్ని వాదనలను తీసుకొని వచ్చాయి దీనివల్ల ఒక విషయం ప్రభుత్వం కూడా అర్థం చేసుకోవలసియుంది మన రేటు 7½ నయాపైసలనుంచి 9 నయాపైసలకు పెంచుతున్నాము 1½ పైసా మాత్రమే గదా అని ఒక ప్రక్క చెప్పుతున్నారు అదే రూపాయకు చూచుకొన్నప్పుడు ఏమి జరుగుతున్నది— 3 అణాలు పెరుగుతుంది రూపాయకు 3 అణాలు లేక పావలా పెరిగేటప్పటికి ఇప్పుడుండే ఎస్సు రేట్సు యెంత పెరిగిపోతాయో ఒక్కసారి ఆలోచించమని విజ్ఞప్తి చేస్తున్నాను అంతేకాదు ఈనాడు దానికి ఇంకో ప్రమాదం కూడా ఉన్నది ముఖ్యమంత్రిగారికి జ్ఞాపకం ఉండేటట్లయితే 1952 లో మద్రాసులో Surcharge on passengers అనే tax గురించి చర్చించినప్పుడు ఈ విషయాలన్నీ కూడా వచ్చినాయి మనం 1½ నయాపైసలు పెంచే అవకాశం యిచ్చినా private operators పెంచరు, అని ఆనాడు మంత్రివర్గంవారు చెప్పారు "రైళ్లు ఎక్కువ ఉన్నవి గనుక అంతా రైళ్ళలో ప్రయాణం చేస్తారు అందువల్ల బస్సులకు ఆదాయం తక్కువ వస్తుంది కనుక మనం నిబంధన పెట్టకపోయినప్పటికీ, conditions ను పెట్టక పోయినప్పటికీ వారు పెంచరు" అని ఆనాడు చెప్పడం జరిగింది ఆనాడు ఉన్నటువంటి మంత్రివర్గం శాసనసభల్లోను Select Committee లలోను ఆ విధముగా చెప్పారు అది సబబు అయినటువంటి కారణమే ప్రక్కన రైలు పోతూన్నప్పుడు రైలులో కంటే కూడా కొద్దిగా రేటు ఎక్కువగా ఉన్నా బస్సులో వెళ్ళతారు కాని గుంటూరునుంచి విజయవాడకు ఏ 5 అణాలో 6 అణాలో రైలు రేటు ఉంటే బస్ చార్జీ 10 అణాలకో ముప్పావలాకో పెంచితే, ప్రజలంతా కూడా వాళ్ల డబ్బును ఊరికే ఒడిలో వేసుకొని కూర్చోలేదు విచ్చలవిడిగా వారవేయటానికి ఆ పరిస్థితిని చూచిరూడా మనం ఈ రేటును పెంచుతున్నాం మనం ఇంకా యెక్కువ పెంచితే ఇంకా ఎక్కువ ఆదాయంవస్తే 'Law of diminishing returns' అనేది operation లోకి వస్తుందనే సత్యాన్ని కూడా ప్రభుత్వ దృష్టిలో ఉంచుకోవాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను ఈ రోజున ఉన్నటువంటి రేట్లు— railway fare ను చూచుకొనేటట్లయితే 5 దమ్మిడీలు ఉన్నది కాని బస్‌చార్జీ 7 1/2 దమ్మిడీలు ఉన్నది దాదాపు 2½ దమ్మిడీలు ఇప్పుడు ఎక్కువగా ఉన్నది. ఇంకా ఎక్కువచేస్తే దాదాపు రైల్వే రేటుకు రెట్టింపురేటు అవుతుంది. మనం ఇది చేయడానికి వీలుంటుందా? అయితే ఈ సందర్భంలో ఇంకొక సంగతి చెప్పుతున్నాను. 'అయ్యా, తెల, గాణాలో 10¼

ఏమ్మేదియా ఉన్నదే' అంటున్నారు తెలంగాణాలో 10 శాతమెక్కువున్నదానిని ఎవరు సమర్థిస్తున్నారు? సమర్థించడానికి వీలున్నదా అని కూడా అడుగుతున్నాను. గతిలేక తప్పనిసరిగా అక్కడ ఎక్కడో మారుమూలల్లో రైలుమార్గాలు లేకపోవడం వల్ల తెలంగాణా ప్రజానీకం బస్సులలో పోతున్నారే గాని సంతోషంగా పోయి 10% ఎక్కువైనా పెట్టితే పెట్టాము అని అనుకుంటున్నారా? అది అయినా ఒక మైలో రెండు మైళ్లో అయితే కానీయా అర్థణా difference అగుపడుతుంది 100 మైళ్లకు వచ్చేటప్పటికి ఎంత difference వస్తుందో ఒక తడవ ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. అందువల్ల bus rates తక్కువగా ఉన్నవనుకోవటం చాలా పొరపాటు. ఇప్పటికే bus fares మనరాష్ట్రంలో చాలా ఎక్కువగానే ఉన్నాయి. ఆదాయం రావటానికి అనేక మార్గాలు చెప్పాను. ఇప్పటికయినా సరే ముఖ్యమంత్రిగారు కేటగారికల్‌గా ఒక సంవత్సరంలోనో రెండు సంవత్సరాల్లోనో మూడు సంవత్సరాల్లోనో మన రాష్ట్రంలో నున్నటువంటి bus routes అన్నిటినీ జాతీయం చేయబోతున్నామని చెప్పలేదు. ఆదేదో బోర్డును పెట్టామన్నారు. ఆ బోర్డు ఏదో చెప్తుంది అని నేననుకొను. అయినా వారికి సర్వాధికారాలు ఇవ్వటం పొరపాటు. Policies నిర్ణయించవలసిన బాధ్యత మనది. Policies కు details ను మనం work out చేసి execute చేయటమే వారికి వదలిపెట్టాలి. కానీ policies నిర్ణయించే టువంటి అధికారం రేట్లు ఎట్లా ఉండాలనే అధికారం, ఏ ఏ రూట్లను జాతీయం చేయాలి అనేటటువంటి అధికారం వాళ్లకు ఇవ్వటం పొరపాటు. ఏవేవి చెయ్యాలి, ఏ ఏ జిల్లా తీసుకోవాలి; ఎట్లా తీసుకోవాలి, దీనికి డబ్బు ఎట్లా సేకరించాలి అనే విధానాలను నిర్ణయించే మంత్రివర్గం శాసనం చెయ్యాలి గాని అన్ని విషయాలు Corporation కు వదలి వేస్తామన్నది సమంజసం కాదని కూడా నా అభిప్రాయం. Corporation is merely an executive body. కృష్ణాజిల్లా తీసుకోవాలా, గుంటూరుజిల్లా తీసుకోవాలా నెల్లూరుజిల్లా తీసుకోవాలా ఏది తీసుకోవాలి, అనేది ప్రభుత్వమే నిర్ణయించాలి. కొన్ని కొన్ని details ను కూడా work out చేసి ఇయిస్తే అది అమలుచేయటం సక్రమంగా ఉంటుంది కాని ఆ అధికారాన్ని Board కు ఇవ్వటం సమంజసంగా ఉండదని నా అభిప్రాయం. అది ఎట్లా ఉన్నప్పటికైనాసరే ఈనాడున్నటువంటి పరిస్థితులలో ఈ bus rates ను 'ఇంత ఎక్కువగా పెంచి వచ్చే అదనపు డబ్బును ప్రభుత్వం తీసుకొంటున్నదని చెప్పడం ఏ విధంగాను సరికాదు. అనేకమంది అనేక తడవలు చెప్పారు. కాంగ్రెసు బెంచీలనుండి కూడా ఈ బస్సు రూట్లన్నీ operators కు ఇచ్చే దానికంటే వేలం పెట్టమనో మరో పద్ధతిలోనయినాసరే వాళ్ళ దగ్గరనుంచి యింకా ఎక్కువడబ్బు రాబట్టడానికి మార్గాలను ఆలో

చింతమనో చెబుతున్నాను ఆ మార్గాన్ని ఇంతవరకు ఆలోచించలేదు Nationalise చేశాము. Nationalise చేసినచోట్ల బెజవాడ–గుంటూరు route ను కృష్ణాజిల్లాలో కొన్ని routes ను చేశాము. వాటిలో ఇప్పుడు 7½ పయిసల చొప్పున వసూలు చేస్తుంటేనే విపరీతమైన ఆదాయం వస్తున్నది. నష్టం వస్తుందని చెప్పడానికి వీల్లేదు. చాలా ఎక్కువ ఆదాయం వస్తున్నది. అలాంటప్పుడు ఇంకా ఎక్కువ పెంచవలసినటువంటి అవసరమేమున్నది? అదేవిధంగా తెలంగాణాలో కూడా తగ్గించేటట్లయితే ఇక్కడ ఆదాయం పడిపోతుందని కాదు. ఇప్పుడు తెలంగాణాలో కొన్ని రూట్సును ఎందువల్ల నష్టం వస్తున్నదో ముఖ్యమంత్రిగారు ఒకసారి తెలియజేశారు. Passengers అధికంగా లేకపోవడంవలన ఒక్కొక్కప్పుడు బాక్సీ ఒస్తే తిరుగుతుండడం వల్ల నష్టం వస్తుందని చెప్పారు. కాని రేటు తక్కువ ఉన్నందువలన నష్టం వస్తుందని మాత్రం చెప్పడం పొరబాటు. ఆ విధంగా చెప్పారని నేను అనుకోవడం లేదు. కాబట్టి తెలంగాణాలో ఇప్పుడున్న బస్ రేట్సును కొంత తగ్గించి ఆంధ్రలో కొద్దిగా పెంచి ఉభయ ప్రాంతాలలోను ఒకే స్థాయికి తీసుకొని వస్తున్నామని చెప్పడం సమంజసంగా లేదని మాత్రం నేను మంత్రిగారికి తెలియజేస్తున్నాను. బస్సులలో పోయే వాళ్ళలో ఎక్కువ మంది పేదవాళ్లే. థార్డ్ క్లాసులలో ఎక్కువ మంది, కార్లు ఉన్నవాళ్ళు కార్లలోనే పోతారు. వాళ్ళకేది సమస్య కాదు. ఈ బిల్లు పేదవాళ్ళను, మధ్య తరగతి సామాన్యులు వాళ్లనందరినీ కూడా సీరియస్‌గా hit చేస్తుంది అనే విషయాన్ని మరచిపోవద్దు. ఇప్పటికే cost of living చాలా విపరీతంగా పెరిగిపోయింది. దీనినే మనం అరెస్టు చేయలేక పోతున్నాం. బస్ ఛార్జీలను ఇంకా పెంచడంద్వారా cost of living ఇంకా ఎక్కువ అవుతుందేగాని ఏ విధంగాను తగ్గే మార్గాలు లేవు. ఇందాక ఓబుల్‌రెడ్డిగారుకూడ తెలియజేశారు. ఇప్పుడున్న రేట్సుతోనే bus operators కు చాలా లాభాలు వస్తున్నాయి. దానిని వేరే మనం చెప్పనక్కరలేదు. ఏదో ఒక బస్సును ఎవరో ఒక company దగ్గర అప్పుకో, తాకట్టుకో తీసుకొచ్చి రెండు మూడు సంవత్సరాలలోనే ఆ బాకీని తీర్చేసి బస్సును సొంతం చేసుకొని ఆ బస్సునే వేల రూపాయలకు అమ్ముకునేటటువంటి operators ఉన్నారు అని అనుభవంవల్ల మన అందరికీ కూడ తెలుసు. ఇంత అవకాశం వారికి ఉన్నప్పుడు, వారి దగ్గరనుంచి ఏవిధంగా ఇంకా ఎక్కువ పన్ను రాబట్టాలి? ఇంకా ఎక్కువ లాభం తీసుకోవాలి? అనేటటువంటి విషయాన్ని ఆలోచించడానికి మారుగా పాసెంజర్లపై ఎక్కువ రేటును వెయ్యాలనేటటువంటి సూత్రాన్ని ప్రవేశపెట్టడం ఏమాత్రం సమంజసముగా లేదని విజ్ఞప్తి చేస్తున్నాను. మన గవర్నమెంటు taxation policy ని చూస్తే ఏమగుపిస్తున్నది? ఎంతసేపూ సామాన్య ప్రజలపైననే పన్నులు వేయటం జరుగుతున్నది. ఎక్కువ పన్నుకూడా

ఆ పన్నులమీద వేయటమా మరెవరిమీద వేయటం అని మంత్రివర్గం ప్రశ్నించవచ్చును. రైతాంగం మున్నగు వారిమీద direct taxes ను పెంచడానికే చూస్తున్నారు. మనం Indusiries మీద కొంత డబ్బు పెట్టాం. ఇంకా కొంత పెట్టబోతున్నాం. దీనిద్వారా ఎక్కువ ఆదాయం సంపాదించడమెట్లా అనేటువంటి ఆలోచన ఉగుపడటం లేదు. Bus cperators ఉన్నారు. వీరి దగ్గిరనుంచి ఎక్కువ ఎట్లా రాబట్టాలని ఇంతవరకూ ఒక్క suggestion కూడ రాలేదు. 1952 వ సంవత్సరంలో రాజగోపాలాచారిగారి మంత్రివర్గం ఏముహూర్తాన ఈబిల్లు ప్రవేశపెట్టిందోగాని బస్ ప్రయాణీకులమీద నానాటికీ ఎక్కువ పన్ను వేస్తున్నారు. ఏ రాష్ట్రంలో కూడా ఈ surcharge on passengers అనేది ఎక్కడా కూడా లేనే లేదు. మద్రాసులో పెద్దపెద్ద కంపెనీలనేకమున్నవి. మన ఆంధ్రరాష్ట్రంలో అలాంటివి లేవు. మనకు నెల్లూరు జిల్లాలోనే నజీరియా సర్వీస్ అనే పెద్ద కంపెని ఒకటి ఉన్నది. అంతకంటే చాలా పెద్ద కంపెనీలు చాలా మద్రాసులో ఉన్నవి. వాళ్ళ దగ్గిరనుంచి ఎట్లా రాబట్టాలనే ప్రయత్నం కూడా చేయటంలేదు. అంతేకాదు ఈ నాడు కు ఎక్కువ డబ్బును ఇస్తున్నామే కాని passengers కు వారేమైనా సౌకర్యాలు చేస్తారా అంటే అదేమిలేదు. బస్సులలో తుక్కు సీట్లు, కూర్చోవడానికి వీలులేని సీట్లను వేసినప్పటికి కూడా అవి మార్చండమని అడగడానికికూడా వాక్కు ప్రభుత్వానికి లేదు.

అలాంటి పరిస్థితులున్నప్పటికి వాటిని దృష్టిలో పెట్టుకోకుండా ఒక జిల్లాలో జాతీయం చేశాముగనుక అన్నీ అట్లాగే ఉండబోతాయని ఊహించి దానికోసం మిగిలినవి పెంచడానికి పూనుకోవటం ఏమాత్రం సమంజసంగా లేదు. రాష్ట్రంలో మోటారు బస్సులపై పన్నులు కూడా చాలా ఎక్కువగా ఉన్నాయనే విషయం అందరికీ తెలిసినదే. ప్రపంచంలో మరెక్కడా లేనంత తీవ్రమైన పన్నులు మద్రాసు రాష్ట్రంలో ఉన్నాయి. మిగిలినచోట్ల ప్రయాణీకులకు సౌకర్యాలు చేస్తున్నారు. కాని మనరాష్ట్రంలో privat. operators ద్వారా ప్రయాణీకులకు సౌకర్యాలనేవి ఏమీలేవు. వీటిని దృష్టిలో పెట్టుకోకుండా ఈ రోజున బస్సురేటు పెంచడం ఏవిధంగానూ సమంజసంగాలేదు. ప్రయాణీకులమీద అదనంగా పన్ను వేసి ఆ ఆదాయాన్ని ప్రభుత్వానికి రాబట్టాలనే ఉత్తరువు సమర్థనీయంగా లేదని మేము భావిస్తున్నాము. అందువల్ల ఈ బిల్లును ప్రభుత్వం withdraw చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

*శ్రీ పి. గోపాలరెడ్డి (తిరుత్తని—జనరల్) — అధ్యక్ష మహాశయా! మన ముఖ్యమంత్రిగారు తెచ్చిన ఈ బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఈ విషయంలో మన మిత్రులు కొంతభేదాభిప్రాయాన్ని తెలియచేసినందుకు విచారాన్ని తెలప

వలసి ఉంటుంది ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడి రెండు సంవత్సరాలు గడిచిపోయాయి ఈ బిల్లు ఏనాడో రావలసినది సమన్వయంఅనే పేరుతో నిన్న ఒక బిల్లును ఈ సభలో pass చేశాము సమన్వయం చేసేటప్పుడు కొన్ని హెచ్చు తగ్గులు ఏదో ఒక ప్రాంతానికి ఉండటం సహజం ఈ రూపేణా వచ్చేఆదాయం ప్రభుత్వానికి చెందేట్టుగా సూచించడం ఈ బిల్లులోని ముఖ్యవిశేషం మిత్రులు చెప్పిన విషయాలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను Private operators అత్యధికంగా సంపాదిస్తున్నారు ఈ విషయమై ప్రభుత్వానికి పదే, పదే సూచనలు చేయడం జరిగింది చట్టరీత్యా ఉండే ఇబ్బందులను తొలగించుకొనడానికి మార్గాలను అన్వేషిస్తే, ఇంకా అధిక ఆదాయాన్ని ఈ రూపేణా రాబట్టుకొనుటకు ప్రభుత్వానికి వీలుకలుగుతుంది. ప్రతి రూటులోను ఈనాడు ఏ bus stand చూసినా జనసమర్దంగా వుంటోంది. బస్సుల్లో చోట్లులేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి క్రొత్త రూట్లను గురించి. ఉన్న రూట్లలో ఎక్కువ బస్సులు వేయడాన్నిగురించి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది కాని వాటిని అమలు జరపడానికి చట్టరూపేణా కొన్ని యిబ్బందులున్నాయి వాటిని తొలగించనంత వరకు, అన్ని "రూట్సు" లోను బస్సులను ఎక్కువచేయడానికి వీలుపడదు ఛార్జీలు ఎక్కువ చేయడంవల్ల ప్రజలు బాధపడుతున్నారని మిత్రులుచెప్పారు నిజమె ఇప్పుడు రెండవ ప్రణాళిక అమలు జరుగుతోంది మూడవ ప్రణాళికను ప్రారంభించబోతున్నాము ఈ బిల్లులో పేర్కొన్న పన్ను విధింపు విధానాన్ని కొంతమంది సభ్యులు విమర్శిస్తున్నారు ప్రజలకు సౌకర్యాలు చేయాలంటే, వారిపై పన్ను విధించకుండా ఏ ప్రభుత్వం లేక వ్యక్తి తృప్తికరంగా చేయలేడు, ప్రభుత్వ నిర్వాహణే కష్టసాధ్యం ఈవిషయాన్ని తెలిసిన పెద్దలు తిరిగిఆలోచించాలని కోరుతున్నాను ఇదివరకు ఉన్న bus charge కి ఇప్పుడు ఈ బిల్లులోని charge కి తేడా 4 రెట్లు ఉన్నదని గౌరవసభ్యులు కొందరు చెప్పారు ఆ తేడా calculations లో వచ్చేదే కాని నాలుగు రెట్లు పెంచారని చెప్పడం పొరపాటు ఇంత పన్ను కడుతున్నా bus operators కు సంవత్సరానికి రు. 4–5 వేలు లాభం వస్తోంది. దీనికి కారణం ప్రతి రూటులోను ప్రజలు ప్రయాణ సౌకర్యం కావాలని కోరడం ఎక్కువైంది నడవగల శక్తి ఉన్న ప్రజలలో కూడా బస్సులలో ప్రయాణం సహజమైపోయింది. జీవన ప్రమాణం పెరుగుతూ, బస్సు ప్రయాణాలు పెరిగిన కొద్దీ. operators కు కొంత ఆదాయం పెరుగక తప్పదు. ఈ పరిస్థితులలో ఈ బిల్లు సమర్థనీయమైనదని చెప్పక తప్పదు Statement of objects and reasons లో ఈబిల్లు రూపంగా ప్రభుత్వానికి ఇంత ఆదాయం వస్తుందని తెలిపి ఉంటే సభ్యులకు తెలిసేది. ఈనాడు రైల్వే ఛార్జీలను ఎంతో హెచ్చించారు దానిని ప్రజలు భరించగలరాఅనే విషయాన్ని ఢిల్లీ ప్రభుత్వం గమనించాలి ఈ రైలు ఛార్జీలు పెంచిన తరువాత ప్రజలకు సౌక

ర్యాలు ఏమీ పెరుగలేదు బస్సు ఛార్జీలను హెచ్చు చేసి ప్రయాణీకులకు Bus-stands లో sheds water supply మొదలైన సౌకర్యాలు కలిగించాలని కోరడం న్యాయం ప్రభుత్వం స్వయంగా కాని local boards ద్వారా కాని ఈ సౌకర్యాలను కలిగించవలసి ఉంటుంది.

Integrating Bill ను నిన్న pass చేసి ఈ రోజున ఈ Bill కు ఇంత ఆందోళన, వ్యతిరేకతను ఈ సభలో వినడం చాలా శోచనీయంగా ఉంది సమన్వయం కావాలనే బిల్లును ఆమోదించిన తరువాత ఈ బిల్లుకు ఎటువంటి ఆక్షేపణా ఉండవలసిన అవసరం లేదు ఈ చట్టంవల్ల వచ్చేడబ్బును ప్రజలకొరకు ప్రభుత్వం సద్వినియోగపర్చవలసిందని మనవి చేస్తూ, ఇంతటితో నేను విరమించుకొంటున్నాను

*శ్రీ పి గున్నయ్య (పాతపట్నం—రిజర్వుడ్) — అధ్యక్షా: ఈ బిల్లును నేను బలపరుస్తూ కొన్ని విషయాలు తమద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఒకటిన్నర పైన అదనంగా ప్రయాణీకులమీద వేయడం అనేది బాగా లేద నేది నా ఉద్దేశం ఈ మధ్య నేను 60 మైళ్ళు బస్సులో ప్రయాణం చేశాను ఒక 60 సంవత్సరాల ముసలది ఇద్దరు పిల్లలతో బస్సు ఎక్కాగా 3 నయాపైసలు తక్కువ ఉన్నాయని ఆమెను పిల్లలను దింపివేయడం జరిగింది నేను ఇద్దామన్నా, ఆ సమయంలో నా ఖర్చులకు సరిపోయే డబ్బు మాత్రం ఉండుటచే ఇవ్వలేకపోయాను. ప్రజలు ఈ హెచ్చు ఛార్జీలను ఇచ్చుకోవడం కష్టం. ప్రజారాజ్యంలోని ప్రజలకు సౌకర్యాలు చేయడానికి కంకణం కట్టుకొన్న ప్రభుత్వం మనది. రైళ్ళలోను, బస్సులలోను ప్రయాణం చేయాలని సరదాపడుతున్న సామాన్య ప్రజానీకం ఈ ఛార్జీలు చాలా హెచ్చుగా ఉన్నాయని గోలచేస్తోంది కాబట్టి ఈ హెచ్చింపు ప్రయాణీకులపై లేకుండా బస్సు యజమానులపైనే 1—2 రెట్లు ఎక్కువచేసినా ఇచ్చుకోగలరు వారికి వచ్చే లాభంలో నూటికి ఒక వంతయినా ఈ రూపేణా తీసుకోగలిగినవారం అవుతామని మనవిచేస్తున్నాను ఇంత హెచ్చు ఛార్జీలు ఉన్నా ప్రయాణీకులు బస్సు స్టాండులలో ఎండలోనే నిలబడవలసి వస్తోంది బస్సు యజమానులు కాని, ప్రభుత్వంకాని తగిన సౌకర్యాలేమీ చేయలేదు

తెలంగాణాలో బస్సు స్టాండుల దగ్గర పాకలుఉన్నాయి ప్రయాణీకులకు కావలసిన సౌకర్యాలు ఉన్నాయి బస్సులదగ్గర ప్రభుత్వంచేత ఏర్పాటు చేయబడిన కూలి వాండ్లు దొరుకుతారు ఆంధ్ర ప్రాంతంలో బస్సులదగ్గర కూలివాండ్లు దొరకక, ఎవరి సామాన్లు వారే కారులో వేసుకోవలసి వస్తున్నది అందుచేత ప్రభుత్వం ప్రయాణీకులకు బస్సులవద్ద కనీస సదుపాయాలు అయినా కల్గించాలని కోరుతున్నాను ఈ బస్సులను జాతీయము చేయడానికి ప్రభుత్వం పూనుకొని అందుకు కంకణం కట్టు

తున్నది అది చాలా సంతోషించదగిన విషయం. కాని ఒక జిల్లాలో జాతీయం చేసి యింకొక జిల్లాలో వెయకపోవడం మంచిదికాదు. పెద్ద పెద్ద సైన్యాలను పెంచుకొని ఊళ్ళను పరిపాలించిన జమీందార్లను అలికిడిచేకుండా పెద్దమనకార్యం చేసిన ప్రభుత్వానికి, ఈ బస్సు యజమానులు ఒక పెద్ద లెక్కకాదు అందుచేత త్వరలోనే అన్ని బస్సులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను నేను గతనెల 24వ తేదీనుండి, ఈ నెల 10 వ తేదీవరకు విశాఖపట్టణం జిల్లాలో ఉన్నాను ఒక బస్సు ఓనరు పార్టీజండా పెట్టుకొని విజయనగరంనుండి పార్వతీపురంవరకు తిరుగుతున్నాడు ఆయన వ్యాపారంగా బస్సులను నడుపుకుంటే ఏమి అభ్యంతరంలేదు ఒక పార్టీజండాను బస్సుకు తగిలించి "నా ప్రఖ్యాతిచూడు" అన్నట్లు తిరుగుతున్నాడు. అంటే అందులో ఉన్న రాజకీయాలను గ్రహించమని కోరుతున్నాను ఈ రోజుల ఆఫీసర్ల యింటికి బస్సులు పంపుతునార, ఆఫీసర్లు సినీమాకు వెళ్లాలంటే కూడ బస్సు యజమానులు తమ బస్సులను పంపుతున్నారు ఈ విధంగా బస్సులను పంపుతూ ఆఫీసర్లనందరిని తమ వశము చెసుకొన్నారు అందుచేత ప్రభుత్వం వెంటనే ఈ బస్సులను స్వాధీనం చేసుకోవటం మంచిది ఎంతఅయిన సరే నష్టపరిహారం యిచ్చి ప్రభుత్వం అన్ని జిల్లాలలోని బస్సులను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను. రాజమండ్రిలో ఒక యజమాని లక్ష ఏభై వేల రూపాయలతో 10 బస్సులు కొన్నాడు నేను ఆయన బస్సులోనే ఎక్కి, బత్తిలి వెడుతున్నప్పుడు ఒక ఆడ మనిషి ఇద్దరు పిల్లలతో ఎక్కబోతోంటే బస్సును నడిపివేశాడు ఏమయ్యా అని అడుగుతే 'మా పద్ధతే అంత' అని సమాధానం యిచ్చాడు అటువంటి సమాధానం ప్రభుత్వ బస్సులలో ఎప్పుడైనా ఎక్కడైనా వచ్చినదేమో ఒక్కసారి ఆలోచించండి అందుచేత ప్రజల సౌకర్యంకోసం పనిచేయడానికి కంకణం కట్టుకొని ఈ ప్రభుత్వం ఎంత నష్టపరిహారమైనా సరే యిచ్చి వెంటనే ఈ బస్సులను స్వాధీనం చేసుకొని, ప్రయాణీకులకు సదుపాయం కలిగించవలసినని కోరుతూ ఈ అవకాశంయిచ్చినందులకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ కాకాని వెంకటరత్నం (ఉయ్యూరు) - అధ్యక్షా, ఈనాడు ఆంధ్రలో బస్సులమీద ఛార్జీలు ఎందుకు పెంచుతున్నారో అర్థం కాకుండా ఉన్నది "తెలంగాణాలో హెచ్చురేట్లు ఉన్నాయి ఆంధ్రలో తక్కువ ఉన్నాయి. అందుచేత రెంటిని సమన్వయం చేస్తున్నాము" అని ముఖ్యమంత్రిగారు చెప్పారు "పదేపదే నరసింగరావుగారు అడుగుతున్నారు, అందుకోసం చేశాము" అని కూడ అన్నారు. నరసింగరావుగారు రెండుచోట్ల సమన్వయము చేయమని పదేపదె అడిగి ఉంటారు తక్కువ ఉన్నచోట్ల పెంచవలసిన అవసరం ఏమిలేదు ఆంధ్రలో మైలుకు 7½ పైసలు

ఉన్నది కొన్ని జిల్లాలలో 7½ పైసలు కూడా వసూలు చేయడం లేదు కృష్ణా జిల్లా లోని బందరు, బెజవాడ లైనులో 7 పైసలు మాత్రమె వసూలు చేస్తున్నారు 7½ పైస లని ప్రభుత్వం నిర్ణయించినప్పటికి ప్రయివేటు యజమానులు 7 పైసలు మాత్రమే తీసుకొంటూ ఉంటే, ఈరోజున ప్రభుత్వం 10 పైసలకు, ప్రజా సౌకర్యం పేరిట పెంచుతున్నది ఈవిధంగా పెంచవలసిన అవసరం ఏమి వచ్చింది? తెలంగాణాలో హెచ్చు రేటు ఉంటే అక్కడ తగ్గించి ఆంధ్ర స్థాయికి తీసుకొని రావడం న్యాయం కాని ఈ విధంగా పెంచడం ఎంత మాత్రం సమంజసంకాదు నిన్నమొన్నటివరకు 'ప్రజలకు సౌకర్యాలు చేస్తాము, ఇది చేస్తాము, అది చేస్తాము' అని చెప్పిన మంత్రి గారు, ఈ రోజున ప్రజా సౌకర్యాల కోసమేనా ఈ 2½ పైసలు పెంచినది? దీనివల్ల సామాన్య ప్రజానీకంపై ఎంత భారం పెరుగుతోందో ఒక్కసారి ఆలోచించమని కోరుతున్నాను ఈ పెంచడంతోపాటు సర్ చార్జి కూడ హెచ్చించారు నేషనలై జేషన్ పేరుమీద ఈ విధంగా హెచ్చు పన్నులు వసూలు చేయడం న్యాయంకాదు ఇది ఏదో ఒక ఉద్దేశ్యం పెట్టుకొని చేస్తున్నట్లుగా కనపడుతోంది ప్రభుత్వం ఇది వరలో ప్రజలకు యిచ్చిన వాగ్దానాలకు పూర్తిగా భిన్నంగా ప్రవర్తిస్తోంది ఇంతకు ముందే పి గోపాలురెడ్డిగారు మాట్లాడుతూ, "ఈవిధంగా చేయడంవల్ల, ప్రజలకు చాలా సౌకర్యాలు కలుగజేయవచ్చు" అన్నారు ప్రభుత్వం కలుగజేయబోయే సౌకర్యాలు ఏమిటని అడుగుతున్నాను. దీనివల్ల అదనంగా వచ్చే సౌకర్యాల కంటే పన్నుల భారం మాత్రం అదనంగా పడుతోంది ఇదివరకు రూపాయి చెల్లించే బస్సు ప్రయాణీకుడు యీనాడు రూపాయిపావలా చెల్లించవలసి వస్తుంది ఇదిమాత్రం చాల అన్యాయమని మరల ఒకసారి తెలియజేస్తూ, దీనిని ప్రభుత్వం ఉపసంహరించు కొవలసిందిగా మనవి చేస్తున్నాను.

*శ్రీ యన్ రాములు (హుజూరాబాద్-రిజర్వ్‌డ్)· అధ్యక్షా : ఈ శాఖ నాల సమన్వయం పేరిట, ప్రభుత్వంవారు మరల అదనంగా పన్నులు వేస్తున్నారు. ఇప్పుడు ఆంధ్రలో 7½ పైసలు చెల్లిస్తూంటే, తెలంగాణాలో ఉన్న 10 పైసలు అక్కడ పెడుతున్నారు ఈ బిల్లువల్ల ఆంధ్రలోకూడా మైలుకు 10 పైసలు వసూలు చేస్తారు కాని ప్రయాణీకులకు ఏమీ సౌకర్యాలు కలుగజేయడం లేదు రైల్వేలో మైలుకు 5 పైసలు ఉన్నదంటే, అక్కడ ప్రజలకు కావలసిన సౌకర్యాలు ఏర్పాటు చేశారు కాని ఇక్కడ బస్సు ప్రయాణీకుల సౌకర్యాలకోసం ఇటు బస్సు యజ మానులుగాని, ప్రభుత్వంగాని, స్థానికులుగాని ఎవరు పూనుకోవడం లేదు. ఈ బిల్లు వల్ల రెండు పన్నులు తలపెడుతున్నారు ఒకటి 7½ పైసలు ఉన్నదానిని 10 పైస లకు మార్చడం, రెండవది రూపాయకు 5 Np ఉన్నదానిని 20 Np-లుగా

మార్చాలి అనేది ఈ రెండుకూడా ప్రయాణీకులపై పడేయన్నులే. వారే భరించవలసి ఎస్తుంది. ముఖ్యంగా బస్సులలో పల్లె ప్రాంతాల ప్రజలే ప్రయాణం చేస్తూ ఉంటారు వారికి ఈ రైల్వేలు అందుబాటులో ఉండవు అందుచేత తప్పనిసరిగా బస్సులమీద ప్రయాణం చేయవలసినదే. ఈ హెచ్చు పన్నులన్ని వారే భరించవలసి ఎస్తుంది ముందు ప్రయాణీకులకు తగిన సౌకర్యాలు కలుగజేసి తరువాత ఈ పన్నులు పెంచిఉంటే మేమంతా హర్షించి ఉండేవారము ఈ సమయంలో పెరిట ఇలా పెంచడం శోచనీయము అందుచేత ప్రభుత్వం ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ, ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ బి. ధర్మబిక్షం (నక్రేకాల్) — అధ్యక్షా: బస్ ఫేర్స్ విషయమై చాలా సార్లు అసెంబ్లీలో చర్చలు జరిగాయి తెలంగాణా బస్ ఫేర్సను తక్కువ చేస్తామని కూడా మంత్రిగారు వాగ్దానం చేశారు అయితే ఆంధ్రలో ఉన్న రేట్సుకు బదులు మధ్యేమార్గంగా మైలుకు 5 నయాపైసల రేటును నిర్ణయించ దలచినట్లు మంత్రిగారు చెప్పారు తెలంగాణా ప్రాంతములో రైల్ రోడ్డు కమ్యూనికేషన్సు చాలా తక్కువ తాలూకా కేంద్రాలకు కూడా రోడ్లు లేవు రోడ్లు వున్నచోటకూడా బస్సులులేవు తెలంగాణా ఎంతో వెనుకబడిన ప్రాంతము ప్రజలు చాలా పేదవారు వారికి ఈ 5 నయాపైసలు కూడా చాలా భారముగా ఉంటుంది. కాబట్టి ఆంధ్ర ప్రాంతములో ఉన్న రేట్లను ఇక్కడకూడా వర్తింపచేస్తే బాగుంటుంది రేట్లు తక్కువగా ఉన్నప్పటికి ఆంధ్ర ప్రాంతములోని బస్ యజమానులు లక్షాధిపతులు అవుతున్నారన్నది అందరకు తెలిసిన విషయమే 4,5 రూట్లు సంపాదించి మామూలు సంసారులుకూడా కొద్ది కాలములోనే లక్షాధిపతులు అవుతున్నారు ఈ విషయాన్ని గుర్తించి తెలంగాణా ప్రాంతములో కూడ ఆంధ్ర ప్రాంతములో వలనే తక్కువ రేట్లను నిర్ణయించవలెనని కోరుతున్నాను అంతేకాకుండా బస్ రవాణా శాఖను కేవలం వ్యాపార సంస్థగానే నడుపుతున్నారు కాని, ప్రయాణీకులను నిర్లక్ష్యము చేస్తున్నారని చెప్పక తప్పదు ప్రయాణీకులకు ఎన్నో సౌకర్యాలు కలుగజేయవలసి యున్నది. ఎన్నోచోట్ల బస్ సెంటర్లులేవు. నల్లగొండ వంటి జిల్లా ముఖ్య కేంద్రంలోకూడా బస్ సెంటర్ను ఏర్పాటు చేయలేదు ప్రయాణీకులు చెట్లక్రింద, దుకాణాలలోను తల దాచుకోవలసివస్తున్నది నల్లగొండలో బస్ సెంటరు ఏర్పాటుచేయడానికి గత 2,3 సంవత్సరాలుగా ప్రయత్నం చేస్తున్నప్పటికి రెవిన్యూ డిపార్టుమెంట్ వారు దానిని మంజూరు చేయలేదు. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినప్పటికి వారు శ్రద్ధ తీసుకొనినట్లులేదు. ఈ విషయంలో చాలా విలంబన జరుగుతున్నది. కేవలం ఆదాయాన్ని మాత్రమే కాకుండా ప్రయా

రేకుల ఇబ్బందులను కూడా దృష్టియందుంచుకొని వాటిని తొలగించవలెనని కోరుతున్నాను తెలంగాణా ప్రాంతంలో ఉన్న బస్ ఫేర్సు ఈనాడు ఆంధ్రప్రాంతంలో ఉన్న బస్ ఫేర్సు మేరకు తగ్గించవలెనని మరల కోరుతున్నాను

*శ్రీ ఆర్. నారాయణరెడ్డి — అధ్యక్షా, యీ బిల్లును వ్యతిరేకించడమే కర్తవ్యమని మేము భావిస్తున్నాము ఈ బిల్లుపైన ఇప్పుడు తెలంగాణాలో ఉన్న బస్ చార్జీలు కొంత తగ్గుతవనేంతవరకు మాకు అభిప్రాయ భేదములేదు అయితే యీ బిల్లుయొక్క స్పిరిట్ చూస్తే మాత్రం దీనిని వ్యతిరేకించడమే సమంజసమని మేము భావిస్తున్నాము ఈ విషయమై ముఖ్యమంత్రిగారు జవాబు చెప్పవచ్చు చాలా మంది మిత్రులు జవాబు చెప్పారుకూడా

ఆంధ్ర ప్రాంతములోని చార్జీలను తెలంగాణా ప్రాంతములోని చార్జీలను సమన్వయం చేయబోతున్నామనే పేరుతో యీ బిల్లును తీసుకొని రావడం జరిగింది. ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికను జయప్రదముగా అమలు జరుపవలెనంటే పన్నులను విధించాలని, తద్వారా అధిక ఆదాయాన్ని సమకూర్చుకోవాలని వారు చెప్పవచ్చు అంతవరకు మా కెట్టి అభ్యంతరము లేదు అయితే ఎవరిపైన పన్నులు విధించాలి ఏవిధంగా ఆదాయం పెంపుచేసుకోవాలి అనే విషయాలలోనే మాకు అభిప్రాయభేదాలున్నాయి గత ఒకటి రెండు సంవత్సరములుగా ప్రభుత్వంవారు అవలంబిస్తున్న పన్నుల విధానంవల్ల సామాన్య ప్రజానీకం ఎటువంటి ఇబ్బందులపాలు కావలసివచ్చినదో గమనించవలెనని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను సామాన్య ప్రజానీకంపై గల పన్నుల భారాన్ని తగ్గించేదిగా ప్రభుత్వంవారి టాక్సేషన్ పాలిసీ ఉన్నదేమో చూడవలసినదిగా కోరుతున్నాను. ప్రభుత్వంవారికి డబ్బు రాకూడదు. ప్రభుత్వం సాగకూడదు అని మా ఉద్దేశంకాదు. ప్రభుత్వంవారికి డబ్బుఅవసరం, పంచవర్ష ప్రణాళికను అమలు జరపడానికి డబ్బు కావాలి అని మాకు తెలుసును అయితే ఏ విధంగా ఆ ధనాన్ని రాబట్టాలి? అనే విధానాలలోనే ఆ పద్ధతులలోనే మాకు భేదాలున్నాయని తెలియజేస్తున్నాను ఇదివరలో ప్రభుత్వం అమలు జరిపిన పన్నుల విధానంవల్ల వారికి ప్రజా సహకారం లభించినదేమో పరిశీలించవలెనని కోరుతున్నాను పంచవర్ష ప్రణాళిక జయప్రదం కావలెనంటే ప్రజా సహకారం కావాలని పదే పదే చెబుతారు అయితే అట్టి సహకారం లభ్యమవుతున్నదేమో పర్యాలోకనం చేయవలెనని కోరుతున్నాను ప్రభుత్వం యీనాడు పన్నులు వేయరాదని నేనుచెప్పను. పన్నులు వేయాలి కాని ఎవరిమీద వేయాలి? ఎవరు పన్నులు ఎక్కువగా చెల్లించగలశక్తితో ఉన్నారు అనేది పరిశీలించవలసిఉన్నది పన్నుల విధానంతోకూడా సమన్వయం ఉండాలి ఈ విషయమై

కూడా మాకు విభేదంలేదు కాని సమన్వయం పేరిట సామాన్య ప్రజలు ఎక్కువ పన్నుల భారంక్రింద కృంగిపోయే పద్ధతిని మేము వ్యతిరేకిస్తున్నాము ఆంధ్ర ప్రాంతంలో తెలంగాణా ప్రాంతంలోకన్న బస్ ఫేర్సు తక్కువగా ఉన్నాయి. తెలంగాణా చాలా వెనుకబడిన ప్రాంతం ఇక్కడ బస్ ఫేర్సు ఎక్కువగాఉన్నాయి ఇప్పుడు ఉభయ ప్రాంతములలోని బస్ ఫేర్సును సమన్వయం చేయబోతున్నపుడు తెలంగాణాలో ఉన్న రేట్లను ఆంధ్రలో ఉన్న రేట్లస్థాయికి తగ్గించడం సమంజసమౌతుంది ఆంధ్ర ప్రాంతంలో బస్ యజమానులు ఇప్పుడుకూడ విశేషంగా లాభాలు గడిస్తున్నట్లు తెలుస్తున్నది అట్టి వారిపై అదనపు పన్నులు విధించటంద్వారా ప్రభుత్వ ఆదాయాన్ని పెంచుకోవచ్చును అంతేకాని సామాన్య ప్రజలనుంచి బస్ చార్జీల రూపేణా అదనంగా డబ్బు వసూలు చేయవద్దని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను రోజురోజుకు పెరిగిపోతున్న పన్నుల భారంవల్ల సామాన్య ప్రజలు బాధలు పడుతున్నారు అట్టివారిపై యీ అదనపు చార్జీలు వేయవద్దు ప్రభుత్వ ఆదాయాలు పెంచుకోడానికి ఎన్నో మార్గాలు చూపించజాలుదుము బస్ ట్రాన్సుపోర్టు సెక్షన్‌లోనే ఎన్నో అవకాశాలున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా బస్ రవాణాను జాతీయం చేయడం ఒక మార్గం అయితే అన్ని రూట్సులోను ఒకేసారి బస్‌లను నడపజాలమని, ధనా భావంకూడా ఉన్నదని చెప్పవచ్చు జాతీయం చేసేవరకు బస్ యజమానులు గడిస్తున్న అధిక లాభాలనుంచి కొంతభాగం తీసుకోవలెనని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను బస్ ప్రయాణీకులలో చాలామంది సామాన్య ప్రజలు, మధ్య తరగతివారు కనుక చార్జీలను పెంచవద్దని కోరుతున్నాను ఆనాటి కానాడు రూరల్ సెక్టారులోనే పన్నులు అధికం అవుతున్నాయి. అర్బన్ సెక్టార్‌లో కూడా పన్నులు వేసే అవకాశం చాలాఉన్నది నగరాలలోను పట్టణాలలోను house sites యొక్క విలువలు విపరీతంగా పెరిగిపోయాయి అట్టి అనార్జిత మిత్తాలలో కొంత భాగాన్ని ఎందుకు ప్రభుత్వం పొందకూడదు. ఈ విషయం ఎందువల్ల దృష్టిలోకి తీసుకోరు? బహుశః ఆ వర్గం తమ వర్గం అనుకొంటారు కనుక ఆలోచించరని నేను భావిస్తాను. ఏమైనా సామాన్య ప్రజానీకంమీదనే ఎప్పటికినీ ఈ బండిని తోలుతూ ఉంటారు ఇంకొక విషయంకూడా మనవిచేసి నేను ముగిస్తాను ఈ విషయం గురించి చాలామంది మిత్రులు చాలా పర్యాయాలు Taxation Policy వచ్చినప్పుడల్లా మాట్లాడి తమ అభిప్రాయాలను వ్యక్తపరచారు ప్రభుత్వము ఎక్కువగా డబ్బు సంపాదించే ఇతర మార్గాలు వెదకండి. మేము తప్పకుండా ఏకీభవిస్తామని ఇదివరకే ఎన్నోసార్లు చెప్పాము, ఇప్పుడుకూడా అదేమాట చెప్పుతున్నాము కాని సామాన్య ప్రజలమీద ఇంకా ఎక్కువ పన్ను వేసే విధానముతో మాత్రము మేము ఏకీభవించలేము. ఇంకా

ఎన్నో sectors నేను చూపించగలుగుతాను ఆ sectors ను వెదకినట్లయితే, తప్పకుండా ప్రభుత్వానికి ఎక్కువగా పన్నులు వచ్చే అవకాశము కలుగుతుంది అందుచేత ప్రభుత్వము బాగా ఆలోచించి ఏ ఉద్దేశం కొరకైతే వారు పన్నులు వేస్తున్నారో ఆ ఉద్దేశము ఎంతవరకు నెరవేరుతుంది అనేది వారు ప్రధానంగా చూడాలని నేను కోరుతున్నాను. చివరకు ఒక విషయం మరొక పర్యాయం చెప్పి ముగిస్తాను తెలంగాణాలో పన్నులు తగ్గించేందుకు వ్యతిరేకంగా ఉన్నామనే అభిప్రాయము ప్రసరించువలన, ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాను. అటువంటి అభిప్రాయము రాకుండా, పన్నులుతగ్గించాలని, ఆంధ్రలో ఎంతవరకు పన్నులు ఉన్నాయో అంతవరకు తగ్గాలని నేను మనవిచేస్తూ ఈబిల్లును వ్యతిరేకిస్తున్నాను.

*శ్రీ ఎన్ సంజీవరెడ్డి అధ్యక్ష మహాశయా, ఈ సందర్భంలో చాల మంది మాట్లాడారు కొందరు wrong figures కూడా quote చేశారు Taxes uniform గా చేయాలనే విషయాన్ని మాత్రం అందరు అంగీకరిస్తున్నారు దానిని ఎవరు ఆక్షేపించలేదు Uniformity కావాలంటే, lowest level లో తగ్గించవలసిందన్నారు. Uniformity అంటే, అటుసగము, ఇటుసగము చేయడం uniformity అనిపించుకొంటుందేగాని పూర్తి తగ్గించడం uniformity కాదు అది తెలంగాణా లెవల్‌లో అన్నీ తగ్గించడమే అవుతుంది ఇప్పుడు ఆంధ్రలో sales tax మొదలైనవి కొన్ని ఉన్నాయి కనుక ఆంధ్రలోవున్న level కు తెలంగాణాలో పెంచాలా, పెద్దా uniformity చేస్తున్నప్పుడు ఉన్నది వున్నట్లుగానే ఏదోరకంగా చేసుకోవాలని నష్టం వచ్చేటట్లు చేసుకోకూడదని నా ఉద్దేశము ఓబులరెడ్డిగారు ఏవేవో సలహాలు చెప్పారు ఆంధ్రలకు తెలంగాణాకు పోటీ పెట్టవద్దు అన్నారు పోటీ ఎక్కడవుందో నాకు తెలియదు పోటీ ఎక్కడ పెడుతున్నాము? ఇందులో ఏమి పోటీ ఉన్నది ఇక్కడ కొంత తగ్గించి, అక్కడ కొంత హెచ్చించి uniform చేయడంలో పోటీ ఎక్కడ వస్తుంది ఇందులో పోటీ ఏమీ లేదు బస్సువాళ్ళమీద పన్నుమ వెయ్యండి, ఈ 1½ పైసా passengers మీద పడనివ్వద్దు అన్నారు వెంకటేశ్వర్లుగారు ఉపన్యసిస్తూ, బస్సులమీద ఇంత tax ప్రపంచంలో ఎక్కడాలేదు This is highest in the world అని ఒక sentence కడపట అన్నారు పోనీ ఇది highest అనుకుంటె, దీనికిబదులు ఇంకెక్కడైనా వేయడానికి అవకాశముంటే నాకేమి అభ్యంతరంలేదు, సంతోషంగా స్వీకరిస్తాను పోయిన నవంబరు, డిసెంబరు సమావేశంలో రావి నారాయణరెడ్డిగారు మాట్లాడుతూ సంపాదించడానికి వేరు మార్గాలు ఉన్నాయని చెప్పారు. అటువంటి సలహాలు, methods ఏవైనవుంటె ఇవ్వండి అని అప్పుడే చెప్పాను ఇదిగో ఇస్తాను, ఇదిగో ఇస్తాను అన్నారు. కాని ఏమీ ఇవ్వలేదు అటువంటివేవైనా ఇస్తే ఈనాడు వాటిని

స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాను ప్రభుత్వానికి డబ్బు వచ్చేమార్గాలు ఉంటె సంతోషంగా స్వీకరిస్తాను ఇంకా పదికోట్లు ఆదాయంవస్తే ఆపదికోట్లు ప్రజలకొరకు ఖర్చు పెట్టాలనె ఉన్నది కనుక, ఉపన్యాసాలు ఇవ్వడం జరుగుతున్నదె గాని మార్గాలు చూపించడం లేదు ఇదిగో ఇస్తాను, ఇదిగో చెప్తాను, ఇదిగో బొమ్మ అదిగో బొమ్మ అనడమేగాని, ఆబొమ్మ బయటికి వస్తుందేమో అంటే, అది ఇంకా బయటికి రాలేదు The same thing happened in November, the same thing happened in December and he is repeating the same thing even to-day Specific గా suggestion methods ఇవ్వండని అప్పుడు అడిగాను పోనీ అసెంబ్లీలో ఇవ్వలేకపోయినా బయటికివచ్చిన తరువాత ఇవ్వండని అడిగాను మీరు ఇచ్చే సలహాలు ఏవైనావుంటే తప్పకుండా వాటిని పరిశీలన చేస్తాను అని చెప్పాను, ఇప్పుడుకూడ అదేమాట చెప్తున్నాను Details నాకేమి ఇవ్వనక్కరలెదు ఈవిధంగా చేయండని methods చెప్పితేచాలు అటువంటి methods ఏవైనావుంటె చెప్పండి అని మరీమరీ అడుగుతున్నాను రాజగోపాలనాయుడుగారు మాట్లాడుతూ, మద్రాసులో ఒకపైసాఎక్కిస్తె 60 లక్షల రూపాయలు వచ్చిందని అన్నారు కాని అప్పుడు మద్రాసురాష్ట్రములో ఎంతమంది ఉన్నారో ఆలోచించండి ఆంధ్రులు, అరవలు, మలయాళీలు, కర్నాటకులు వీరంతా కలసి ఉన్నప్పుడు ఆవిధంగా రావడం ఆశ్చర్యంకాదు కాని ఇప్పుడు ఆవిధంగా రావటానికి అవకాశం ఎక్కడ ఉన్నది? ఇప్పుడు తెలంగాణాలో, natural గా తగ్గుతుంది ఇక్కడ 20 లక్షలో, 30 లక్షలో తగ్గితే అక్కడ 50 లక్షలో 60 లక్షలో అంతలోపల రావచ్చు అంటే ఈనష్టాన్ని పూడ్చి ఏదో కొద్దిగా మిగిల్తే మిగుల్తుంది అంతేగాని ప్రభుత్వానికి బ్రహ్మాండంగా వస్తుందని అనుకోవడం పొరబాటు ఇక్కడ 7½ పైసాలే ఎక్కువగా ఉన్నదంటే 10½ పైసాలు మరీ ఎక్కువకాదా?

శ్రీ కె ఓబులరెడ్డి.- ఒక్క ఆంధ్రలోనే ఒకఎమ్మిడి surcharge వేస్తే, 60 లక్షల రూపాయలు ఆదాయం వచ్చింది

శ్రీ ఎస్. సంజీవరెడ్డి - మద్రాసు ప్రభుత్వం చేసిన చట్టాలు ఏవైనాగాని ఆరాష్ట్రములో ఉన్న ప్రజానీకం అందరిమీద వస్తుందిగాని, కేవలం ఆంధ్రులమీదే ఎట్లావస్తుందో నాకు అర్థం కావడంలేదు. స్పష్టంగా ఆంధ్రులకే ఏదీచేసినట్లు నాకేమీ జ్ఞాపకంలేదు.

శ్రీ కె. ఓబులరెడ్డి - దీనివలన ప్రభుత్వానికి ఇంత ఆదాయం వస్తుందని కూడ తెలియజేయలేదుకదా!

శ్రీ ఎన్ సంజీవరెడ్డి - పోయిరెండు కాబట్టి ఇక్కడ $10\frac{3}{4}$ పైసాలు మరీ ఎక్కువని భావిస్తున్నందు వలన $10\frac{1}{2}$ పైసాలు ఒక్క మైలుకు ఎక్కువ lower లెవెల్‌కు తెచ్చి 5 నయాపైసాలు అని పెట్టడం జరిగింది ఇదేమి ఇక్కడనే కొత్తగా వేయలేదు బొంబాయిలో కూడా 5 నయాపైసాలు ఉన్నది Statistics కావాలంటే వెంకటేశ్వర్లుగారికి ఇస్తాను ఇదేమీ రహస్యంగా దాచిపెట్టే విషయాలుకావు ఇది మన రాష్ట్రంలో కొత్తగా వేసేదేమికాదు అయిదు నయాపైసలయితే uniform గా ఉంటుంది $4\frac{1}{2}$ నయాపైసాలని పెడితే దానిని వసూలు చేయడం కష్టం, మధ్యలో wastage తప్పితే మరేమి కాదు 5 నయాపైసాలు uniform గా ఉంటుందని collection కూడా easy గా ఉంటుందనే ఉద్దేశంతో ఆవిధంగా చేయబడింది ఇందువల్ల వచ్చేటటువంటి దాంట్లో $1\frac{1}{2}$ నయాపైసాలు వాళ్ల పుచ్చుకోకుండా ప్రభుత్వానికి ఇవ్వవలసిందని అన్నాము గున్నయ్యగారు ఒకమాట చెప్పారు మూడు పైసాలు ఇవ్వలేక ఒకతను బస్సు దిగిపోయినాడని. అదినిజమే అయిదు నయాపైసాలు పెట్టినా ఇవ్వలేనటువంటివాడున్నారు, 3 నయాపైసాలు పెట్టినా ఇవ్వలేనటువంటి పేదప్రజానీకంకూడ ఉన్నది కాబట్టి వారు చెప్పేది నిజమే, 2 3 పైసలు కూడ ఇవ్వలేకుండా నడచిపోయేటటువంటివారు మనదేశంలో లేకపోలేదు కాని అది ఒక example గా తీసుకొని legislation అంతా మార్చడానికి వీలు అవుతుందా? అది సాధ్యంకాదు ఇక సత్యనారాయణరాజుగారు మాట్లాడుతూ ఈ 5 నయాపైసాలు 20 నయాపైసాలు ఏమిటో నాకు బోధపడడంలేదని అన్నారు ఇది ఒక calculation ప్రకారంగా వేసినదే మైలుకు ఇన్నినయాపైసాలయితే రూపాయికి ఇన్ని నయాపైసాలు ఎక్కువ అవుతుందని ఆవిధంగా calculate చేసి ఆవిధంగా వచ్చినటువంటిది మాత్రమే ఇది మైలుకు $1\frac{1}{2}$ పైసా అని వేసుకొన్నప్పుడు దానినే రూపాయల లెక్కకి convert చేసుకోగా, వచ్చిన తేడామాత్రమే ఇది. మైలుకు $1\frac{1}{2}$ పైసాలు లెక్కవేసినట్లు రూపాయికి, ఇన్నిమైళ్ళకు, ఇంత ఎక్కువవస్తుందనే విధంగా calculate చేసి, దానికి ఒక table వేసి లెక్కలన్నీవేసి ఆవిధంగా percentage basis మీద వేశారు అంతేగాని మరేమికాదు. దీనిని చూచి ప్రభుత్వానికి ఏవో వాళ్ళు అదనంగా ఎక్కువగా ఇస్తున్నారని సత్యనారాయణరాజుగారు పొరపాటు పడినారేమో అదికాదు వెంకటేశ్వర్లుగారు మాట్లాడుతూ బస్సుల మీద ఎందుకువేయకూడదు అనిచెప్పుతూ ఆదేసమయంలో ఇక్కడ బస్సులమీద వేసిన rates highest in the world అని అంటున్నారు ఈ రెండూ చెప్పితే ఎట్లాచేయాలో నాకు బోధపడడంలేదు బస్సులమీద వేయవలసిందని, తిరిగి ఇది ప్రపంచంలో ఇంతఎక్కువగా బస్సులమీద ఎక్కడా వేయలేదని 'this is the highest in the world' అని చెప్పారు ఈ రెండూ చెప్పితే ఏమిచేయాలో నాకు అర్థంకాలేదు

ఇక, ఇంతకన్నా ఎక్కువ విశేషాలేమీలేవు ఈవిషయం గురించి మిత్రులందరూ చెప్పారు దీనివలన ఎక్కువ భారములేదని కొంచెము అదనంగాభారం పడినా ఇక్కడ చాల relief వస్తుందనీ, రెండూ సమన్వయ పరచడానికి వీలు అవుతుందని చెప్పుచున్నాను ఎక్కడో ఒకచోట కొంత హెచ్చించడం, కొంత తగ్గించడం ఆవిధంగా uniform చేసి మధ్యలో ఎక్కడో meet కావడం జరుగుతుంది. ఇప్పుడు Pay Committee వారు సూచించిన ప్రకారం ఈ N G O లకు జీతాలు ఎట్లా ఎక్కించాలో వారె సూచించారు వారుకూడ ఈరకంగా చేసుకోవచ్చునని చెప్పారు సుందరయ్యగారు దానితో అంగీకరించలేదని ఒప్పుకొంటున్నాను ఏమైనా ఇప్పుడు Pay Committee వారు సూచించిన ప్రకారం జీతాలు ఇవ్వాలంటే ఈవిధంగా దీనిద్వారా 20 లక్షలో 30 లక్షలో, 40 లక్షలో రాబట్టి సమన్వయం చేసుకోవచ్చు వారు నాలుగు కోట్లు అవుతుంది అన్నారు నాలుగు కోట్లు గాకపోయినా, మూడు కోట్లో లేక $2\frac{1}{2}$ కోట్లైనా ఇవ్వవలసి యుంటుంది కదా దీనిని ఎట్లో పూడ్చుకోవాలిగదా ఇది least offensive రెండింటిని సమన్వయ పరచినపుడు (తెలంగాణాలో sales tax హెచ్చించిన మాదిరి) ఈ taxation సందర్భంలో తెలంగాణాలో $1\frac{1}{2}$ పైసలు తగ్గించడం మంచిదని భావించాము దీనికి యింత opposition వస్తుందని అనుకోలేదు అయితే opposition చెప్పినది ఒక్కటైనా ఒప్పుకొనమని ఓబులరెడ్డిగారు అన్నారు వారిది కొత్తగా ఏర్పడిన opposition కాబట్టి వారు చెప్పింది కొంచెం ఒప్పుకుందామని అనిపించింది. అయితే అది ఈ సందర్భంలోకాదు ఇంకాఎప్పుడైనా అంగీకరించవలసివస్తే తప్పకుండా అంగీకరిస్తాను ఇప్పుడు మాత్రం, దీనిని అందరూ ఏకగ్రీవంగా అంగీకరించవలెనని కోరుతున్నాను

*Mr Speaker* The question is ·

"That the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) (Andhra Pradesh Amendment) Bill, 1959, be read a first time "

The motion was adopted.

*Sri N Sanjeeva Reddy* Sir, I beg to move .

"That the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) (Andhra Pradesh Amendment) Bill, 1959, be read a second time "

(*Pause*)

*Mr. Speaker* · The question is

"That the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) (Andhra Pradesh Amendment) Bill, 1959, be read a second time"

The motion was adopted

*Clause 2*

*Sri N Sanjeeva Reddy* Sir, I beg to move

'Before the words 'shall be substituted', *insert* the following, namely –

'and for the words' at the rate of three naye paise in the rupee', the words 'at the rate of six naye paise in the rupee'

*Mr Speaker* Amendment moved.

*Sri N Sanjeeva Reddy* ఇదికూడా, Pay Committee వారు lorries పైన increase చెయవచ్చును అని చెప్పిన సలహాపైన చేసిన అమెండ్మెంట్ కొద్దిగా lorries పైన ఎక్కువ చేస్తున్నాము Passengers కు ఏమి సంబంధంలేదు

*Mr Speaker* The question is

"Before the words 'shall be substituted', *insert* the following, namely –

'and for the words' at the rate of three naye paise in the rupee', the words 'at the rate of six naye paise in the rupee'

The amendment was adopted

*Sri Vavilala Gopalakrishnayya*. Sir, I beg to move,

"In line four of clause 2 for the words 'five naye paise' substitute the words 'four naye paise'.

*Mr Speaker* Amendment moved

*Sri Vavilala Gopalakrishnayya* అధ్యక్షా ఇందులో 5 న. పై అని ఉన్నచోట 4 న పై ఉండాలనే సవరణ ఉపపాదిస్తున్నాను మా జిల్లాలో భట్టి పోలు తీర్పు అని ఉన్నది ఇద్దరు పోట్లాడుకుంటూంటే– ఒకరిది పెద్ద మొత్తము, ఒకరిది చిన్న మొత్తము అయినప్పుడు–యీ ఇద్దరి మొత్తముల మధ్యలో కలిపి పంచుతారు ఈ విధమైన పరిష్కారాన్నే గోదావరి జిల్లాలో 'తునితగాదా' అంటారు. ఈవిధంగా ఈ tax కూడ మధ్యే మార్గంగా తెచ్చిపెట్టడం సమంజసం కాదు.

రెండవ విషయం— Pay Committee యొక్క సిఫార్సుల ప్రకారం అమలు జరపడానికి కావలసిన ప్రాతిపదికగా మొదట ఈ పన్ను వేస్తున్నామని అంటున్నారు Pay Committee సిఫార్సుల విషయం ఆలోచిస్తే, దానివలన తమకు పెరిగేదేమి లేదని N G Os calculate చేసి చెబుతున్నారు ఇంకా తగ్గుతుందేగాని పెరిగేదిలేదు—అంటున్నారు Pay Committee చేసిన సిఫార్సుల ప్రకారం వారికెవరికి ప్రయోజనం లేకపోగా ఈ అదనపు tax ద్వారా ఎక్కువ వచ్చేదికూడా లేదు నాలుగుకోట్ల రూపాయలు రాదు చివరకు దీనివల్ల ప్రయోజనం లేకపోగా N G Os ను ప్రజలు తిట్టడానికి యిది ఉపయోగపడుతుంది

తెలంగాణా, ఆంధ్రకు emotional integration కావాలనేదానికి ఈ సవరణ అంటె ఒకవిధంగా సంతోషిస్తాను తెలంగాణాలో యిదివరకు 0—1—0 ఉన్నదానిని కొంత తగ్గిస్తున్నామంటే సంతోషమేగాని, అది వారుకూడా ప్రతిరోజు జ్ఞాపకం పెట్టుకునేటట్లు ఉండాలి ఇంతవరకు ఆంధ్రలో ఎంత ఎక్కువ tax ఉంటే, అదే తెలంగాణాకు అన్వయిస్తూ వచ్చాము ఇక్కడఉన్న తక్కువ రేటు అక్కడి వారికి అన్వయిస్తే విశాలాంధ్ర వచ్చినందుకు అందరూ సంతోషించువారు

ఈ taxes, యజమానులకు ఎంతైనా వేయండి, అది మేము అడగదలచుకొనలేదు మద్రాసులో భాగంగా ఉన్నప్పటి taxation ప్రకారం ఆంధ్రలో ఈ నాడు అమలు జరుగుతున్నది చాల highest taxation, ఇంత taxation ఉన్నప్పటికీ, 10 వేల రూపాయల బస్సును , యజమానులు ఒక లక్ష రూపాయలు పెట్టి కొంటున్నారంటే, వారికి ఎంత లాభం వస్తున్నదో ఆలోచించండి ఇది ఒక పెద్ద tax కాదు అనిపిస్తుంది వారిమీద యింకా tax వేయడానికి ప్రభుత్వం భయపడుతున్నదేమో గాని, నా అభిప్రాయంలో యింకా tax వేసి వారినుంచి వసూలుచేసినా చిక్కులేదు

బస్సుల నేషనలైజేషన్ వచ్చిన తరువాత ప్రజలకు ఉత్సాహం కలిగి రైలు ఎక్కే ప్యాసెంజర్సు తగ్గిపోయి బస్సులలో రావడంవల్ల, ఆదాయం పెరుగుతోంది. 4 నయాపైసలు చేయాలని నేను సవరణ యిచ్చాను. ఇవాళ ఆంధ్రరాష్ట్రంలో వసూలు చేస్తున్న రేటు యథాతథంగా కరెక్టుకాదు. 12 మైళ్ళు వడిస్తే 12 మైళ్ళమీద calculate చేస్తే 0—1—0 ఎక్కువ అవుతుంది, 7½ న పై నుంచి 4 న పైసలు చేస్తే 12 మైళ్ళు అయిన తరువాత 0—1—0 ఎక్కువ అవుతుంది. అది సర్దుకో వచ్చును. ప్రతిదానికి round figure కావాలంటున్నారు ఆంధ్రపత్రిక 6 నుంచి 7 న. పైసలు చేశారు, హిందూ 12 నుంచి 13 న. పైసలు చేశారు ఇదంతా సామాన్య జనంమీద పడుతోంది, ఈ నయాపైసల round figure విధానంవల్ల

ప్రజలకేమీ తగ్గడంలేదు. అదేవిధంగా round figure కొరకు కొంచెం పెంచినామని ముఖ్యమంత్రిగారు అంటున్నారు. అందువల్ల 12 మైళ్ళు ప్రయాణం చేసినవాడు యింకా కొంత ఎక్కువ ఇవ్వవలసి వస్తుంది. round figure కు కూడా అన్యాయం అవుతుంది కాబట్టి 4 న. పైసలు అని పెట్టాను.

దేశంలో పన్నుల విధానం చూస్తే రోజురోజుకు పెరుగుతున్నది. మన రాష్ట్రము బడ్జెటుకు నాందీసూచకంగా పన్నుల విధానం ప్రారంభం అవుతోంది. అయితే ప్రజలకు యిస్తున్న సౌకర్యాలు చాలతక్కువ. ఈ మోటారుపన్ను పాసెంజర్లకు ఉపయోగపడాలి. ఆంధ్రప్రాంతంలో bus stands కు పోతే అది బందిలిదొడ్డో ఏమిటో, తెలియదు. వర్షంలోను, ఎండలోను ప్యాసెంజర్లు నానా బాధలు పడుతున్నారు. టిక్కెట్టు కొనుక్కోవాలంటే ఎంతోబలం ఉన్నవాడు ముందుకు తోసుకుపోయి కొనుక్కుంటాడు. ఆడవారైనా, గర్భిణీస్త్రీలైనా ముందుకు నెట్టుకు పోలేక నిలబడలేక క్రిందపడడం తిరిగి పోవడం జరుగుతోంది. నేషనలైజేషన్ విధానం అమలు జరుపుతున్నప్పుడు ఈ అవ్యవస్థ పరిస్థితులలో మార్పు తీసుకురావాలి. ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాలు కలిగించాలి. టిక్కెట్టు కొనుక్కోవాలంటే ముందువచ్చినవారు క్రమంగా వరుసగా క్యూలో నుండాలి. కొనుక్కునేందుకు ఏర్పాటుఉంటే అందరికీ కష్టంలేకుండా టిక్కెట్లు దొరికే అవకాశం ఏర్పడుతుంది. బస్సుల యూనియన్ అయినచోట్ల కొంచెం జాగ్రత్తగా చేస్తున్నారు. కాని యూనియన్లను బలపరచమని చెప్పను. నేషనలైజేషన్‌లో ప్రయాణీకులకు ఎక్కువ సౌకర్యాలు ఉండాలి. వర్షమువస్తే, ఎండవస్తే wait చేయడానికి వసతిలేదు. సమయ ప్రకారం బస్సులు నడవాలి. పోలీసు జబర్దస్తీ తగ్గాలి. త్రాగేందుకు మంచినీటి సౌకర్యం కలుగజేయాలి. మద్రాసు రాష్ట్రంలో బస్‌స్టాండ్సు చూస్తే, అవి high class platforms లా ఉంటాయి. మద్రాసురాష్ట్రంలో ప్రయాణీకులు పొందుతున్న సౌకర్యాలు ఆంధ్రలో పొందుట లేదు. ఇది efficiency యా, inefficiency యా లేక డబ్బు వసూలుచేసే పద్ధతి అనుకుందామా? నేషనలైజేషన్ చేస్తున్నప్పుడు ప్రజల సౌకర్యాలుకూడా దృష్టిలో పెట్టుకోవాలి. ఈ రెండు ప్రాంతాల taxation విధానం సమన్వయం చేయాలనుకుంటున్నాము గనుక, తెలంగాణాలో తగ్గిస్తున్నందుకు సంతోషిస్తూ నా సవరణ 4 నయాపైసలకు అంగీకరించవలెనని మొత్తంగా తగ్గిస్తే అందరూ సంతోషిస్తారని మనవి చేస్తున్నాను.

*శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు: అధ్యక్షా, గోపాలకృష్ణయ్యగారు మూవ్ చేసిన సవరణను బలపరుస్తూ రెండు మూడు విషయాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి తెస్తున్నాను. "రెండు ప్రాంతాలలోని రేట్లు సమన్వయంచేస్తూ 6 నయాపైసలు

పెట్టాము ఈనాడు తెలంగాణా ప్రాంతంలో పదిన్నర పైసలుంటె 5 నయాపైస లకు తగ్గించాము" అని ముఖ్యమంత్రిగారు చెప్పారు దీనివల్ల తెలంగాణాప్రాంతంలో తగ్గేది బహు కొంచెం మాత్రమే తెలంగాణాలో ఆంధ్రలో ఒకే రేటు ఉండాలనేది మా కోరిక ఒకేరేటు ఉండాలంటే, ఆంధ్రలో వున్నరేట్లను ఎక్కువచేయటమా అని అడుగుతున్నాను రెండు ప్రాంతాలలోను ఒకే రకంగా, న్యాయమైన రేటు నిర్ణయించటానికి ఎందుకు ఆలోచించలేదని అడుగుతున్నాను మన ప్రక్కనవున్న మద్రాసురాష్ట్రంలో బస్సురేట్లు చాలా తక్కువగా వున్నవి మనం మద్రాసులోని శాసనాలను, మద్రాసులో ఉన్నటువంటి ప్రాక్టీసును ఇక్కడ పెడుతున్నాము మనకు కొన్నికొన్ని ఇబ్బందులు కలిగించే మద్రాసు రాష్ట్రంలోని ప్రాక్టీసులు ఇక్కడకు తీసుకువచ్చి ఇక్కడవారిపై రుద్దుతున్నాము. కాని, అక్కడవున్న సదుపాయాలను ఇక్కడ కల్పించటానికి అనుక్షణము వ్యతిరేకి స్తున్నాము ఇందాక, గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు మద్రాసుస్టేటులో బస్సు ఆపరేటర్స్ ప్రజానీకానికి ఎక్కువ సౌకర్యాలు కలుగజేస్తూ, మైలుకు అర్ధణా చొప్పున మాత్రమే బస్సురేట్లు వసూలుచేసి యీ రోజున బస్సులు నడుపుతున్నారు, కాని ఇక్కడ ప్రభుత్వంవారు బస్సురేట్లను ఎందుకు ఎక్కువ చేయవలసివస్తున్నదో నాకు అర్థం కావటంలేదు మంత్రిగారు కొన్ని కారణాలు కల్పించి చెప్పారు వారు పేకమిటీ రికమెండేషన్స్‌వల్ల బస్సురేట్స్ పెంచవలసివస్తుందని చెప్పారు ఆ విధంగా చూచుకొన్నా, యీనాడు మద్రాసురాష్ట్రంలో ప్రతి ఒక యస్. జి. ఓకు 17 రు.లు పెంచారు వారికి 17 రు లు పెంచారు కాబట్టి, అక్కడ బస్సురేట్లు పెంచుటకు ఇక్కడ మాదిరిగా ఆలోచించుటలేదు పోనీ బస్సుడ్రైవర్స్‌కు కండక్టర్సుకు తెలంగాణాలో ఇచ్చేజీతాలయినా ఆంధ్రలో ఇస్తున్నారాఅంటే లేదు. వారికి తెలంగాణా జీతాలు ఇవ్వటానికి అంగీకరించరు ఆంధ్రలో పూర్వం వున్నటువంటి తక్కువ జీతాలు ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్నారు వారికి కూడ తెలంగాణా జీతాలిచ్చి వారి జీతాలను రెండు ప్రాంతాలలో సమానంగా ఇంటిగ్రేట్ చేయాలనే ఆలోచన మంత్రివర్గానికి కలగటంలేదు ఇదివరకు తెలంగాణాలో, ఎంతో ఆలోచించి డ్రైవర్స్ కండక్టర్స్ ఎఫిషియంట్‌గా పనిచేయాలంటే, ఎంతజీతం వారికి ఉండాలో సైంటిఫిక్‌గా ఆలోచించి, వారికి ఆ జీతం ఏర్పాటుచేశారు ఆ విధంగా నిర్ణయించిన తెలంగాణా జీతాన్ని కాదని, ఆంధ్రలో ఉన్నటువంటి తక్కువ జీతాన్ని, ఏవిధంగాను జీవించటానికి సరిపోనటువంటి జీతాలను తెలంగాణా ప్రాంతంలోకూడ రుద్దు తున్నారు. ఈ విధంగా ఇంటిగ్రేషన్ జరుగుతున్నట్లు మనకు ఖచ్చితంగా కను పిస్తున్నది రెండు ప్రాంతాలలోని ప్రజానీకానికి ఇబ్బంది కలుగని విధంగా వారి జీతాల ఇంటిగ్రేషన్ జరగాలని అందరూ కోరుతున్నారు మన పేకమిటీ ఒకొ

...రికి రూపాయి, అర్ధరూపాయి చొప్పున పెంచిన పద్ధతిలో కాకుండా ప్యాసింజర్లమీద ప్రతి మైల్‌కు 1 పైసా పెంచండి. బస్సురేట్లను పెంచాలిగాని ... చెయ్యాలి గాని ఆలోచించకుండా సైంటిఫిక్ పద్ధతిమీద కాక బ్లాంకెట్ బేసిస్ అవుతున్నది మనం చూస్తున్నాము. పేదవారిమీద అధికంగా తెలంగాణావారిని దృష్టిపెట్టుకొనటానికి ఆంధ్రాలో కొద్దిగా రేట్లు పెంచదలుచున్నామని ఎవరో కొందరు వాదనలు చేసి యీనాడు బస్సురేట్లను పెంచటానికి పూనుకొని ... ప్రైవేటు ఆపరేటర్సుకు వచ్చే లాభాలనుచూస్తే, అసలు రేట్లు పెంచటానికి అవకాశంలేదు. ఆపరేటర్సుకు వచ్చే ఆదాయాన్ని లాక్కోవాలని ప్రభుత్వానికి ఆలోచన ఉంటే అందుకు వేరేమార్గాలు ఆలోచించండి. వేరే ఇతర మార్గాలు ఆలోచించి బస్సు ఆపరేటర్ల ఆదాయాన్ని తగ్గించటానికి యీ ప్రభుత్వం పూనుకోరాదు. కాని, పాసింజర్లమీద ఎక్కువ పన్ను వేయటానికి యీప్రభుత్వం పూనుకొని ఎందుకు రావటం జరుగుతున్నది. ఇంటిగ్రేషన్ దృష్ట్యా చూచినా, మన పక్కనున్న మద్రాసు రాష్ట్రంలో వున్న పరిస్థితి దృష్ట్యా చూచినా, గోపాలకృష్ణయ్యగారు ఇచ్చిన సవరణ సమంజసంగా ఉన్నది. దానిని ఆమోదించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. చెన్నారెడ్డి (వికారాబాద్-జనరల్): అధ్యక్షా, రెండు నయాపైసలకు బదులు 1 నయాపైసలు చేయాలనే సవరణను బలపరుస్తున్నాను. నిజానికి రెండు ప్రాంతాలలోని రేట్లను సమన్వయపర్చాలనే ఉద్దేశంతో ఎవరూ ఏకీభవించకుండా ఉండలేరు. రెండు ప్రాంతాలలోని రేట్లను సమన్వయం చేయాలనే దానిని అందరూ అంగీకరిస్తారు. మనం అనేక విషయాలలో సమన్వయం సాధించటానికి ప్రయత్నం చేస్తున్నాము. అయితే యీ సమన్వయం చేయటంలో సేల్స్‌టాక్సుకు ఒక రకమైన పద్ధతి కోర్టుస్టాంప్‌డ్యూటీ పెంచేటప్పుడు ఒక పద్ధతి అవలంబిస్తున్నారు. ఎక్కువ ఉన్న రేట్లను తెలంగాణాకు కూడ వర్తింపజేసి, మొత్తం రాష్ట్రం అంతటా సమానంగా చేసి అది మన ఇమోషనల్ ఇంటిగ్రేషన్ ఉపయోగపడుతుందని అనుకొంటున్నాము. ఇమోషనల్ ఇంటిగ్రేషనా, లేక ఇమోషన్ పెంచటమా అనేది రెండు సంవత్సరాల అనుభవం అందరికీ చెబుతున్నది. ఇప్పుడు ఆంధ్రలో ఇమోషన్ పెంచాలనే ఉద్దేశంతో ఇది జరుగుతోందేమోనని నాకు అనిపిస్తోంది. ఈ నాడు బస్సు యజమానులు నేషనలైజేషన్‌కు వ్యతిరేకత చూపిస్తున్నారు. దేశం, జాతి క్షేమం, ప్లాను — ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని, నేషనలైజేషన్ తప్పకుండా చేయాలని మనం అనుకున్నాము. అయితే నేషనలైజ్ చేస్తూ, బస్సురేట్లను పెంచి, పాసింజర్లుకూడ నేషనలైజేషన్‌కు వ్యతిరేకమయ్యేదానికి అవకాశం ఇవ్వకూడదని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం యీ విషయాన్ని తప్పకుండా దృష్టిలో పెట్టుకోవలసిన

అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను, వారికో కూడ ఇమోషన్ కలిగించి "ఎందుకురా, ఈ నేషనలైజేషన్? ఎందుకు ఈ తెలంగాణాలో మేము కలవటం జరిగింది? మాకు ఉన్న రేట్లతో మేము సరిపెట్టుకొంటే బాగుండేది" అనే ఆలోచన వారిలో ఏర్పడకుండా ఉండేవిధంగా, ఈ 5 నయాపైసలను నాలుగు నయాపైసలకు మార్చాలని గోపాలకృష్ణయ్యగారు పెట్టిన సవరణ బలపరుస్తూ, దానిని మంత్రిగారు ఆమోదించాలని కోరుతున్నాను అసలు, యీనాడు ఆంధ్రలో ఉన్న రేటు సరిగా 4 నయాపైసలు కాదు ఇప్పుడు అక్కడ ఉన్న రేటు మూడు నయాపైసలపైన కొంత భాగం అవుతుంది దానిని రౌండువేస్తే నాలుగు నయాపైసలకు సరిపోతుంది దానిని రౌండుచేస్తె ఐదు నయాపైసలకు ఏవిధంగానూ సరిపోదు ఇప్పుడు 5 నయాపైసలను ఏ విధంగా నిర్ణయించారో, ముఖ్యమంత్రిగారు చేసిన ఉపన్యాసమువల్ల నేను అర్ధం చెసుకోటానికి వీలుపడలేదు మనం ఏదిచేసినా — తక్కువలో తక్కువన్నా చేయాలి లేదా ఎక్కువలో ఎక్కువన్నా చేయాలి ప్రభుత్వానికి డబ్బు కావాలంటే, మనప్లాను ప్రకారం పనులు జరగాలంటే, మొత్తం రెండు ప్రాంతాలకు కలిపి 96 కోట్ల రూపాయలయొక్క కమిట్‌మెంట్‌కు మనం ఆనాడు ప్లానింగ్ కమిషన్‌కు ఒప్పుకున్నాము ఒకసారి ఆర్థికమంత్రిగారు తమ ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు 96 కోట్ల రూపాయల యొక్క కమిట్‌మెంట్‌కు బదులు, ఇప్పుడు చేస్తున్నటువంటి ఇంక్రీజ్‌డ్ టాక్సేషన్‌వల్ల 15 16 కోట్లవరకు పెరిగిపోతుందని వారు ఇదివరకు చెప్పారు పేకమిటీ రికమెండేషన్స్ వల్ల ఖర్చు పెరుగుతుందిగనుక, బస్సు రేట్లు 5 నయాపైసలకు పెంచుతున్నామన్నారు పేకమిటీ రికమెండేషన్స్ గురించి ఇప్పుడు నేను చెప్పదలచుకోలేదు పేకమిటీ రిపోర్టును చర్చించుటకొరకు, మీదూ ప్రభుత్వం వారు అవకాశం కలుగజేస్తే మంచిదని నేను భావిస్తున్నాను ఇమోషనల్ ఇంటిగ్రేషన్ దృష్ట్యాగాని, ఎడిషనల్ కమిట్‌మెంట్స్ దృష్ట్యాగాని, ప్లాను కమిట్‌మెంట్ దృష్ట్యాగాని, యీనాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి టాక్సేషన్ కొరకు హల్ట్ చేసుకోవలసిన పరిస్థితి వచ్చిందని మాత్రం నేను సవినయంగా మనవిచేస్తున్నాను ఈనాడు వారికిచ్చిన కమిట్‌మెంట్‌కు అదనంగా రెండింతలు పెరిగిపోతున్న యీ కాలంలో, ఇటువంటి చిన్న చిన్న పన్నులవల్ల, 50 లక్షల రూపాయలు రావచ్చును లేదా 20 లక్షల రూపాయలు రావచ్చును. అది వేరు విషయము అసలు మన యాటిట్యూడ్ ఏమిటి? మన ఎప్రోచ్ ఏమిటి అన్నది దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను ప్రభుత్వం ప్రజలలో నేషనలైజేషన్‌కు వ్యతిరేకభావం కలిగించకూడదు. ఒక పరిశ్రమను నేషనలైజ్ చేసినపుడు, దాని ఎడ్మినిస్ట్రేషన్‌లో కొన్ని లోటుపాట్లు తప్ప

కుండా జరుగుతాయి ఒక వ్యక్తికి ఐదుల గవర్నమెంటు నడుపుతున్నప్పుడు కొన్ని లోటుపాట్లు జరుగుతాయి మనం అన్ని లూపుహోల్స్‌ను ప్లగ్ చేసుకోవాలము. అటువంటప్పుడు యీనాడు మనం రేట్లను ఎక్కువచేస్తే, ప్రజాభిప్రాయాన్ని మనం ధిక్కరించినవారం అవుతాము ఆంధ్రలో రేటును 4 నయాపైసలు వేసి, దానిని తెలంగాణాకు అప్లయిచేస్తే, అప్పుడే అది ఇమోషనల్ ఇంటిగ్రేషన్‌కు ఉపయోగ పడుతుంది ప్రభుత్వం యీ విషయాన్ని గురించి తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను ఎప్పటికప్పుడు టాక్సులను పెంచే అవసరం లేదని చెబుతున్నాను నేను ఒక విషయాన్ని ప్రభుత్వానికి చెబుతున్నాను నేను ప్రతిపక్షంలోఉండి, (అపోజిషన్ సేక్‌గా) యీ విషయాన్ని చెప్పటంలేదు రెండు సంవత్సరాలకు పూర్వం ప్రభుత్వపక్షంలో కూర్చుని నేను బడ్జెటు చర్చ సందర్భంలో మాట్లాడుతూ ఇదే విషయాన్ని చెప్పాను ఇదే విషయాన్ని ఇప్పుడుకూడ చెబుతున్నాను మీరు టాక్సేషన్‌ను పెంచాలనుకొన్నప్పుడు మొదట అన్ని పార్టీలవారిని సంప్రతించటానికి పూనుకొంటె మంచిది బడ్జెటు పెట్టక పూర్వం ప్రభుత్వం అన్ని పార్టీలవారితో ఎకనమిక్ ఎక్స్‌పర్ట్స్‌తో సంప్రతిస్తే బాగుంటుంది ఒక రెగ్యులర్ అసెంబ్లీకమిటీని పెట్టండి అపోజిషన్ పార్టీలలో ఉండే కొందరిని ఎకనమిక్ ఎక్స్‌పర్ట్సుని ఆ కమిటీలో వేసి, టాక్సేషన్ ఏ పద్ధతిలో తీసుకోటానికి వీలుంటుందో అందరూ కలిసి ఆలోచించేందుకు అవకాశం కలుగజేయవలసిఉన్నది ఆ విధంగా అసెంబ్లీ ఒక కమిటీని ఏర్పాటుచేస్తే, అందులో మేము తప్పనిసరిగా సూచనలు చేయడానికి అవకాశం ఉంటుంది నేను రెండు సంవత్సరాల క్రితమే యీ సూచన చేశాను కాబట్టి అటువంటి కమిటీని వేసి టాక్సేషన్ పద్ధతులను ఆలోచించవలసిందిగా ముఖ్యమంత్రిగారికి నేను సగౌరవంగా మనవిచేస్తున్నాను ఈ విధంగ ఒక కమిటీని ఏర్పాటుచేయటానికి పూనుకొంటే, రైతులకు, పేదప్రజలకు కష్టం కలిగించకుండా ఏవిధంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయో, పరిశీలించి, ఆ విధంగా టాక్సులు వేయటానికి వీలుంటుంది ప్రజలకు మేలు చేయటానికి ప్రజలకు సౌకర్యాలు కలుగజేయటానికి ప్రభుత్వంతోపాటు మేముకూడా (అధికారంలో కాదు, ప్రజలకు సేవ చేయటంలో) భాగస్వాములుగా ఉండగలమని నేను సవినయంగా ముఖ్యమంత్రిగారికి హామీఇస్తూ, వావిలాల గోపాలకృష్ణయ్యగారు ప్రవేశపెట్టిన సవరణను బలపరుస్తున్నాను.

*శ్రీ ఎన్. సంజీవరెడ్డి: అధ్యక్ష మహాశయా, General discussion లో ఏ points అయితే raise చేశారో, ఇప్పుడుకూడ అవే points raise చేశారు వెన్నారెడ్డిగారు concrete suggestion ఒకటి యిచ్చారు మమ్మల్ని ఒక కమిటీ క్రిందవేస్తే taxation measures ఏవో ఆలోచించి బాధ్యతగా

సంహా యిస్తామన్నారు I must thank him and congratulate him. ఇటువైపుకి ఉన్నప్పుడు ఈ సంహా యిచ్చాను అన్నారు ఇటువైపుకి ఉన్నప్పుడు ఉత్సుతంగా చెప్పేవారు ఇప్పుడు చాల బాధ్యత కలిగిన సలహా యిస్తామన్నారు దానికి నేను వారిని అభినందిస్తున్నాను Finance Minister గారు వచ్చిన తరువాత దీనిని గురించి ఆలోచించి తప్పకుండా అనింగా చేయవచ్చు Finance Minister Chairman గా నయుగురు, అయిదుగురుతో ఒక కమిటీనివేసి tax measures ను గురించి ఆలోచించడానికి ఏలాంటి అభ్యంతరం లేదు ఈ arguments కు మొదటే సమాధానం చెప్పాను ప్రపంచములో democracy లో Government యొక్క taxation proposals ను opposition పార్టీవారు accept చేసినట్లు యింతవరకు ఎక్కడా వినలేదు 4 నయా పైసలు అని పెట్టినట్లయితే 3½ కు తగ్గించమని గోపాలకృష్ణయ్యగారి amendment తప్పకుండా వచ్చేది దానికేమి సందేహంలేదు దీనిని గురించి ఎంతో ఆలోచించాం, చర్చించాం Reasonable గా ఉన్నదనుకున్నాం 5 నయా పైసలు అక్కడ హెచ్చుకాకుండా యిక్కడ తగ్గుకాకుండా మధ్యరకంగా ఉన్నదనుకుంటాను దీనిని అందరు ఏకగ్రీవంగా ఆమోదిస్తె బాగా ఉంటుంది గోపాలకృష్ణయ్యగారు తమ amendments ను ఉపసంహరించుకుంటే బాగుంటుంది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఉపసంహరించుకోడానికి కారణం ఏమిటో వారు చెప్పలేదు కనుక నేను ఉపసంహరించ దలచలేదు

*Mr Speaker* The question is

"In line four of clause 2 for the words 'five naye paise', substitute the words 'four naye paise'

The amendment was negatived.

*Sri R. Narayana Reddy* I demand a division, Sir

The House divided

Ayes 33 Noes 100

The amendment was negatived.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : నేను వారికి ఒక సలహా చెపుతాను అది విన్న తరువాత వారు amendment move చేయక పోవచ్చు. ఇప్పుడు మనం 5 N. P అని pass చేశాము. ఇది Bus owners కు మిగిలిపోతుంది. వారి

amendment లో 5 N P నుంచి 6 N P చేయమన్నారు అంటే మిగిలినది అంతా Bus owners కే వదిలిపెడతామన్నమాట ఇప్పుడు మనం 5 న పైలని accept చేసినందువల్ల Bus owner కు ఏదో కొంచెం ఎక్కువే వస్తుంది ఇప్పుడు మళ్ళీ amendment move చేస్తే "అంతా నీవే ఉంచుకో ప్రభుత్వానికి ఏమి చెల్లించవద్దన్నట్లు అవుతుంది

*Sri S Jagannadham* Sir, I beg to move

"In line 5 of Clause 2, for the words 'twenty naye paise in the rupee', substitute the words 'six naye paise in the rupee'

*Mr Speaker* Amendment moved

శ్రీ ఎస్ జగన్నాధం Minister గారికి clarify చేయమని అడిగినప్పుడు వారికి అనుమానం తోచింది ఇది ఒక పన్నా, రెండు పన్నులా అని అనుమానంతోచి తరువాత సరిదిద్దుకున్నారని మంత్రిగారు చెప్పారు నేను చెప్పే point మీద దీర్ఘంగా ఆలోచించాలని మంత్రిగారిని కోరుతున్నాను ఆంధ్ర ప్రాంతంలో ఉన్నరేట్లు, తెలంగాణా ప్రాంతంలో ఉన్నరేట్లు సమానం చేయడమే నిన్నటి బిల్లుయొక్క ఉద్దేశ్యం 1939వ సంవత్సరం చట్టానికి amendment యిది ఆంధ్రలో ప్రస్తుతం మైలుకు 7½ పైసలరేటు ఉన్నది తెలంగాణాలో 10 పైసలు ఉన్నది ఇప్పుడు ఈ బిల్లువల్ల ఆ 10 పైసలు ఆంధ్ర ప్రాంతానికి వర్తింప చేస్తున్నారన్నమాట నిన్నటి amendment ప్రకారం ఆంధ్ర ప్రాంతంలో 7½ పైసలు చెల్లించేది యికనుంచి 10 పైసలు చెల్లించవలసి వస్తుంది ఆంధ్ర ప్రాంతంలో 80 మైళ్ళు ప్రయాణం చేసేటటువంటి ప్రయాణీకుడు మూడు రూపాయలు చెల్లిస్తూఉంటే నిన్నటి amendment ప్రకారం 4 రూపాయలు చెల్లించవలసి వస్తుంది అది 1939వ సంవత్సరం చట్టానికి amendment. ఇదంతా ఒకటే బిల్లు రెండు పన్నులు కావని ముఖ్యమంత్రిగారు చెబుతున్నారు మొదట 1952వ సంవత్సరములో మదరాసు రాష్ట్రములో ఈ చట్టమును తీసుకవచ్చారు అందులో అప్పటివరకు ప్రయాణీకుడు చెల్లిస్తున్న రేటుపైన రూపాయికి అయిదు పైసలు చెల్లించాలని చెప్పారు అదే simple గా చెప్పాలంటే Su charge Act ఆ చట్టానికి యిప్పుడు మరల సవరణ తీసుకవస్తున్నారు దీనిప్రకారం అయిదు నయాపైసలనుండి 20 నయాపైసలు కాబోతున్నది 1939లో చేసిన చట్టంప్రకారం మైలుకు 7½ పైసలు వున్నదానిని 10 పైసలకు పెంచారు ఒకప్రక్క 1952 చట్టం ప్రకారంవున్న అయిదు నయాపైసలను 20 నయాపైసలు చేయబోతున్నారు మరొక ప్రక్క దీనివలన ఆంధ్ర ప్రాంతంలో నిన్నటివరకు 80 మైళ్ళు ప్రయాణించే

ప్రయాణీకుడు 3 రూపాయలు చెల్లించేదానికి బదులు నాలుగు రూపాయలు చెల్లిస్తున్నాడు 20 నయాపైసలు చేయడంవలన అదనంగా 60 నయాపైసలు వసూలు చేయవలసివస్తుంది మొత్తం 1–60 నయాపైసలు ప్రయాణీకుడు అదనంగా భరించవలసి వుంటుంది

There are two different bills-not one bill As per these two bills we have to pay additional taxation, one as per the amendment moved yesterday, i e the increase of 1½ naye paise per mile and this is altogether a different bill i e the amendment of the Surcharge Act of 1952 These are two different bills under which we have to pay additional taxes

ఈ సవరణ వలన పూర్వం 3 రూపాయలు చెల్లించే ప్రయాణీకుడు యిప్పుడు 4–60 నయాపైసలు చెల్లించ వలసివస్తుంది సమానత్వం ధర్మమేకాని సమానత్వం వలన ప్రయాణీకుడు చాల యిబ్బందికి గురి అవుతున్నాడు అందువలన యీ సవరణను గురించి మరొకసారి మంత్రిగారు ఆలోచిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను

*శ్రీ జి లచ్చన్న – శ్రీ జగన్నాధంగారు కొన్ని ముఖ్యమైన విషయాలు చెప్పారు ఇప్పుడు రేట్లు పెరిగిన దానివలన అదనంగావచ్చే ఆదాయం ఈక్లాజు లేకపోతే ఆపరేటర్సు పొందే అవకాశముందని మంత్రిగారు చెప్పారు జగన్నాధం గారు యిదివరకువున్న అయిదుపైసలు ఆరుపైసలుచేస్తే సరిపోతుంది అని సవరణను యిచ్చారు వారుచెప్పేదికూడ పాతవిధానాన్ని వుంచమని చెప్పడంలేదు పూర్వం నాలుగు పైసలు వున్నదానిని అయిదుపైసలు చేయడం వలన వచ్చినతేడా, యిప్పుడు అయిదు పైసలకు ఆరు పైసలునిచేయడం వలన వచ్చేతేడా సరిగావుంటుందో, లేదో యిప్పుడు సభ్యులు చెప్పే స్థితిలోలేరు. అందువలన యిదివరకు నాలుగుపైసలనుండి అయిదు పైసలు చేసినందువలన ఎంత తేడా వస్తున్నదో అంత తేడాకి యీసర్చార్జిని తిరిగి పెంచుతామనే పదప్రయోగంరీత్యా యీ సవరణను ప్రభుత్వం అంగీకరిస్తే బాగుంటుంది, అందువలన confusion వుండదని మనవిచేస్తున్నాను ఆవిధంగా చేయవలసిందిగా కోరుతున్నాను

*శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల). అధ్యక్షా శ్రీ జగన్నాధంగారు బహుశః ఆలోచించి తమ సవరణను ప్రవేశపెట్టి వుండలేదనుకుంటాను. ఎందుకంటే, పాతవి 7½ పైసలకు యిప్పుడు 10 పైసలకుపెంచుతున్నాం సరాసరిని నాలుగోవంతు బస్సు ఆపరేటరు చార్జీలమీద అదనంగా సంపాదించడానికి అవకాశం కలుగుతున్నది అంటే ప్రతి రూపాయకు ఒక పావలాచొప్పున అతను సంపాదిస్తాడు. తరువాత

మరలా సర్చార్జి పెంచాలని అయిదునుండి యిరవై పైసలు చేస్తున్నారు. అంటే యాత్రి యికి 0—2—6 మాత్రమే అదనంగా చెల్లించమంటున్నారు 25 నయాపైసలు కావడానికి దానికి యింకా 0—1—6 పెంచవలసిన అవసరముంది బస్సు ఛార్జీ మీద ఎంత పెరిగిందో అంత సర్‌చార్జి ప్రభుత్వానికి రావాలంటే అది 25 నయాపైసలు వుండాలి బస్సుఛార్జీల మీద పెంచిన మొత్తం సర్చార్జీ రూపేణా ప్రభుత్వానికి రావలసివుంది సరాసరి ప్రయాణీకుని నుండి బస్సు యజమానికి ఒక పావలా చేరితే అందులోనుంచి ఒకటి రెండు నయాపైసలు మొత్తంమీద చెల్లించమంటున్నాం యిది చాల తక్కువ అని గ్రహించాలి లెక్కలు వేయడంలో ప్రభుత్వ బస్సు యజమానులకు లాభం చేకూర్చవలయుననే దృష్టితో బహుశః యీ సవరణ పెట్టిందేమో ననిపిస్తుంది అందువలన ఈ సవరణను ఉపసంహరించుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను

శ్రీ యస్ జగన్నాథం అధ్యక్షా, ప్రిగడ కోటయ్యగారు చెప్పింది

మిస్టర్ స్పీకర్ మీరు మరల మాట్లాడడానికి అవకాశంలేదు

శ్రీ కె ఓబులరెడ్డి అధ్యక్షా, శ్రీ కోటయ్యగారు యీతేడాను బహుశ సర్చార్జీ అనుకుంటున్నారు సర్చార్జీవేరు అయిదునుండి 20 నయాపైసలకు సర్చార్జి పెంచారు అదీగాక $7\frac{1}{2}$ నుండి 10 నయాపైసలకు పెరుగడం వలన వచ్చే $2\frac{1}{2}$ పైసలు taxation లో ఎలాగూ కలిసివస్తుంది కనుక అదివేరు, యిదివేరు అదేయిది అనుకొని ప్రభుత్వోద్యోగులు లెక్కలువేయడంలో పొరబాటుపడినారు అని కోటయ్య గారు అనుకొంటున్నారు అది పొరబాటు 20 నయా పైసలు చొప్పున పెంచినందు వలన calculate చేసిచూస్తే మొత్తంమీద $2\frac{1}{2}$ నయా పైసలు అదనంగా వస్తుంది దీనిని operators పొందకుండా ప్రభుత్వమే తీసుకొనవలయునని వుద్దేశం

శ్రీ యస్ జగన్నాథం 'Statement of objects and reasons లో" .so that the additional revenue derived by the operators on account of the rise in the maximum fare specified above is paid to the Government"

మొదటిలో $7\frac{1}{2}$ నుండి 10 నయా పైసలు చేసినందువలన తరువాత అయిదు నుండి ఇరవై నయా పైసలు చేసినందువల్ల ఆపరేటరు పాసింజర్సునుండి అదనంగా వసూలు చేయవలసివస్తుందిగదా?

శ్రీ ఎన్. సంజీవరెడ్డి .. యూనిఫారం చేయడంవలన ఆశేషా వస్తుంది ఈవిధంగా యూనిఫారం చేయడంవలన తెలంగాణా ప్రాంతంలో ఛార్జీలు కొంత

తగ్గరాము యూనిఫారం చేసినందువలన అదనంగా వచ్చే ఆదాయాన్ని ఆపరేటరు పొందకుండా ప్రభుత్వానికి చెల్లించమని చెబుతున్నాం. అదే యిందులోని ఉద్దేశం ఇదివరకు నాలుగు పైసలా, ఐదు పైసలా అనే ఆలోచన వచ్చినప్పుడు బస్సుఓనర్సు పైన అదనంగా పన్నువేయండి వారు ఎక్కువలాభాలు పొందుతున్నారు అని ఏక గ్రీవంగా ఉపన్యాసాలు చేశారు ఇప్పుడు యీ క్యాలిక్యులేషన్స్ ప్రకారం వసూలు చేసే డబ్బును ప్రభుత్వానికి ఇవ్వమని అడుగుతుంటేకూడా అమెండ్‌మెంట్ పెడితే, ఎట్లా? దీనినిబట్టి బస్సు ఆపరేటర్సు గురించి సానుభూతితో ఆలోచించేవారుకూడా ఉన్నారన్నమాట మైలుకు ఏడున్నర నయా పైసలు, ఉన్నదానిని 9 నయా పైసలు చేశాము, పది నయాపైసలు కాదు పదిన్నరనుంచి 9 నయాపైసలకు తగ్గించాము దీనినిబట్టి ఒకటిన్నర నయాపైసలు ఆపరేటర్సుకు అదనంగా వస్తున్నది ఆ ఒకటి న్నర పైస కాలిక్యులేషన్ ప్రకారం అదనంగా వచ్చే డబ్బును ప్రభుత్వానికి ఇవ్వ మని అడుగుతున్నాము అంతేకాని ఇది అదనంగా పన్ను వేయడం కాదు సర్చార్జి కాదు బస్సు ఆపరేటర్సుమీద అదనపు పన్నులు వెయడంలేదు వారు అధికలాభాలు పొందుతున్నారు అని చెప్పినవారు ఇప్పుడు మైలుకు ఒకటిన్నర నయాపైసల చొప్పున అయినా ప్రభుత్వం తీసుకోడానికి అవకాశం ఇస్తే బాగుంటుంది ఇది ఎక్కువగా ఆలోచించడానికి కూడ అవకాశం లేదు ఇప్పుడు అమెండ్‌మెంటు ఇవ్వడం చాల పొరబాటు అని నా అభిప్రాయం ఎక్కువ వసూలుచేయడానికి బస్సు వారికి అవకాశం ఇచ్చి, ఆ అదనపు రాబడి మనం తీసుకోకపోతే ప్రజలపైన ఎక్కువ వెయడమెందుకు? ఈ అమెండుమెంటును ఉపసంహరించుకోవాలని కోరు తున్నాను

శ్రీ ఎస్ జగన్నాథం· ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఒకటే టాక్సు గాని రెండు టాక్సులులేవు అనేది నిజమయినట్లయితే నేను నా అమెండుమెంటును ఉపసంహరించుకుంటున్నాను కాలిక్యులేషన్స్ ప్రకారం ఆంధ్రలోని ప్రయాణీకులు రెండు పన్నులు చెల్లించనక్కరలేదు అంటున్నారు కనుక నేను నా సవరణను ఉప సంహరించుకొంటున్నాను

The amendment was, by leave of the House, withdrawn

*Mr Speaker* The question is:

That "clause 2, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 2, as amended, was added to the Bill.

### *CLAUSE 3*

*Sri N Sanjeeva Reddy*: I beg to move

"Add the following at the end-

'and in clause (b) of the said sub-rule, for the words 'twenty two rupees and fifty naye paise per month', the words forty five rupees per month' shall be substituted "

*Mr Speaker* Amendment moved

*Sri N Sanjeeva Reddy* Sir, it is only a consequential amendment arising out of the other amendment which has been accepted by the House

*Mr Speaker*: The question is

"Add the following at the end-

'and in clause (b) of the said sub-rule, for the words twenty-two rupees and fifty naye paise per month', the words 'forty five rupees per month' shall be substituted "

The amendment was adopted

*Mr Speaker* There is another amendment of Sri S Jagannadham to this clause, viz

"In lines 6 and 7 of clause 3 for the words 'fifty rupees per seat per quarter' substitute the words 'fifteen rupees per seat per quarter' " Does he wish to move it?

శ్రీ ఎస్ జగన్నాథం.— మొదటి amendment ను withdraw చేసుకొన్నాము కాబట్టి ఇదికూడ withdraw చేసుకొన్నట్లే అవుతుంది

*Mr Speaker* So the amendment is not moved

The question is:

"That Clause 3, as amended, do stand part of the Bill "

The motion was adopted

Clause 3, as amended, was added to the Bill

### *CLAUSE 1*

*Mr Speaker:* The question is:

"That Clause 1 do stand part of the Bill "

The motion was adopted

Clause 1 was added to the Bill

## PREAMBLE

*Mr Speaker* The question is

"That the Preamble do stand part of the Bill"

The motion was adopted

The Preamble was added to the Bill

*Sri N Sanjeeva Reddy* I beg to move

"That the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) (Andhra Pradesh Amendment) Bill, 1959 be read a third time and passed

*Mr Speaker* Motion moved

శ్రీ బి. శ్రీరామమూర్తి — అధ్యక్షా, ప్రభుత్వం ఏ బిల్లును ప్రవేశపెట్టి నప్పటికీ సామాన్యంగా ఒక సాంప్రదాయాన్ని అంగీకరించడం మంచిది ప్రతి బిల్లుకు కూడ స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జక్ట్స్ అండ్ రీజన్స్ ఉంటాయి అదేరకంగా ఫైనాన్షియల్ మెమొరాండం కూడ ఇవ్వడం సామాన్యమైన సాంప్రదాయం అవుతుంది ఆ బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు దానివల్ల ఏమాత్రం ఆదాయం ప్రభుత్వానికి వస్తుందనే విషయం కూడ శాసనసభముందు పెట్టడం చాల అవసరం ఆ రకంగా ఎన్ని పర్యాయములు కోరినప్పటికీ ప్రభుత్వంవారు ఇవ్వకపోవడం సబబుకాదు, సరైన పద్ధతికాదు ఇప్పుడు అయిపోయినదాని విషయం అట్టేబెట్టండి ఇకముందు ఏ బిల్లును ప్రవేశపెట్టినా ఫైనాన్షియల్ మెమొరాండం కూడ ఇవ్వడం చాలా అవసరం అవసరమైతే తమరుకూడ ఇన్‌సిస్ట్ చేయాలని ప్రార్థిస్తున్నాను.

ఇప్పుడు వేయబోతున్న పన్నువల్ల ఆంధ్రలో హెచ్చుభారం పడుతుందా, తగ్గుతుందా అనే విషయం ఉన్నది టాక్సేషన్ పాలసీ సౌండ్‌టాక్సేషన్ పాలసీ అయినట్లయితే చెప్పుకోదగినంత ఆదాయం ప్రభుత్వానికి వస్తేనే పన్ను వేయాలి. లేకపోతే పన్ను వేయాలని నిర్ణయించడం సబబుగాదు బహుతక్కువ ఆదాయం వచ్చే విషయాలలో పన్ను వేయడానికి తలపెట్టడం దూరదృష్టివున్న ప్రభుత్వం చేయవలసిన పని కాదు (ప్రపంచంలో రెండు వస్తువులు మాత్రం ఎప్పుడూ ఉంటాయి అని ఒకరు అంటారు) Two things are certain in the world One is tax and another is death ఆ రెండుకూడ నిజమే. టాక్సు ఎప్పుడూ ఉంటుంది, death కూడ ఎప్పుడూ ఉంటుంది అయితే death కు ఉన్నంత బరువును టాక్సు రూపంలో ప్రజలమీద వేసినట్లయితే సామాన్యులు తట్టుకోలేరని గుర్తించాలి. ప్రతిదానికి ఒక సీజను అంటూ

ఉన్నది అట్లాగే టాక్సుకు కూడ ఒక సీజను నిర్ణయించారు అదే రేపు వచ్చే బడ్జటు సీజను ఈ ప్రభుత్వానికి పన్నులు వేయడానికి సీజను అంటూ వేసు ఇంటిగ్రేషన్ ఆఫ్ లాస్ విషయం వచ్చినప్పుడల్లా అవసరపు పన్నులు వేయడం జరుగుతోంది ప్రభుత్వం వేయదలచుకుంటె పన్నులు వేయాలి లేకపోతే మానాలి కాని ఇంటిగ్రేషన్ ఆఫ్ లాస్ అనేదానిని ఒక సాకుగా సందర్భంగా తీసుకొని పన్నులు వేయడం మంచిది కాదని మనవిచేస్తున్నాను వెల్‌ఫేర్ స్టేట్ లక్ష్యాన్ని ప్రభుత్వం తీసుకుంటే ప్రజలకు కల్పించిన సౌకర్యాలు ఏమిటి ? సదుపాయాలు ఏమిటి ? ఇదివరకు వుండే సర్వీసెస్ కంటె బెటర్ సర్వీసెస్ కల్పించామా ? వీటన్నిటిని గురించి శాసనసభలో మాట్లాడుకునే అవకాశం ఏనాడైనా వస్తే ఆ రోజును సుముహూర్తంగా భావించడానికి అవకాశం వుంటుంది పన్నులు ఏ రకంగా వేయడానికి అవకాశం ఉన్నదో మార్గములు చూపించండి అని సభ్యులను ప్రభుత్వంవారు అడుగుతారు మార్గాలు మాత్రం శాసనసభ్యులు చూపించాలి వచ్చిన ఆదాయాన్ని మాత్రం ఎట్లా ఖర్చుచేయాలో ప్రభుత్వమె చూచుకొంటుంది ఇది సరైనవిధానం కాదు ఏ ప్రభుత్వం అయినా పన్నులు వేయకుండా నిర్వహించడం కష్టం పన్నులు వేసితీరాలి ఏ రకంగా పన్నులు వేయాలి, ఎంత మేరకు వేయాలి, వచ్చిన డబ్బును ఏ రకంగా ఖర్చుచేయాలి అనెవి మూడు ముఖ్యమైన విషయాలు ప్రభుత్వం ప్రజలనుంచి పన్ను తీసుకుంటే వారు అడిగిన సౌకర్యాలు గురించికూడ ప్రశ్నించే అవకాశం ఉంటుంది బస్ టికెట్ తీసుకొనేటప్పుడు బస్సుకోసం వెయిట్ చేసేటప్పుడు ఆ తరువాత ప్రయాణం చేసేటప్పుడు — ఈ మూడు సందార్భాలలోవున్న అనేక ఇబ్బందులను గురించి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు చెప్పినారు అల్లాగే మిగిలిన శాసనసభ్యులు కూడ చెప్పారు ఇప్పుడు నేను మళ్ళి చెప్పి చర్వితచర్వణం గావించదలచుకోలెదు ప్రజలకు కావలసిన సౌకర్యాలను ఏ రకంగా చేయగలమనే విషయాన్నికూడ ప్రభుత్వం ఆలోచించాలి దానిని గురించి శాసనసభ్యులు ప్రశ్నించే అవకాశం ఉండాలి వెల్‌ఫేర్ స్టేట్ అనేలక్ష్యం తీసుకొన్నప్పుడు కేవలం అవసరమైనప్పుడు పన్నులు పెంచడమె కాదు, సౌకర్యాలు పెంచడం కూడ ప్రధానమైన ధర్మంగా భావించాలి ఈ బాధ్యతను ప్రభుత్వంవారు గుర్తించాలని మనవి చేస్తున్నాను ఇంటిగ్రేషన్ ఆఫ్ లాస్ అనేది పన్నులు పెంచడానికి సాకుకాదు సందర్భంకూడ కాదు ఇంటిగ్రేషన్ అంటే కొన్ని పాలసీలను, ప్రిన్సిపల్స్‌ను సమన్వయం చేయవలసివుంటుంది అంతేకాని, రూపాయిఅణాపైసలను ఈక్వేట్ చేయడం ఇంటిగ్రేషన్ కాదు కొన్ని ప్రిన్సిపల్స్ గురించి ఆలోచించాలి, విమర్శించాలి నిర్ణయాలు తీసుకోవాలి పన్నులను ఈక్వేట్ చేయడమనేది ఇంటిగ్రేషన్ ఎంతమాత్రమూ కాదు. ఇంటిగ్రేషన్ పేరుతో పన్నులను పెంచడం ఎంతమాత్రంకూడ సబబు కాదని, ఇటువంటి ఏ బిల్లును ప్రవేశపెట్టినా ఫినాన్షియల్ మెమొరాండం కూడ ఇవ్వవలసినదని కోరుతున్నాను చెప్పుకోదగ్గంత ఆదాయం వచ్చే

టట్లువుంచేసే పన్ను వెయాలి లేకపోతే పన్నులు వేశారని ప్రజలు నిందించుతారు ప్రభుత్వానికి ఆదాయం కూడ రాదు ఈ విధంగా చేస్తే అది పొందు టాక్సేషన్ వాలసి మాత్రం కాదని మరొకసారి మనవి చేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందులకు ... అభినందనములు చెబుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఆర్ నారాయణరెడ్డి అధ్యక్షా, ఈ విషయములో మీరు ఏమైనా అభిప్రాయమును తెలియజేస్తారా అని అడుగుచున్నారు, నేను ఎక్కువగ యేమీ మాటాడదలచుకోలేదు, ఇంతకు పూర్వమే యీ బిల్లుకు వ్యతిరేకత కనబరుస్తూ clarification ఇచ్చాను మరల అదే clarification ఇవ్వటానికి నిలబడ్డాను ఈ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాము కాని తెలంగాణాలో రేటు ఏ కొద్దిగానైతే తగ్గి వారో దానికి మేము వ్యతిరేకించడము లేదు కాని దానిని ఇంకను ఎక్కువగ తగ్గించమని కోరుతున్నాము కాని వేరేమీలేదు మేము వ్యతిరేకిస్తున్నామని అంటే రేటు తగ్గింపుకు వ్యతిరేకమని మంత్రిగారు construe చేసి అభిప్రాయపడు టున్నారేమోగాని, ఆ విధముగ అభిప్రాయపడకూడదని హెచ్చరిక చేస్తున్నాను Clarification ఇవ్వటానికి మాత్రమే లేచి నిలబడ్డాను

శ్రీ ఎన్ సంజీవరెడ్డి మాలో ఎవ్వరము ఆ విధముగ అభిప్రాయపడ డం లేదు రేటు తగ్గించటానికి నారాయణరెడ్డిగారు వ్యతిరేకతను చూపించారని మేము ఎప్పుడు భావించనేలేదు వారి కోరిక ఏమిటో మాకు బాగా తెలుసు అంతటి పొరపాటు మేము ఎప్పుడు చేయలేదు, పన్ను తగ్గిస్తే, యింకా తగ్గించమని కోరుతారు. కాని ప్రభుత్వం ఏమైనా ఘనకార్యములు చేస్తూంటే, ఇంకా ఎక్కువచేయమని అంటూ ఉంటారని మాత్రము మాకు తెలుసు Perhaps that is the function of the opposition దానికి వారి ఆక్షేపణ ఏమీలేదు. ఇక దీనికంటే ప్రత్యేకంగా నేను చెప్పగలిగింది ఏమీలేదు, ఈ stage లో యీబిల్లును త్వరలో ముగించవలసి ఉంది కాబట్టి గౌ॥ సభ్యులందరు ఈ బిల్లును ఏకగ్రీవముగ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను

*Mr Speaker* – The question is

"That the Madras Motor Vehicles (Taxation of Passengers and Goods) (Andhra Pradesh Amendment) Bill, 1959 be read a third time and passed.

The motion was adopted.

*Mr Speaker* I now adjourn the House till 9-00 A.M. tomorrow, the 19th February, 1959.

*The House then adjourned till Nine of the clock on Thursday, the 19th February, 1959*